WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఫిబ్రవరి 27, 2024 | సంపుటి - 20 | సంచిక 167 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## 6000 ఏండ్ల మధ్య జరిగే కథ

### సైన్స్ ఫిక్షన్ మూవీగా ప్రభాస్ కల్కి 2898 ఏడీ

మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న ప్రభాస్ సినిమా 'కల్కి 2898 ఏడీ' ముచ్చట్లను దర్శకుడు నాగ్ అశ్విన్ వెల్లడించారు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తవుతుంది. ఈ సినిమాలో మొత్తం 6000 ఏండ్ల మధ్య జరిగే కథను చూపించబోతున్నాం. దానికి తగ్గట్లు ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. అంటూ నాగ్ అశ్విన్ వెల్లడించాడు.

మరిన్ని సినిమా ముచ్చట్లు 12 లో..

## రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి

### పలువురు ప్రముఖులపై కేసు నమోదు

రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి చోటు చేసుకుంది. డ్రగ్స్ పార్టీలో పాలు పంచుకున్న పదిమంది వీఐపీలపై కేసు నమోదు అయ్యింది. ఈ మేరకు ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు వెలుగు చూశాయి.

వివరాలు 2 లో..

## ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

- క్రమబద్ధీకరణకు అనుమతించిన సిఎం
- మార్చి 31లోగా దరఖాస్తుల క్లియర్
- దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టుల్లో ఉన్నవాటికి నో

హైదరాబాద్,ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):

ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లే అవుట్ల క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. గతంలో లేవుట్ల క్రమబద్ధీకరణకు అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. వాటిని పరిశీలించిన ప్రభుత్వం.. 31 వరకు వీలు కల్పించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర అవుట్స్ క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల మంది దరఖాస్తుదారులకు లాభం చేకూరనున్నది.

తరువాయి 2లో..




## బొగ్గు కుంభకోణం మనీలాండరింగ్ కేసులో

### సుప్రీంలో రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల సవాల్..

న్యూఢిల్లీ: బొగ్గు కుంభకోణం కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన ఆదేశాలను పొట్లూరి వరప్రసాద్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. బొగ్గు కుంభకోణం మనీ లాండరింగ్ కేసులో పొట్లూరి వరప్రసాద్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇస్తూ... ఈ ఏడాది జనవరి 30న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తుది ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఆ ఉత్తర్వులను ఆయన నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేశారు.

02



## రైతుబంధు పేరుతో మోసం

### 20మంది రైతులు మరణించినట్లు నకిలీ పత్రాల సృష్టి

- దాదాపు 2కోట్లు కొట్టేసిన వ్యవసాయాధికారి
- ఎల్ఐసి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు
- ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సైబరాబాద్ సిపి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి 26(నినాదం న్యూస్): గొర్రెల పంపిణీ స్కామ్ మరువక ముందే రాష్ట్రంలో మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రైతుబంధు, రైతుబీమా డబ్బులు కాజేసిన కొందుర్గ్ మండల వ్యవసాయ అధికారి గోరేటి శ్రీశైలంను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి వివరాలు వెల్లడించారు.

తరువాయి 2లో..

## నేటి నుంచే మరో రెండు పథకాలు ప్రారంభం




### ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రియాంక గాంధీ

- మొత్తం బిల్లు వినియోగదారుడు కట్టాలి
- బ్యాంకు ఖాతాలో జమ చేయనున్న సర్కారు
- 200 లోపు యూనిట్లన్నింటికీ జీరో బిల్
- చర్చనియాంశంగా పథకాల అమలు


02

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుంచి మరో రెండు గ్యారెంటీలను ప్రారంభించనుంది. ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు. ఢిల్లీ నుంచి వర్చువల్ గా ఆమె పతకాలను ప్రారంభిస్తారు.

హైదరాబాద్,ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. చేవెళ్లలో సబ్సిడీ సిలిండర్‌తోపాటు గృహావసరాలకు 200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచితంగా అందించే గృహలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి త్వరలో ప్రారంభించనున్నారు. వీటికి సంబంధించిన లబ్దిదారుల ఎంపిక కొనసాగుతున్నది. ఈ పథకాల విధి విధానాలపై ప్రజల్లో గందరగోళం ఉంది. ఎవరికి వర్తింప జేస్తారు..? రూ. 500 కే సిలిండర్ ఎలా ఇస్తారు..? అమలు ఎలా అన్న సందేహాలు వెంటాడుతున్నాయి.

## జ్ఞానవాపి సెల్లారులో పూజలు



### కిందికోర్టు తీర్పును సమర్థించిన అలహాబాద్ హైకోర్టు

వారణాసి జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి జిల్లా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సోమవారం అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఈ ప్రార్థనా మందిరం సెల్లార్లో పూజలు చేసుకునేందుకు హిందువులను అనుమతించేలా దిగువ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది.

02

## సింహాలకు సీత, అక్బర్ పేర్లు

### తప్పుపట్టిన కలకత్తా హైకోర్టు

### అటవీ అధికారిపై వేటు వేసిన ప్రభుత్వం

02

## 28నుంచి ఇంటర్ పరీక్షలు

### ఉదయం 9నుంచి 12 గంటల వరకు పరీక్షలు

### పూర్తి ఏర్పాట్లు చేశామన్న బోర్డు కార్యదర్శి శృతి ఓజా



హైదరాబాద్,ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):

ఇంటర్ పరీక్షల సందడి మొదలు కానుంది. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ప్రశాంతంగా పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని ఇంటర్ బోర్డ్ సెక్రటరీ శృతి ఓజా తెలిపారు.

తరువాయి 2లో..



## నేటి ప్రియాంక పర్యటన రద్దు

తెలంగాణలో ప్రియాంక గాంధీ పర్యటన రద్దయింది. రాష్ట్రానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ రావాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం చేవెళ్లలో బహిరంగ సభ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేశారు. మొదట ప్రియాంక గాంధీ చేతుల మీదుగా.... చేవెళ్ల గడ్డ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పథకాలను ప్రారంభిస్తారని తెలిపారు.



## మహిళలు, యువత ప్రధాని మోదీ వెంటే

### దేశప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు

### బిజెపి నేత ఈటెల రాజేందర్



గజ్వేల్: మహిళలు, యువత ప్రధాని మోదీ వెంట ఉన్నారని, ఆయనను మరోసారి గెలిపించుకునేందుకు సిద్ధం కావాలని బిజెపి నేత ఈటెల రాజేందర్ అన్నారు. పదేళ్ల కిందట హైదరాబాద్ పోవాలంటే బాంబులు పేలి చనిపోతారనే భయం ఉండేదని, మోదీ వచ్చాక బాంబుల మోతలు ఆగిపోయాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఆయన గజ్వేల్ నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. విజయ సంకల్పయాత్రలో భాగంగా రాజరాజేశ్వర క్లస్టర్

తరువాయి 2లో..

## ఆదాయ మార్గాలపై కసరత్తు

### పన్ను వసూళ్లలో వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలి

### అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ | పన్ను వసూళ్లపై సచివాలయంలో సమీక్ష

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక శాఖలపై కసరత్తులు చేస్తున్నారు. ముఖ్య శాఖలపై సమగ్రంగా రివ్యూ చేస్తూ చేయాల్సిన మార్పులు, చేర్పులపై ద్రుష్టి సారిస్తున్నారు. అంతేకాదు.. అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తున్నారు. తాజగా 2023`24 సంవత్సరానికి సంబంధిం చి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖ పన్ను వసూళ్లపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


హైదరాబాద్,ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):

పన్ను వసూళ్లలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అన్ని శాఖలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్ను లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఎందుకు ఉందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకు పైగా చెల్లించలేదని, దాని గడువు ముగియడంతో ఆ నిధులు రాకపోవడంతో రాబడిలో వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మద్యం సరఫరా, విక్రయాలకు సంబంధించిన లెక్కలు తేడాలు ఉంటున్నాయని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

తరువాయి 2లో..

## అగ్నిపథ్ పథకంతో యువతకు అన్యాయం

### రాష్ట్రపతి ముర్ముకు ఖర్గే లేఖ



న్యూఢిల్లీ: సైనిక దళాల్లో నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌పై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. ఈ పథకంతో దేశ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సోమవారం లేఖ రాశారు.

02

## కుప్పం ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నా

- అందరికీ సంక్షేమ పథకాలను అందచేశా
- కుప్పంలో కృష్ణా బ్రాంచ్ కెనాల్ ప్రారంభం
- ఇన్నేల్లు సిఎంగా, ఎమ్మెల్యేగా బాబు చేసిందేమిటి?
- బాబును భరించినందుకు కుప్పం ప్రజలకు కృతజ్ఞతలు
- శాంతిపురం సభలో సిఎం జగన్ వెల్లడి



వివరాలు 2 లో..

## వెస్టర్న్ ఆస్ట్రేలియా బృందంతో మంత్రి దామోదర చర్చలు

### పారామెడికల్ ఉద్యోగ అవకాశాలపై ఆరా

02

# నేటి నుంచే మరో రెండు పథకాలు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**

200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఎలా అమలు చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఆధార్ కార్డు, సర్వీస్ నంబర్, రేషన్ కార్డు వివరాల ఆధారంగా వర్తింపజేస్తారనే చర్చ కూడా జోరుగా సాగుతోంది. దీనిపై సర్కారు క్లారిటీ ఇవ్వనుందని తెలుస్తోంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం రేపటి నుంచి అమలు చేయనున్న మరో పథకం 200 యూనిట్లలో లోపు విద్యుత్ వినియోగించే ఇండ్లకు ఫ్రీ. సాధారణంగా ఇండ్లకు వచ్చే బిల్లింగ్ ఆపరేటర్లు బిల్ చేసి 200 యూనిట్ల లోపు నమోదైతే ఆటోమేటిక్ గా జీరో బిల్ వచ్చేలా బిల్ జనరేటెడ్ మెషిన్లను సెట్ చేస్తున్నారని తెలుస్తోంది. ఈ పథకం రేపు లాంచ్ అయితే మార్చి నెలలో 200 యూనిట్లలోపు కరెంటు వాడిన వినియోగదారులకు జీరో బిల్లు వస్తుంది. గ్యాస్ వినియోగదారుల్లో నెలకొన్ని గందరగోళంపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అర్హులైన లబ్దిదారుకు రూ 500 కే సిలిండర్ అందేలా చర్యలు తీసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తున్న రాయితీని కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు.. హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.955 ఉంటే.. లబ్దిదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.40 పోను మిగతా రూ.415ని రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా లబ్దిదారుడి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని సమాచారం. గ్యాస్ సిలిండర్ ధర నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఒక్కోచోట ఒక్కో రకంగా ఉంది. హైదరాబాద్‌లో రూ.955 ఉంటే.. మిగత పట్టణాల్లో రూ.970, 974గా ఉంది. ఇందుకు కారణం రవాణా చార్జీల్లో వ్యత్యాసమే. రాష్ట్రంలో 11.58 లక్షల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీరికి కేంద్రం నుంచి సిలిండర్‌కు రూ.340 రాయితీ లభిస్తోంది. ఉదాహరణకు ఉజ్వల సిలిండర్ ధర రూ.970 ఉందనుకుంటే లబ్దిదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.340 పోను రూ.130ని రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా జమ చేస్తుంది. మార్కెటింగ్ కంపెనీలకు మహాలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్దిదారుల జాబితాను జిల్లాల అధికారులు గ్యాస్ కంపెనీలకు అందజేశారు. ఇందుకోసం ఈ మేరకు రూ.80 కోట్ల విడుదలకు అనుమతిస్తూ పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లబ్దిదారులకు ఇచ్చే సిలిండర్ల సంఖ్యను బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ మొత్తం ఎప్పటికప్పుడు ఆయిల్ కంపెనీలకు జమవుతుంది. ఆ డబ్బులు సిలిండర్ డెలివరీ అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతోపాటు లబ్దిదారుడి ఖాతాలో జమవుతాయి. అయితే హైదరాబాద్ మహానగరంలో గృహలక్ష్మి పథకం మొదటగా 11 లక్షల మంది వినియోగదారులకే వర్తించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. వీరి వివరాలన్నీ ఇప్పటికే సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు చేరినట్లు సమాచారం. దీంతో మార్చి నెలలో ఈ 11 లక్షల మందికి మాత్రమే సున్నా బిల్లులు జారీ కానున్నాయి. ఈ నేపథ్యంలో అసలు ఎంతమందికి పథకం వర్తిస్తుందనే విషయం ఆసక్తికరంగా మారింది. ప్రజాపాలనలో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్న వినియోగదారుల ధృవీకరణ పక్రియ, వివరాల సేకరణను విద్యుత్తు సిబ్బంది బిల్లుల జారీ సమయంలో చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పక్రియ ఇంకా కొనసాగుతున్నది. టీఎస్ఎస్పీడీసీఎల్ పరిధిలో ఇప్పటివరకు 30 లక్షల వినియోగదారుల వివరాలను పరిశీలన పూర్తి చేసిన అధికారులు.. వాటిని సీజీజీకి సమర్పించారు. ఇందులో నగరానికి చెందిన వినియోగదారులు 11 లక్షల మంది మాత్రమే ఉన్నారు. ఆహారభద్రత కార్డు తప్పనిసరి చేయడంతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో 55 శాతం మందికి మాత్రమే గృహజ్యోతి వర్తించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. గత డిసెంబర్ ఆఖరులో ప్రారంభించిన ప్రజాపాలనలో జీహెచ్ఎంసీ, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 19.85 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వాటిలో గృహజ్యోతి మ్యాపింగ్ పక్రియ 11 లక్షల వరకే జరిగినట్లు తెలుస్తున్నది. అయితే మరో 8.85 లక్షల దరఖాస్తుదారులు ఏమయ్యాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు మాత్రం 99 శాతం పూర్తయినట్లు చెబుతున్నారు. కాగా, 16 లక్షల మంది వరకు అర్హులు ఉంటారని అంచనా వేసినప్పటికీ.. ఆహారభద్రత కార్డు ఉన్న వాటి వివరాలనే సీజీజీకి సమర్పించడంతో లబ్దిదారులు తగ్గినట్లు అధికారులు వెల్లడిరచారు.

## ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి**

2020లో స్వీకరించిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను మార్చి 31లోపు క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. లేఔట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు వీలు కల్పించింది. దాంతో 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. దేవాయల, వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములు తప్పా, ఇతర భూముల రెగ్యులరైజేషన్ కు అడ్డంకులు తొలగినట్లయింది. లేఔట్ల భూములను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ విధానాన్ని తీసుకొచ్చింది. తంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ వల్ల స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరింది. అనుమతి లేకుండా చేసిన లే అవుట్లలో కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరించుకునేందుకు సర్కార్ మరోసారి అవకాశం కల్పించింది. అనధికార లే ఔట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇళ్ల నిర్మాణానికి అనుమతులు రాక, అటు అమ్ముకునేందుకు వీలు లేకుండా ఉండేది. ఈ క్రమంలో ఆ లే ఔట్లలో ఉన్న ప్లాట్లను క్రమబద్ధీకరించడానికి గత ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ స్కీం తీసుకొచ్చింది. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ స్కీం ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ధరఖాస్తులు వచ్చాయి. ఈ విషయంపై కొందరు కోర్టులను ఆశ్రయించడంతో కొంతకాలం నుంచి ఈ పక్రియకు బ్రేక్ పడిరది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం లే ఔట్ల కోసం ఎల్‌ఆర్‌ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 31లోగా క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించింది. ఎల్‌ఆర్‌ఎస్‌కు ధరఖాస్తు చేసుకునేం దుకు ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు, చెరువు శిఖం భూములలో ఉన్న లే అవుట్లకు అనుమతి ఇవ్వకూడదని, వాటిని స్కీంలో నుంచి తొలగించారు. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు సైతం ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణకు అనుమతించలేదు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించి లే ఔట్‌లను వేయడంతో ప్రభుత్వ భూములను, చెరువు శిఖం భూములను కాపాడేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవలం అనుమతి లేని లే ఔట్లను మాత్రమే ఎల్‌ఆర్‌ఎస్ స్కీం ద్వారా రెగ్యులరైజేషన్ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## రైతుబంధు పేరుతో మోసం

**మొదటిపేజీ తరువాయి**

కొందుర్గు మండలంలోని వెంకిర్యాల,తంగళ్ళపల్లి, అగిర్యాల,చిన్న ఎల్కిచేర్ల గ్రామాలకు ఇంచార్జిగా ఉన్న శ్రీశైలం.. బతికున్న20 మంది రైతులను చంపేసి వారి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి బీమా తీసుకున్నారని తెలిపారు. రెండు వేల మంది అమాయక రైతుల డేటా ను సేకరించినట్లు గుర్తించామని అవినాష్ మొహంతి తెలిపారు. గత తెలంగాణ ప్రభుత్వం మరణించిన రైతులకు బీమా కింద రూ.5 లక్షలు, రైతుబంధు కింద పెట్టుబడి కోసం ఎకరాకు ఏటా రూ.10 వేల చొప్పున సాయం అందిస్తోంది. అయితే దీన్నే అవకాశంగా మలుచుకున్న కొందర్గు మండల వ్యవసాయ శాఖలోని అధికారులు తమ పరిధిలోని 20 మంది రైతుల వివరాలను సేకరించి వారు మరణించినట్లుగా తప్పుడు నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమాకు దరఖాస్తు చేసుకుని దాదాపుగా కోటీ రూపాయిలు స్వహా చేశారు. రైతు బీమా కింద ఇచ్చే పరిహారాన్ని ఎల్ఐసీ చెల్లిస్తుంది. ఆ క్రమంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో రూ.కోటికి పైగా బీమా పరిహారం పక్కదారి పట్టినట్లు గుర్తించింది. ఆ విషయంపై ముంబయిలోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఇచ్చిన సమాచారంతో అధికారులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ క్రమంలోనే రైతుబంధు నిధులు రూ.కోటి పక్కదారి పట్టినట్లు వెలుగులోకి వచ్చింది. మొత్తం రూ.2 కోట్లు కొట్టేసిన ఈ వ్యవహారంలో అధికారి గోరేటి శ్రీశైలంతో పాటు ఓదెలా వీరస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోరాష్ట్రంలో సంచలనం సృష్టించిన రైతు బంధు, రైతు బీమా కుంభకోణం కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీశైలం సహా క్యాబ్ డ్రైవర్ ఓదెల వీరాస్వామిని అదుపులోకి తీసుకున్నారు. 20 మంది రైతులు మరణించినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి బీమా డబ్బులు స్వాహా చేశారని పోలీసులు వెల్లడిరచారు. ఈ కుంభకోణంపై ఆర్థిక నేరాల విభాగం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. 20 మంది రైతులకు సంబంధించి నకిలీ పత్రాలతో రైతు బీమా, 130 మంది పేరిట రైతుబంధు నిధుల మళ్లింపు జరిగింది. నిందితుడు తన మిత్రుడితో 7 బ్యాంకు ఖాతాలు తెరిపించాడని సీపీ వివరించారు.

## 28నుంచి ఇంటర్ పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి**

సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 1521 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 9, 80, 978 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారని చెప్పారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ 4,78, 718 మంది, ఇంటర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్స్ 5,02, 260 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారన్నారు. పూర్తి స్థాయిలో స్టూడెంట్ ఫ్రెండ్లీగా ఏర్పాట్లు జరిగాయన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని గుర్తుంచుకోవాలన్నారు. కష్టపడి చదివారు... విద్యార్థులు మానసిక ఒత్తిడి తీసుకోకుండా ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలతో పరీక్షల నిర్వహణపై రివ్యూ చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు, కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంద శాతం సిలబస్ పూర్తి చేశామన్నారు. ఒక్క నిమిషం నిబంధన అమలు కంటే అందరూ 9 గంటలలోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని.. 9 తరువాత అనుమతి లేదని తెలిపారు. 475 మంది ఇంటర్ పరీక్షల గురించి టెలి మానస్‌కి కాల్స్ చేశారన్నారు.

## బొగ్గు కుంభకోణం మనీలాండరింగ్ కేసు..

**మొదటిపేజీ తరువాయి**

అయితే పొట్లూరి పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను హైకోర్టులో సవాలు చేయకుండా... నేరుగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. 2017లో సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకే బొగ్గు కుంభకోణంపై ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేశారని పొట్లూరి తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. 2017లో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తూ.. ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు ఎలా వర్తిస్తాయని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్‌లో తదుపరి వాదనలకు ముందు... హైకోర్టుకు వెళ్లకుండా నేరుగా సుప్రీంకోర్టుకు వచ్చే వ్యవహారంపై తాము ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో ఈడి అభిప్రాయం తీసుకున్న తరువాతే నిర్ణయం తీసుకుంటామంది. 2017లో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రత్యేక కోర్టు ఆదేశాలను నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చో లేదో కౌంటర్ దాఖలు చేయాలని ఈడిని న్యాయస్థానం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ రెండు వారాల తర్వాత చేపడతామని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ధర్మాసనం పేర్కొంది.

## వెస్టర్న్ ఆస్ట్రేలియా బృందంతో మంత్రి దామోదర చర్చలు

హైదరాబాద్,ఫిబ్రవరి26 (నినాదం న్యూస్):

హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందినట్లు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడిరచారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా హెల్త్ మినిస్టర్ అంబర్ జెడ్ సందర్సన్, గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్‌కు చెందిన ఉన్నత స్థాయి అధికారుల బృందం హైదరాబాద్‌లో మంత్రితో సమావేశమయ్యారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియాలో మెడికల్, పారామెడికల్ హెల్త్ కేర్ రంగాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహతో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా 8515 మెడికల్ గ్రాడ్యుయేట్స్, 6880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తో పాటు 22,970 మంది పారా మెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని మంత్రి వెల్లడిరచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా నర్సింగ్, పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వారు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్యలు తీసుకున్నామని మంత్రి వెల్లడిరచారు. ఇక్కడ మెడికల్, పారా మెడికల్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ఆస్ట్రేలియాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడిరచారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజ నర్సింహ అంబర్ జెడ్ సందర్సన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్ వి కర్ణన్, సీఈవో డా. విష్ణువర్ధన్ రెడ్డి, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ హైమావతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాక్షి డాక్టర్ వాణి డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అడ్మిన్), డాక్టర్ శివరామ ప్రసాద్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడమిక్) నిమ్స్ డైరెక్టర్ బీరప్పలు పాల్గొన్నారు.



## ఆదాయ మార్గాలపై సిఎం రేవంత్ కసరత్తు

**మొదటిపేజీ తరువాయి**

ప్రతి డిస్టలరీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలని, బాటిల్ ట్రాకింగ్ సిస్టం ఉండాలని, మద్యం సరఫరా వాహనాలు వే బిల్లులు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తో పాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష సందర్భంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదని, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం, వే బిల్లులతో పాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్, టీఎస్ ఎండీసీతో పాటు గనుల శాఖలో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి ఉండటంపై సీఎం రివ్యూ చేసి కీలక ఆదేశాలు జారీ చేశారు.

## రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి

**హైదరాబాద్:** రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి చోటు చేసుకుంది. డ్రగ్స్ పార్టీలో పాలు పంచుకున్న పదిమంది వీఐపీలపై కేసు నమోదు అయ్యింది. ఈ మేరకు ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఇద్దరు అమ్మాయిలతో పాటు మొత్తం 9 మందిపై కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది.వ్యాపారవేత్తలు గజ్జల వివేకానంద్, అబ్బాస్, కేదార్, సందీప్‌లు.. సెలబిటీ శ్వేతతో పాటు లిశి, నీల్‌పైనా కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది. అలాగే.. డ్రగ్స్ సేవించిన నిర్భయతో పాటు రఘు చరణ్‌పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. అబ్బాస్ దగ్గర వివేకానంద డ్రగ్స్ కొనుగోలు చేసి.. తన స్నేహితులతో పార్టీ చేసుకున్నట్లు తేలింది. వీళ్లంతా కొకైన్ పేపర్‌లో చుట్టి డ్రగ్స్ తీసుకున్నట్లు గుర్తించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొని ఉంది. అంతేకాదు.. ఈ డ్రగ్స్ పార్టీలో మరికొంత మంది ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు చెబుతున్నారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి.. 'రాడిసన్ బ్లూ హోటల్ పై స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులతో దాడి చేశాం. అక్కడ డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం రావడం తో సెర్చ్ చేశాం. అప్పటికే హోటల్ నుండి నిందితులు పరారయ్యారు . అప్పటికే అందించిన సమాచారంతో.. వివేకానంద ఇంటికి వెళ్ళాం. వివేకానంద మంజీర గ్రూప్ కి డైరెక్టర్ గా ఉన్నాడు. ఇంటికి వెళ్లిన సమయం లో పోలీసులకు విచారణకు సహకరించకుండా కొంత ఇబ్బంది పెట్టారు. వివేకానందను అదుపులోకి తీసుకొని డ్రగ్స్ టెస్ట్ చేశాం. వివేకా నంద తో పాటు నిర్భయ్ , కేదార్‌లకు పాజిటివ్ వచ్చింది. వివేక్ కు యూరిన్ టెస్ట్ చేయించాము, కొకైన్ తీసుకున్నట్లు రిపోర్ట్ వచ్చింది. మొత్తం ఈ పార్టీ లో 10 మంది ఉన్నట్లు గుర్తించాం. రాడిసన్ హోటల్ లో గతంలో పార్టీలు జరిగాయి. సయ్యద్ అబ్బాస్ అనే వ్యక్తి డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించాం. వివేకా నంద, నిర్భయ్ , కేదార్ పై కేసులు నమోదు చేశాం. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులు ను కూడా మేము అటాచ్ చేస్తున్నాం అని సీపీ వెల్లడిరచారు.

## జ్ఞానవాపి సెల్లారులో పూజలు

**అలహాబాద్ :** ఉత్తరప్రదేశ్ లో వారణాసి లో గల కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలో ఉన్న జ్ఞానవాపి ప్రార్థనా మందిరం విషయంలో యాజమాన్య హక్కుల కోసం కొన్నేళ్లుగా వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మసీదు ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులను ఆరాధించడానికి అనుమతివ్వాలంటూ కొంతమంది మహిళలు ఇటీవల కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై గతంలో విచారణ జరిపిన వారణాసి కోర్టు.. మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. సీల్ చేసిన వాజూఖానా మినహా.. మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతర పద్ధతులతో భారత పురావస్తు విభాగం సర్వే చేసిన సంగతి తెలిసిందే. ఈ సర్వేలో కీలక విషయాలు బయటపడినట్లు హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఇటీవల తెలిపారు. మసీదు కింద హిందూ ఆలయానికి సంబంధించిన అవశేషాలున్నట్లు నివేదిక పేర్కొందన్నారు. ఈ నేపథ్యంలో ప్రార్థనా మందిరంలో సీల్ చేసిన బేస్‌మెంట్‌లో పూజలు చేసుకునేందుకు కొద్దివారాల క్రితం వారణాసి కోర్టు అనుమతినిచ్చింది. కాశీ విశ్వనాథ ఆలయానికి చెందిన అర్చకులతో పూజలు చేయించాలని కోర్టు సూచించినట్లు హిందూ మహిళల తరపు న్యాయవాది విష్ణు వెల్లడిరచారు.

## అగ్నిపథ్ పథకంతో యువతకు అన్యాయం

**మొదటిపేజీ తరువాయి**

సాయుధ దళాల్లో శాశ్వత ఉపాధి కోరుకునే యువతకు అగ్నిపథ్‌తో అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు. సాయుధ బలగాల్లో శాశ్వత నియామకాలను నిలిపివేయడంతో దాదాపు 2 లక్షల మంది యువత భవిష్యత్తులో అనిశ్చితి నెలకొందన్నారు. ఇది అనేక ఆత్మహత్యలకు దారి తీసిందని ఖర్గే ఆరోపించారు. యువత సమస్యలు ఎదుర్కొంటుంటే చూస్తూ ఊరుకోలేమన్నారు. వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతి ముర్మును కోరారు. కాగా.. అగ్నిపథ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితి పదిహేడున్నర సంవత్సరాల నుంచి 21 ఏళ్ల వరకు ఉంటుంది. అభ్యర్థులను నాలుగేళ్లు సైనిక దళాల్లో సేవలు అందించేందుకు వీలుగా నియమించుకొంటారు.

## రెండ్రోజుల్లో టిడిపిలో చేరుతా

**వైసిపి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

విజయవాడ : తాను రెండ్రోజుల్లో టీడీపీలో చేరతానని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఐతవరంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మైలవరం నియోజకవర్గంలో కార్యకర్తలందరితో కలిసి చంద్రబాబు వద్దకు వెళ్తానని.. ఆయన సమక్షంలో టీడీపీలో చేరతానని స్పష్టం చేశారు. దేవినేని ఉమతో తనకు వ్యక్తిగత ద్వేషాలు లేవని.. టీడీపీ అధిష్టానం సమక్షంలో దేవినేనితో కలిసి అన్నీ మాట్లాడుకుంటామని అన్నారు. చంద్రబాబు, లోకేశ్ ను వ్యక్తిగతంగా దూషించాలని జగన్ చెప్పారు. మైలవరం టికెట్ ఇస్తామంటూనే వ్యక్తిగత దూషణలు చేయమన్నారు.

## సింహాలకు సీత, అక్బర్ పేర్లు

**అగర్తల :** పశ్చిమ బెంగాల్ లోని శిలిగుడి సఫారీ పార్కులో అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం ఇటీవల తీవ్ర వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. వాటికి ఆ పేర్లు పెట్టడంపై కలకత్తా హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కాస్తా దుమారం రేపడంతో త్రిపుర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. రాష్ట్ర అటవీ వ్యవహారాల ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రబిన్ లాల్ అగర్వాల్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జంతువుల మార్పిడి కార్యక్రమం కింద బెంగాల్ అధికారులు ఫిబ్రవరి 12న త్రిపురలోని సిపాహీజాలా జూ పార్క్ నుంచి రెండు సింహాలను శిలిగుడి సఫారీ పార్కుకు తీసుకొచ్చారు. 'అక్బర్', 'సీత' పేర్లు కలిగిన ఆ మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచారు. దీనిపై విశ్వహిందూ పరిషత్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర అటవీశాఖ అధికారులే వాటికి ఆ పేర్లు పెట్టారని.. అవి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించింది. వెంటనే ఆడ సింహం పేరు మార్చాలని డిమాండ్ చేసింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం.. సింహాలకు ఆ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అనవసర వివాదాలు ఎందుకు సృష్టిస్తారని ప్రశ్నించింది. వెంటనే వాటికి వేరే పేర్లు పెట్టాలని ఆదేశించింది. దీనిపై బెంగాల్ ప్రభుత్వం స్పందిస్తూ.. త్రిపుర నుంచి తీసుకొచ్చేటప్పటికే వాటికి ఆ పేర్లు ఉన్నాయని, వాటిని మారుస్తామని కోర్టుకు తెలిపింది. ఈ వ్యవహారం వివాదాస్పదమవడంతో త్రిపుర ప్రభుత్వం చర్యలకు దిగింది. రాష్ట్ర వైల్డ్‌లైఫ్ చీఫ్‌గా ఉన్న అగర్వాల్‌ను వివరణ కోరగా.. తాను ఆ పేర్లు పెట్టలేదని చెప్పారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా.. బెంగాల్‌కు అప్పగించే సమయంలో డిస్పాచ్ రిజిస్టర్‌లో ఆయనే ఆ సింహాల పేర్లను అక్బర్, సీతగా నమోదు చేసినట్లు తెలిసింది. దీంతో అగర్వాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## కుప్పం ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నా

**చిత్తూరు :**

కుప్పం ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నామని.. కులం, మతం, ప్రాంతం, పార్టీతో సంబంధం లేకుండా సంక్షేమం అందించామని సీఎం జగన్ తెలిపారు. సోమవారం హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పంకు నీటిని విడుదల చేసిన ఆయన.. కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేసి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను జాతికి అంకితం చేశారు. కుప్పం ప్రజలకు తాగు, సాగునీటి కష్టాలు లేకుండా చేయాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. '672 కిలోమీటర్లు దాటుకుని, 1600 అడుగులు పైకెక్కి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి హంద్రీనీవా సుజల స్రవంతిలో భాగంగా కృష్ణమ్మ కుప్పంలోకి ప్రవేశించింది. చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పరిణామం. చంద్రబాబు హయాంలో దోచేసుకుని, దాచేసుకుని ఆనాటి ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తే.. ఈరోజు మీ అందరి ప్రభుత్వం దాన్ని సగర్వంగా పూర్తి చేసింది. మరో 2 రిజర్వాయర్లు ప్రారంభించేందుకు కూడా శ్రీకారం చుట్టాం. కుప్పంకే నీళ్లివ్వలేని చంద్రబాబు రాష్ట్రానికి ఏం చేస్తారు.సాగునీరు అందించాలని మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం ప్రజల కలను సాకారం చేసింది. కృష్ణా జలాల నిల్వ కోసం మరో రెండు ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టాం. అందుకోసం పరిపాలనపరమైన అనుమతులు కూడా ఇచ్చాం. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 110 చెరువులను నింపుతాం. ఒక టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో కుప్పంకు సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తున్నాం. మెడికల్ కాలేజీని చిత్తూరు జిల్లాకు రాకుండా చేసింది చంద్రబాబు. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకు?' అని ప్రశ్నించారు. మంత్రి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు, యువత ప్రధాని మోదీ వెంటే

**మొదటిపేజీ తరువాయి**

మెదక్ లో రోడ్ షో లో ఈటల పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలన ఎటు చూసినా కుంభకోణాలే కనిపించేవని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక పారదర్శక పాలన అందిస్తున్నామని చెప్పారు. 10 లక్షల మంది మహిళలకు వడ్డీలేని రుణాలు, ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకంతో పేదలకు వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు. బీజేపీ మూడోసారి హ్యాట్రిక్ సాధించి, మోదీ మూడోసారి ప్రధాని అవుతారని ఈటల ఆకాంక్షించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కేసీఆర్ పై ప్రజల్లో ఉన్న కోపమే కారణమని.. అందుకే ప్రజలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారని బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. కానీ లోక్‌సభ ఎన్నికల్లో సీన్ రివర్స్ అవుతుందని, ప్రధాని మోదీ మీద నమ్మకంతో బీజేపీకి ప్రజలు ఓట్లు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పై ఉన్న కోపంతోనే ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓట్లు వేశారని.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. "మోదీ పేద ఇంటి నుండి వచ్చిన బిడ్డ కాబట్టి పేదల కష్టాలు తీరుస్తున్నారు. దేశంలో ఏ ఒక్కరూ ఇళ్లు లేకుండా ఉండకూడదు అని ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే 4 కోట్ల ఇల్లు కట్టించి ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తా అని కేసీఆర్ మోసం చేశాడు. గ్రామపంచాయితీ సిబ్బందికి కూడా మోదీ డబ్బులు పంపించకపోతే జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. చెట్లు, లైట్లు, మోరీలు, రోడ్లు అన్నీ కేంద్ర నిధులతోనే వేస్తున్నారు. సఫాయి కార్మికుల కాళ్లుకడిగి గౌరవం పెంచితే, కేసీఆర్ 1700 మంది ఉద్యోగాలు తీసివేశారు. కరోనా వ్యాప్తి సమయంలో దేశానికి ధైరాన్ని అందించిన వ్యక్తి ప్రధాని మోదీ. ప్రపంచానికి వాక్సిన్ అందించారు. కరోనా సమయం నుండి 5 కేజీల బియ్యం ఉచితంగా అందిస్తున్నారు. పేదవాడు అధికారంలో ఉంటే ఏం చేస్తాడో చేసి చూపించారు నరేంద్ర మోదీ. 500 సంవత్సరాల కిందట అయోధ్యలో కూలగొట్టిన రామమందిరం తిరిగి నిర్మించారు. అయోధ్యలో రాముడు ఉంటేనే దేశం క్షేమంగా ఉంటుంది అని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టారు. ఒకప్పుడు భారతదేశం నుండి వచ్చారు అంటే విదేశాలలో చిన్న చూపు ఉండేది, కాని ఇప్పుడు గల్లా ఎగురవేసుకుని నేను భారతీయున్ని అని చెప్పుకొనే స్థాయికి తీసుకువచ్చారు' అని ఈటల పేర్కొన్నారు. 'కాంగ్రెస్ వాళ్లు వస్తే.. ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇస్తా అన్నారు. 4 వేల వృద్దాప్య పెన్షన్ అన్నారు. 6 వేలు వికలాంగుల పెన్షన్ అన్నారు. రైతులు అప్పు కట్టవద్దు. నేను వస్తే 2 లక్షల మాఫీ అన్నారు. మహిళా సంఘాలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తా అన్నారు. బస్ ఫ్రీ పెట్టారు కానీ బస్సులు లేవు. మోసం, అన్యాయం లేకుండా పాలన సాగాలంటే మోదీ మళ్ళీ ప్రధాని కావాలి, అందుకే ఈ విజయసంకల్ప యాత్ర చేస్తున్నామని' మాజీ మంత్రి ఈటల వివరించారు. మల్లన్నసాగర్ లో 9 గ్రామాలు మునిగిపోయాయి.. ఆ రైతులు అడ్డా మీద కూలీగా మారిపోయారని చెప్పారు. ఇళ్లు పోయిన వారికి 250 గజాల జాగా ఇస్తా అన్నారు.. ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రి కలెక్టర్ ని తెచ్చి దొంగ పట్టాలు ఇచ్చారు. అవి పనికి రాకుండా పోయాయని మండిపడ్డారు. ప్రాజెక్ట్స్ కి బీజేపీ వ్యతిరేకం కాదు కానీ వెలకట్టలేని బంధం వదిలిపెట్టి వచ్చిన కుటుంబానికి మీరు ఇచ్చే భరోసా ఏమిటి ? వారిని దిక్కులేకుండా చేసింది కేసీఆర్ కాదా ? అని ఈటల ప్రశ్నించారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం





**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో టాస్క్, టి ఎఫ్ ఎం సి, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుద్యోగం పెరిగిపోతున్న తరుణంలో నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణలోనే ఎక్కడ లేని విధంగా పెద్ద ఎత్తున సుమారు 13000 మందికి ఉద్యోగాలు కల్పించేలా 127 కంపెనీలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించే జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ జాబ్ మేళా ద్వారా లక్ష రూపాయల కనీసం వేతనం మొదలుకొని, 12 లక్షల రూపాయల వరకు సంవత్సరానికి జీతం వచ్చేలా కంపెనీలు ముందుకు వచ్చాయని, ముఖ్యంగా టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అరవింద వంటి పెద్ద పెద్ద కంపెనీలు సైతం ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్, సుభద్ర ఫౌండేషన్ ల ద్వారా గతంలో జిల్లాలో 18,410 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, 3 లక్షల నుండి 15 లక్షల వరకు వేతనాలు ఇప్పించామని, అంతేకాక జేఎన్టీయూలో జాబ్ మేళా నిర్వహించి 10000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నదని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న శక్తి సామర్థ్యాలను బయటకు తీసి బాగా కష్టపడి చదివి ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఇకపై ప్రతినెల ఒక జాబ్ మేళాలను నిర్వహిస్తామని, వచ్చే నెల ఎన్జీ కళాశాలలో జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు .అంతకు ముందు మంత్రి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎగ్జామినేషన్ బ్రాంచ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ , ఆంపి థియేటర్, ఇంజనీరింగ్ , టెక్నాలజీ నూతన భవనాలను ప్రారంభించారు. తెలంగా ణలోనే మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని మంచి విశ్వవిద్యాల యంగా తీర్చిదిద్దుతామని తెలిపారు . విశ్వవిద్యాలయంలో చేపట్టే ఇతర భవనాల కోసం 100 కోట్ల రూపాయలు మంజూరయ్యా యని, త్వరలోనే వీటి పనులు చేపడతామని తెలిపారు.

జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా ఒక మంచి అవకాశం అని, స్థానిక ప్రతిభకు తగ్గట్టుగా ఉద్యోగాలు దొరికే అవకాశం ఇక్కడి యువతకు దొరికిందని, అందరూ గర్వపడే విధంగా నిరుద్యోగ యువత ఉద్యోగాలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని యువత నైపుణ్యాలను వెలికి తీయడంలో భాగంగా మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని తెలిపారు.టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ 127 కంపెనీలతో అతిపెద్ద జాబ్ మేళాను మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నా మని అన్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఉన్న ఇంజనీరింగ్ నైపు ణ్యాలు ఎక్కడ లేవని అన్నారు.127 కంపెనీల ద్వారా 12743 మందికి ఉద్యోగ అవకా శాలు కల్పించే అవకాశాలు ఉన్నాయని ,లక్ష రూపాయలు మొద లుకొని , 12 లక్షల వరకు ప్యాకేజీ ఇచ్చే విధంగా కంపెనీలు ముందుకు వచ్చినట్లు ఆయన వెల్లడించారు . స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, విశ్వవిద్యాల యం ఉపకులపతి సిహెచ్ గోపాల్ రెడ్డి, టి ఎఫ్ ఎం సి, సి ఈ ఓ సత్యనారాయణ, ప్రతీక్ ఫౌం డేషన్ సీఈవో గోనారెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ ,ఇతర ప్రజాప్రతినిధులు ,అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మడిపల్లి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ రజని



**జమ్మికుంట, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా జమ్మికుంట మండల తహసిల్దార్ రజని సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మడిపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా జమ్మికుంట ఎంపీడీవో కొప్పెల భీమేష్ కొనసాగారు. మండలంలోని అంకుషాపూర్, మడిపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ రజని ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వహి స్తారు. మడిపల్లి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ రజని కి మడిపల్లి తాజా మాజీ సర్పంచ్ మూగల పరుశరాములు,మాజీ ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, పంచా యతీ కార్యదర్శి శ్రీనివాస్ లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ రజని మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా పరిశుభ్రంగా ఉండాలన్న ప్రజల భాగస్వామ్యం అవసరమని అన్నారు. కొత్త పాలక వర్గం ఏర్పాటు అయ్యే వరకు గ్రామ అభివృద్ధికి తాజా మాజీ ప్రజాప్రతినిధులు పాలకవర్గం అధికారులకు సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మూగల పరుశరాములు, మాజీ ఉపసర్పంచ్ పోషిని సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు నిర్దిష్ట సమయంలో చర్యలు

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):** ప్రజావాణి లో వచ్చిన అర్జీలను నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చిన అర్జీలను దరఖాస్తుదారుల నుండి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను 30 రోజుల్లోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే సమస్యపై ప్రతీ వారం రాకూడదని తెలిపారు. సంబంధిత అధికారులు అర్జీ దారునికి సమాధానం అందించడం జరుగుతుందని తెలిపారు. పింఛన్ల మంజూరు, భూ సమస్యలు, వ్యక్తగత, కుటుంబ సమస్యలు, ఈ ప్రజావాణిలో(26) అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ ప్రజావాణి లో జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, పరిపాలన అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# మరో రెండు గ్యారంటీల అమలుకు శ్రీకారం

## పంజాల స్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి మండల అధ్యక్షులు



**కరీంనగర్, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్ ):** 27 ఫిబ్రవరి చేవెళ్ల లో 2 గ్యారంటీ ల అమలుచేస్తున్న సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేసారు. సోమవారం కొత్తపల్లి మండల కాంగ్రెస్ కార్యాలయంలో పంజాల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, నిత్యం ప్రజా శ్రేయస్సు ను కోరుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో రాష్ట్రం సుబిక్షంగా ఉందని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.తెలంగాణ ప్రజా పాలనలో ప్రభుత్వం మరో రెండు గ్యారంటీలకు శ్రీకారం చేయబోతున్నామని గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికై కొత్తపల్లి మండల కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో కొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన మేయర్, డిప్యూటీ మేయర్





**హైదరాబాద్, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):** జిహెచ్ఎంసి ప్రధాన కార్యా లయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్, కమిషనర్ కు విన్నవిస్తూ అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... నగరంలోని ప్రజలకు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు వచ్చిన విన్నపాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత సమస్యల పై ఎక్కువ విన్నపాలు వస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, చంద్రకాంత రెడ్డి, యాదగిరి రావు, జయరాజ్ కెన్నెడీ, గీతా రాధిక, ఎస్టేట్ డైరెక్టర్ మహమ్మద్ బాషా, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పెద్దలకు డిప్యూటీ మేయర్ దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో చేరిన సంద ర్భంగా మాకు పార్టీలో ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీప దాస్ మున్షి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అంబర్ పేట్ కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆడమ్ సంతోష్ , మాజీ మేయర్ బొంతు రామ్ మోహన్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసిఉద్దీన్‌కి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరికి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు మోతే శోభన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారు మాట్లాడుతూ నాపై విశ్వాసం పెట్టుకుని నన్ను నమ్ముకొని వచ్చిన పార్టీ కార్యకర్తలకు అభిమానులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

## రిజిస్ట్రేషన్ కాగితాలు పోయినవి

నేను అనగా వల్లూరి అనంతలక్ష్మి w/o. లేట్ వెంకట్రావు, మిర్యాలగూడ పట్టణానికి చెందిన నాయొక్క ప్లాట్ రిజిస్ట్రేషన్ కాగితాలు నా ఇంటి నుండి మిర్యాలగూడ బస్ స్టాండ్ కు బైక్ పై వెళ్లుచుండగా తేదీ. 22-01-2024 నాడు పోయినవి .దస్తావేజు నంబర్ 397/1982 గలవి. దొరికినవారు cell. 9848885671 కు తెలియజేయగలరు.

## రిజిస్ట్రేషన్ కాగితాలు పోయినవి

నేను అనగా షేక్ ఖాశిం సాహెబ్ . H. No. 3-5-131/c/9. జమ్మిగడ్డ , సూర్యాపేట పట్టణానికి చెందిన నాయొక్క ప్లాట్ రిజిస్ట్రేషన్ కాగితాలు నా ఇంటి నుండి సూర్యాపేట బస్ స్టాండ్ కు బైక్ పై వెళ్లుచుండగా తేదీ. 25-02-2024 నాడు పోయినవి .దస్తావేజు నంబర్ 235/2016 గలవి. దొరికినవారు cell. 9948364344 కు తెలియజేయగలరు.

# ఆత్మీయ సమ్మేళనంలో పూర్ణచంద్రరావు ఐపీఎస్‌కు సన్మానం




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** మహాత్మ జ్యోతిబాపూలే ఆధ్వర్యంలో సోమవా రం హైదరాబాద్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళ నానికి విశిష్ట అతిథిగావచ్చిన జే.పూర్ణచంద్రరా వు ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ గా,ఎస్పీగా డిఐజి గా,ఐజీగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో,తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీఎండీగా,ఏసీబీ డి జీ గా ఉద్యోగ బాధ్యతలతో సేవలందించిన ఈ మధ్యకాలం లో నే పదవీ విరమణ చేసి బహుజన సమాజ్ పార్టీ లో ఆంధ్రప్రదేశ్ లోరాష్ట్రక్యాడర్లోచేరిబహుజనల కు రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్న పూర్ణచం ద్రరావు కు తెలంగాణ కుమ్మర శాలివాహన కుల బంధువులు ఆత్మీయసమ్మేళనంలోపాల్గొని, పూ లమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినం దనలు తెలియజేశారు.ఈ కార్యక్రమా న్ని మహాత్మ జ్యోతిబాపూలే ఫౌండర్ సభ్యులు డాక్టర్ రవిశంకర్ ప్రజాపతి,బీసీ సమాజ్ అధ్య క్షులు సగెంసూర్యారావుల ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర జర్నలిస్టుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ టి.కే.శ్రీని వాస్, తెలంగాణ ఉద్యమ నాయ కుడు రాచర్ల వెంకన్న,బీసీ సమాజ్ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటపల్లి బాలామణిలతో పా టు అనేకమంది నాయకులు అతిరథ మహార థులు కుమ్మర బంధువులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# రెండో విడత దళిత బంధు నిధులను ఆపింది ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- **ఉప ఎన్నికలో గెలుపు కొరకే దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారు.**
- **దళిత బంధు పథకాన్ని రాష్ట్రంలో ఎక్కడ అమలు చేయడం లేదు.**
- **దళితులపై రైతులపై కపట ప్రేమ చూపిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**
- **ఎమ్మెల్యే మాటలు విని ప్రభుత్వంపై బురద చల్లవద్దు.**
- **కిసాన్ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి.**



**జమ్మికుంట, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)** హుజరాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు రెండో విడత రాకుండా ఆపింది అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు టి పి సి సి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రెండో విడత దళిత బంధు నిధులు రాకుండా ఎన్నికలకు ముందు ఆపి దళిత బందు ఈడి నీ సెలవుపై పంపించి దళితులకు రెండో విడత రాకుండా చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని పత్తి కృష్ణారెడ్డి అన్నారు. దళిత బంధు పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తానన్న అప్పటి ముఖ్య మంత్రి ఎక్కడ అమలు చేయకపోగా ఇక్కడి నిధులను ఆపింది కూడా ఆయనే అని కృష్ణా రెడ్డి అన్నారు. పొలాలకు నీరు అందడం లేదని దళితులకు రెండో విడత దళిత బంధు రావడం లేదు అంటూ వారిని రెచ్చగొట్టి పైశాచిక ఆనందం పొందుతున్న కౌశిక్ రెడ్డి నీ పద్ధతి మార్చుకోవాలని అనవసరంగా లేనిపోని వన్నీ చెప్పి దళితులను ఆగం చేయవద్దని ఆయ న కౌశిక్ రెడ్డికి సూచించారు.

దళిత బంధు రెండో విడత నిధుల గురించి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలిస్తున్నారని అనవసరంగా దళిత సోదరులు ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం మానుకోవా లని త్వరలోనే మీకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. నల్ల చొక్కా వేసుకొని నిర సనలు తెలిపే కౌశిక్ రెడ్డి మీ ప్రభుత్వ హ యాంలో ప్రతిరోజు నల్ల చొక్కాలు వేసుకునే పరిస్థితి ఉండేదని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దీవెనలతో ప్రజా పాలన కొనసాగు తుందని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఎవరు అధైర్య పడద్దని ఆయన తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL SEINIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT MALAJGIRI**

O.S.No. 2072 of 2022

Between:
Smt.G.Shilpa.
......Plaintiff
And
D.D.Ravinder And others ...
..Defendants

To,
**D-8. N.Laxmi Narsaiah,** S/o. Balaiah,R/o.H.No.1-10-1/1, Kushaiguda Main Road, Hyderabad — 500 062

Take notice that the above named Plaintiff filedDeclaration and Perpetual Injunction against the Defenof the Suit Schedule Property and the said suit is stancyour appearance and Written Statement. Hence.before the above Court on 15-03-2024 at 10-30 A.MAdvocate, failing which the matter will be decideson record.

(BY ORDER OF THE COURT)

M/S Kanchi Rajagopal,
Advocate,
Hyderabad
Counsel for the Plaintiff

**IN THE COURT OF THE HOB'BLE PRL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT:: L.B.NAGARE**

**E**.P.No, 191 OF 2022

BETWEEN:
Smt.Madduru Savitri & others
...... D.Hrs.
AND
Y.Srinivas
....J.Dr.

To,Y.Srinivas, S/o. Y.Narsaiah,
Aged about 47 years, Occ: Business,
R/o. H.No.3-28, Hanuman Nagar,
Chaitanyapuri, Saroornagar,
Ranga Reddy District

It is informed to you that the D.Hrs., filed the above E.P., seeking for the relief of implementation of Judgment & Decree dated 27.06.2022 passedin O.S.No.1521/2019 on the file of the Hon'ble Pri. Senior Civil Judge and you arethe J.Dr., in the above E.P. But the 'Notice' could not be served on you inthe above E.P., and as such the above said Hon'ble Court directed theD.Hrs., to cause paper publication to intimate you regarding the above E.P.,filed against you and as such you are hereby informed that the above case isposted to 11.03.2024 for your appearance in the above E.P., and as suchyou are hereby informed to attend the above E.P., before above said Hon'bleCourt by 10.30 a.m., in person or through your counsel duly instructed onthe said date. Otherwise, the above matter will be decided exparte i.e., in your absence.

By order of the Court
(GAJJALA VENKTA REDDY)
ADVOCATE
Chamber of Lawyer's Collective
Plot No.80/B, H.No. 11-13-177/1
Road No.3, Green Hills Colony,
Kothapet, Hyd-500102
Mobile No: 9989286688

**IN THE COURT OF THE HOB'BLE PRL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGARE**

E.P.No. — 189 OF 2022

**BETWEEN:**
Smt.Madduru Savitri & others
.....D.Hr
AND
R.M.Jaya Babu
..J.Dr.

To,
**R.M.Jaya Babu,** S/o. R.V.Subrahmanyam, Aged about 55 years, Occ: Employee, R/o. H.No.11-61, Telephone Colony, Sri Ramakrishnapuram, Kothapet, Saroornagar, R.R.District.

It is informed to you that the D.Hrs., filed the above E.P., seeking forthe relief of implementation of Judgment & Decree dated 29.10.2019 passedin O.S.No.1843/2019 on the file of the Hon'ble Prl, Senior Civil Judge and you arethe J.Dr., in the above E.P. But the 'Notice' could not be served on you inthe above E.P., and as such the above said Hon'ble Court directed theD.Hrs., to cause paper publication to intimate you regarding the above E.P.,filed against you and as such you are hereby informed that the above case isposted to 11.03.2024 for your appearance in the above E.P., and as suchyou are hereby informed to attend the above E.P., before above said Hon'bleCourt by 10.30 a.m., in person or through your counsel duly instructed onthe said date. Otherwise, the above matter will be decided exparte i.e., in your absence.

**By order of the Court**
(GAJJALA VENKATA REDDY)
ADVOCATE
Chamber of Lawyers' Collective
Plot No.80/B, H.No.11-13-177/1
Road.No.3, Green Hills Colony,
Kothapet, Hyd.-500102
Mobile No: 9989286688

# సంపాదకీయం

## ఉద్యోగాల పేరుతో పాలకుల వంచన!

ప్రజలను మోసం అధికారం వెలగబెట్టడంలో అందరూ అందదే. ఒకిరిని మించి ఒకరు హామీలు గుప్పించి మోసాలకు పాల్పడుతున్నారు. రాజకీయాల్లో అధికారం కోసం,పదవులు కోసం ఎంతకైనా తెగిస్తారని మన పాలకులు రుజువు చేస్తున్నారు. కేంద్రంలోని మోడీ మొదలు రాష్ట్రాల్లో అధికారం వెలగబెడుతున్న సిఎంలు కూడా ఇందుకు అతీతం కాదు. తెలంగాణలో అడ్డంగా,నిలువుగా కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశారు. లక్షా40వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. పేపర్ లీకేజీలతో ఉద్యోగాలే భర్తీ చేయకున్నా అంతకు ముందు ఉద్యోగాలు భర్తీ చేశామని కుటుంబమంతా బుకాయించింది. బాకా పత్రికలు నిజమేనని రాశాయి. అడ్డంగా దోచుకుని రాజకీయంగా అధికారం కోల్పోవడంతో ఇప్పుడు తట్టుకోలేకపోతున్నది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని దుస్థితిలో ఎదురుదాడికి దిగుతోంది. ఇకపోతే ఎపిలో కూడా జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను, ఉద్యోగులను కూడా మోసం చేసింది. మొన్నటికి మొన్న డిఎస్సీ ప్రకటించి..అదికూడా అందని ద్రాక్షగా చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే పాలకులు అనేక విధాలుగా మోసాలకు పాల్పడుతున్నారు. ప్రజలను మోసం చేయడం, వంచించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. నిజానికి మంచిపనులు చేసివుంటే ప్రజలు నేరుగా ఓటేస్తారు. ఇదే ప్రభుత్వం కావాలని కోరుకుంటారు. కానీ అధికారం, అరాచకం,రాజకీయం, బంధుప్రీతి, అవినీతి కలగవడం వల్ల ప్రజల సంక్షేమం కనిపించడం లేదు. లక్ష్యం లేని పాలన సాగిస్తున్నారు. ఇందుకు ఎవరు కూడా అతీతులు కాదు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ఏలుబడిలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఉపాధది కరువయ్యింది. బతకడమెలా అన్న ఆందోళన కలుగుతోంది. ధరలు దాడి చేస్తున్నాయి. ఇటీవల వెలువడ్డ లక్నో ఐఐఎం నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. జాతీయ శాంపిల్ సర్వే, ఉద్యోగ నిరుద్యోగ సర్వే, పీరియాడిక్ లేబర్ నివేదికల గణాంకాలను మధించి, ఉద్యోగ కల్పనలో మోడీ ప్రభుత్వం చేతులెత్తేసిన వైనాన్ని ఈ పరిశోధన తేటతెల్లం చేసింది. దేశంలో ప్రతిఏటా పట్టభద్రులు పెరుగుతున్నా అందుకు తగ్గట్టు ఉద్యోగ కల్పన జరగలేదని, పైగా అది నానాటికీ తీసికట్టుగా తయారవుతుందని ఈ నివేదిక పేర్కొంది. ఈ తాజా అధ్యయనం ఒక్కటే కాదు; గత కొన్నేళ్లుగా దేశంలో ఏ గణాంక సంస్థ సర్వే చూసినా పాలకుల 'అభివృద్ధి' కబుర్లలోని డొల్లతనం బట్టబయలు అవుతుంది. ఉద్యోగం అంటే ఒక కుటుంబానికి శాశ్వతమైన భరోసా. పౌరుల, తద్వారా దేశం స్థిరమైన భవిష్యత్తుకు బాసట. కానీ, ఉదార ఆర్థిక విధానాలు ముమ్మరంగా అమలవ్వటం మొదలయ్యాక ఈ నమ్మకానికి గండి పడిందిచేకూరుస్తూ కోట్లాది మంది సామాన్యులూ అరకొర వేతనాలతో, భద్రత లేని కొలువులతో దినదిన గండంగా బతుకునీడ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వరంగంలోనూ, ప్రయివేటురంగంలోనూ తీవ్రమైన ఉద్యోగ అభద్రత నెలకొంది. పాలకులు పెద్ద పెద్ద కార్పొరేట్ల కంపెనీలకు వేల కోట్ల రాయితీలను కట్టబెట్టి, స్థానికంగా ఎక్కువ ఉపాధిని కల్పించే చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఎండగట్టారు. పేరుకు మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా అంటూ అట్టహాసం చేసినప్పటికీ– గత నలభై ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగం పెరిగింది. 20–34 ఏళ్ల వయసు గల యువతలో నిరుద్యోగిత పెరగటంపై నెల క్రితం వెల్లడైన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సిఎంఐఇ నివేదిక కూడా ఆందోళన వ్యక్తం చేసింది. 2019తో పోలిస్తే మన జిడిపి 2023 నాటికి 16 శాతం పెరిగింది. కానీ, ఆ మేరకు ఉద్యోగ కల్పన పెరగలేదు. సంపద కొంతమంది దగ్గరే పోగు పడుతూ ఉండడం వల్ల, అన్ని రంగాల్లోనూ గుత్తాధిపత్యం చోటు చేసుకుంటూ ఉండడం వల్లా– దేశం ఎదుర్కొంటున్న వైపరీత్యం ఇది. ఒకపక్క ఆర్థిక వృద్ధి కనపడుతున్నా, మరోపక్క అది ఉద్యోగ సృష్టికి దోహదపడకపోవడం ఈ ఉదార ఆర్థిక విధానాల తాత్పర్యం. ఉద్యోగ కల్పన పేరుతో బడా పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం అనేక రాయితీలూ, ప్రోత్సాహకాలూ కల్పిస్తోంది. కానీ, ఆ మేరకు వారు ఉపాధి అవకాశాలను సృష్టించటం లేదు. ప్రభుత్వం వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న లక్షలాది పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, ఆ పనికి ఎప్పుడో తిలోదకాలు ఇచ్చేసింది. పైగా వేలాదిమందికి ఉద్యోగ భద్రతను కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నీరుగార్చటం, కార్పొరేట్లకు కట్టబెట్టటం వంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతోంది. ఉన్న ఉద్యోగాలకు దారుణంగా కోత పెడుతోంది. ఈ వాస్తవాలను ప్రజలూ, నిరుద్యోగ యువతీ యువకులూ గ్రహించి ఇప్పుడు ఓటేయాల్సి ఉంది. ఎన్నికల వేళ మరోమారు దగా చేయడానికి వస్తున్న అధికారంల వెలగబెడుతున్న పార్టీలను, గతంలో వెలగబెట్టిన పార్టీలను నిఅదీయాలి. లేకుంటే మోసం పోవం ఖాయం. దేశంలో 1987 నుంచి 2005 వరకూ ఎంతోకొంత ఉద్యోగ కల్పన ఉండేది. ఆ తరువాత తిరోగమనం మొదలైందని ఈ నివేదిక పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం 2021 నాటికి దేశంలో 55.61 కోట్ల మంది ఉద్యోగులు ఉండగా, అందులో 30 కోట్ల 52 లక్షల మంది అంటే 54.9 శాతానికి పైగా తమకు తాము సొంతంగా బతుకు తెరువు వెతుక్కున్న వారే! వ్యాపారం చేస్తున్నవారు, చిన్నదో పెద్దదో స్వయం ఉపాధి ఉన్నవారూ ఈ ఉద్యోగ లెక్కల్లో ఉన్నారు. మిగతా వారిలో 12. 67 కోట్లమంది అంటే 22.8 శాతం మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు. మిగతా 12.5 కోట్ల మందీ 22.3 శాతం ఏ భద్రతా లేని క్యాజువల్ ఉద్యోగులు! ప్రజలకు స్థిరమైన ఉద్యోగ ఉపాధులు సమకూరినప్పుడే కొనుగోలు శక్తి పెరుగుతుంది. కానీ, మోడీ ప్రభుత్వం ఆ దిశగా ఒక్క అడుగూ వేయకుండానే యువతను వంచిస్తోంది. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్యం కావాలి.

# అధికారమే గంటా రాజకీయ లక్ష్యం


### ఇన్నాళ్లూ అంటీముట్టనట్లుగా వ్యవహారం

విశాఖపట్టణం : ఎపిలో తిరిగి అధికారమే లక్ష్యంగా టిడిపి యుద్దం తరహాలో అధికార వైసిపిపై పోరాడుతోంది. వివిధ సమస్యలే కావచ్చు..లేదా నిర్ణయాలు కావచ్చు ప్రభుత్వం తీరుపై మండి పడుతోంది. ఎక్కడిక్కడ నేతలంతా ఏకతాటిపైకి వచ్చి పోరాడుతున్నారు. వైసిపి పాలనను నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ఒకప్పుడు టిడిపిలో అధికారం వెలగబెట్టి, మంత్రిపదవిని అనుభవించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాత్రం ఆరునెలల క్రిత వరకు అంటీముట్టనట్లుగా ఉన్నారు. ఆయన వైసిపిలోకి వెళతారని ఒకసారి, జనసేనలోకి వెళతారని మరోసారి, బిజెపిలోకి కూడా వెళతారని ప్రచారం సాగింది. గతంలోనే ఆయన వైసిపిలోని వెళ్లాలని ప్లాన్ వేసుకున్నా ఎందుకనో బెడిసికొట్టింది. దీంతో అటు అధికార పార్టీలోకి వెళ్లలేక..ఇక టిడిపిలో ఇమడలేక రాజకీయ దోబూచులాడారు. వైసిపిలోకి వెళ్లాలనుకున్నా విజయసాయి అడ్డుపడడంతో వెనక్కి తగ్గారు. అలాగని టిడిపిలో చురుకుగా లేరు. మూడున్నరేళ్లుగా ఇదే ఆయన అనుసరించారు. దాదాపుగా వైసిపిలో చేరుతారనుకున్న సమయంలో ఆనాటి మంత్రి అవంతి శ్రీనివాస్ అడ్డుపుల్ల వేశారని ప్రచారం జరిగింది. మొత్తంగా అధికారం ఉంటే తప్ప నిలబడని రాజకీయ వ్యవహారాన్ని గంటా అలవర్చుకున్నారు. వైసిపిలో చేరివుంటే ఏదో ఒక పదవిని తగిలించుచుకుని చురుకుగా తిరిగే వారేమో అని రాజకీయాల్లో చర్చ సాగింది. ఇకపోతే విశ్వాఖ ఉద్యమ సమయంలో ఇచ్చిన రాజీనామాను వ్యూహాత్మకంగా స్పీకర్ సీతారామ్ ఇటీవల ఆమోదించి ఝలక్ ఇచ్చారు. ఇప్పుడేమో గంటా తనసీటు ఎక్కడ అంటూ గంటకొడుతూ బయలుదేరారు. చంద్రబాబు ఏమి హామీ ఇచ్చారో తెలియదు కానీ…భీమిలి కోసం పట్టుబడుతున్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న కాపు నేతగా గుర్తింపు ఉన్నా..రాజకీయంగా మాత్రం అధికారపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. అలాగే అధికారంలో ఉన్నా లేకపోయినా ఎప్పుడూ వార్తల్లో నిలిచేందుకు తాపత్రయ పడతారు. రాజకీయాలను తన చుట్టూ తిప్పుకోవాలనే తాపత్రయం ఆయనలో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందినా , టిడిపి అధికారం కోల్పోవడంతో ఆయన రాజకీయ స్తబ్దత పాటించారు. పార్టీకి, ప్రజలకు పెద్దగా అందుబాటులో ఉండలేదు. పార్టీకోసం బహిరంగ వేదికలపైకి వచ్చిన సందర్భం లేదు. వైసిపిలోకి వెళ్లలేక పోయినా టిడిపిలో అయినా రాజకీయంగా చురుకుగా ఉండలేదు. అలాగే చంద్రబాబుతో సఖ్యత కొనసాగించలేదు. ఈ క్రమంలో చంద్రబాబుతో దూరం పెరిగిందనే ప్రచారం ఉంది. ఉత్తరాంధ్రలో పార్టీ పటిష్టత, భవిష్యత్ ప్రణాళికల కోసం చంద్రబాబు ఎమ్మెల్యేలతో ముఖాముఖీ సమావేశం అయిన సందర్భంలోనూ …గంటా ఎక్కడా కానరాలేదు. దీంతో అసలు ఏం జరుగుతుందనే ఉత్సుకత రాజకీయ వర్గాల్లో రేకెత్తింది. మరోవైపు అధినేతతో కనీసం ఫోన్‌లో అయినా చర్చించేందుకు రావడం లేదు. ఉత్తరాంధ్రలో కూడా టిడిపి గట్టిగా పోరాడుతున్నా ఆయన మాత్రం అంటీ ముట్టనట్లుగా వ్యవహరించారు. చాలాకాలంగా గంటా శ్రీనివాస్ పక్కపార్టీల వైపు చూస్తున్నారనే ప్రచారం సాగింది. మొదట్లో వైసీపీలో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేసినా వర్కవుట్ కాలేదు. మాజీమంత్రి అవంతి, ఎంపీ విజయసాయిరెడ్డి వంటి వారు బహిరంగ వేదికలపైనే వ్యతిరేకించారు. ఆ తర్వాత టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్న గంటా.. మధ్యలో కాస్త యాక్టివ్ రోల్ తీసుకునేందుకు ప్రయత్నించారు. క్షేత్రస్థాయిలో ఇప్పటికే రెండుపార్టీలు ఒక అవగాహనకు వవచ్చాయి. ఈ తరుణంలో గంటా ఇప్పుడు రాజకీయంగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. తనకు కోరుకున్న భీమిలి సీటు కావాలని పట్టుబడుతున్నారు. మొత్తంగా రాజకీయంగా లబ్ది కలిగితే తప్ప కదలని స్థితిలో ఇప్పుడు గంటా శ్రీనివాసరావు ఉన్నాడన్న ప్రచరం సాగుతోంది.

# రేపు ఆప్ పీఏసీ కీలక భేటీ

సార్వత్రిక ఎన్నికల సమరానికి రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. పొత్తులు, ఎత్తులు, సీట్ల సర్దుబాట్లను ఖరారు చేసి ప్రచార సమరభేరి మోగించేందుకు కసరత్తు సాగిస్తున్నాయి. ఇక ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ, హరియాణ, గుజరాత్, పంజాబ్‌లో పోటీ చేసే లోక్‌సభ అభ్యర్థుల పేర్లను మంగళవారం ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేజ్రీవాల్ నివాసంలో రేపు జరిగే పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) భేటీ అనంతరం ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని ఆప్ వర్గాలు వెల్లడించాయి. ఇక ఢిల్లీలో సీట్ల సర్దుబాటుపై ఇండియా విపక్ష కూటమి భాగస్వామ్య పార్టీలు ఆప్, కాంగ్రెస్ ఓ అవగాహనకు వచ్చిన విషయం తెలిసిందే. ఢిల్లీలో ఆప్ నాలుగు స్థానాల్లో పోటీ చేయనుండగా కాంగ్రెస్ మూడు స్థానాల్లో బరిలో నిలవనుంది. ఢిల్లీతో పాటు హరియాణ, గుజరాత్, ఛండీఘఢ్,గోవాలోనూ సీట్ల సర్దుబాటును ఇరు పార్టీలు ఖరారు చేశాయి. ఢిల్లీ సహా ఆయా రాష్ట్రాల్లో లోక్‌సభ అభ్యర్థులపై ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీలో చర్చించి ఏకాభిప్రాయం వ్యక్తమైన స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించవచ్చని ఆప్ వర్గాలు వెల్లడించాయి.

# స్వతంత్ర పిపాసి చంద్రశేఖర ఆజాద్



భారత దేశ స్వతంత్ర పోరాటం లో ముఖ్య పాత్ర పోషించి చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయిన వారిలో చంద్రశేఖర్ ఆజాద్ ప్రముఖుడు.ప్రస్తుతం మధ్యప్రదేశ్ లో ఉన్న ఆలీ రాజపూర్ జిల్లా భాబ్రాలో మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబం పండిత్ సీతారాం తివారీ,జగరాణీ దేవికి 1906 జులై 23న చంద్రశేఖర్ తివారీ గా జన్మించాడు.తమ కొడుకును కాశి విద్యా పీఠంలో చేర్పించి సంస్కృతంలో పెద్ద పండితుణ్ణి చేయాలని కోరిక ఉండేది. కానీ చంద్రశేఖర్ కు చదువు పూర్తిగా అబ్బలేదు. చదువు కోసం తల్లితండ్రులు చేసే ఒత్తిడి భరించలేక తన పద మూడవ ఏట ఇల్లు వదిలి ముంబాయ్ కి పారిపోయాడు.ముంబాయిలో ఒక మురికి వాడలో నివసిస్తూ కూలీ పనికి వెళ్ళేవాడు.అక్కడ అనేక కష్టాలు పడినను ఇంటికి వెళ్లాలని అనుకోలేదు.

ఇంతటి కష్టాల కన్నా సంస్కృతం చదవడం మేలు అనిపించి 1921లో వారణాసి కి వెళ్లి సంస్కృత పాఠశాలలో చేరాడు.15 సంవత్సరాల వయస్సులోనే మహాత్మా గాంధీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్న చంద్రశేఖర్ తివారీని అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచినప్పుడు అతను గర్వంగా తన పేరు "ఆజాద్",తండ్రి పేరు "స్వతంత్ర" ఇంటి నివాసం"జైలు"అని పేర్కొన్నాడు.ఇతని తల తిక్క సమాధానాలకు న్యాయమూర్తి ఏమనుకున్నాడో ఎమోగాని తాను విధించిన 15 రోజుల జైలు శిక్షను రద్దు చేసి 15 కొరడా దెబ్బల శిక్ష విధించాడు. అతని ఒంటి మీద పడిన ప్రతి కొరడా దెబ్బ అతనికి తాను చేయవలసిన పనికి కర్తవ్యబోధ చేసింది.అప్పటినుంచి "ఆజాద్" అనే పేరు చిరస్థాయిగా నిలిచింది.చౌరీ చౌరా హింసకాండ కారణంగా గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఉపసంహరించుకోవడంతో ఆజాద్ నిరాశ చెందాడు.తదనంతరం హిందూస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ వ్యవస్థాపకుల్లో ఒకరైన రాం ప్రసాద్ బిస్మిల్ మాటలతో విప్లవ బీజాలు నాటుకున్నాయి. బిస్మిల్,అష ఫుల్ల ఖాన్,రోషన్ సింగ్ లతో కలిసి ప్రభుత్వ ధనాన్ని దోచుకోవడం కోసం 1925 ఆగస్టు 9 న కకోరి ఊరు వద్ద ప్రభుత్వ ధనం ఉన్న రైలును ఆపి దోచుకున్నారు.కొంతకాలం తరువాత ప్రభుత్వం బిస్మిల్, అషఫుల్ల ఖాన్ లను పట్టుకొని ఉరి తీసింది.ఆజాద్ ప్రభుత్వంకు దొరక్కుండా రహస్యంగా ఉత్తరప్రదేశ్ లోని ఓర్చా అటవీ లో సతారా నది ఒడ్డున ఉన్న ఆంజనేయ స్వామి వారి గుడి ప్రక్కన కుటీరం నిర్మించుకొన్నాడు.అక్కడ "మరి శంకర బ్రహ్మచారి"అనే సాధువుగా మారి విప్లవాత్మక చర్యల కొరకు నిధులు సేకరించేవాడు.లాలా లజపతి రాయ్ మరణంకు కారకుడైన జేపీ సాండర్స్ పై 1928లో కాల్పులు జరపడం,1929లో వైస్రాయ్ రైలు పేల్చివేసే కుట్రలో ఆజాద్ భాగస్వామ్యం ఉందని బ్రిటిష్ ప్రభుత్వ ఆరోపణ.ఆజాద్ తుపాకీ పేల్చడంలో అద్భుతమైన గురి కలవాడు.తోటి వారికి తుపాకీ పేల్చడంలో శిక్షణ ఇచ్చేవాడు.చంద్ర శేఖర్ ఆజాద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లకు సన్నిహిత సహచరుడు.1931 ఫిబ్రవరి 27 ఉదయం అలహాబాద్(ప్రస్తుతం ప్రయాగ్ రాజ్) ఆల్ ఫ్రెడ్ పార్కులో(ప్రస్తుతం ఆజాద్ పార్క్) ఓ చెట్టు కింద సుఖ్ దేవ్ రాజ్ తో ముఖ్య విషయం మాట్లాడుతూ ఉండగా డబ్బుకు కక్కుర్తి పడ్డ వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు లార్డ్ బావర్,విశ్వేశ్వర సిన్హాలు పోలీసు బలగాలతో పార్క్ కు చేరుకొని కాల్పులు జరపారు. పోలీసు కాల్పుల్లో ఆజాద్ తొడకు బుల్లెట్ తగిలి అయ్యింది.గాయంను లెక్క చేయకుండా బాధను దిగమింగి ఆజాద్ తన రివాల్వర్ తో లార్డ్ బావర్ ను కాల్చాడు.విశ్వేశర సిన్హా కాల్పులు జరుపుతుండగా ఆజాద్ కుడి చేతికి గాయమైంది. వెంటనే రివాల్వర్ ఎడమ చేతికి మార్చుకొని పోలీసు బలగాలపై తుపాకీ గుండ్ల వర్షం కురిపించాడు. చివరకు ఒక తుపాకీ గుండు మాత్రమే మిగిలింది.సుఖ్ దేవ్ రాజ్ సురక్షితంగా అక్కడ నుంచి తప్పించుకునేందుకు సహకరించాడు."నా చావు నా చేతుల్లోనే ఉంది. శత్రువుల చేతుల్లో చావను". అంటూ చిన్ననాటి శపథం నిజం చేస్తూ రివాల్వర్ తన కణితకు గురి పెట్టి పేలుచుకొని ఆత్మర్పణం చేసుకున్నాడు. చంద్రశేఖర్ ఆజాద్ పోరాడిన తీరు భారత దేశ యువతకు ఆదర్శంగా చరిత్ర లో నిలిచింది.(ఫిబ్రవరి 27న చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా)

**– ఆళవందార్ వేణు మాధవ్**
**8686051752,హైదరాబాద్**

# రష్యా, ఉక్రైన్ ఏమి సాధించాయి?



రష్యా, ఉక్రైన్ యుద్ధం రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో ఏట ప్రవేశించింది. యుద్ధ నివారణకు దేశాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించటం లేదు. దానికి తోడు రెండు దేశాలు పట్టు విడువటం లేదు. అటు రష్యా కాని, ఇటు ఉక్రైన్ కాని తగ్గడం లేదు. పరస్పరం దాడి చేసుకుంటూనే ఉన్నాయి. కాని పౌరుల భద్రత ఏ దేశం ఆలోచించడం లేదు. శాంతిని కోరుకునే ఐక్యరాజ్య సమితి సైతం చేతులు ఎత్తేసింది. ఇక శాంతి ఎక్కడా? మీ విమానాలు మేము కూల్చాం, మీ క్షిపణులు మేము కూల్చాం అని పర స్పర ప్రకటనలు రెండు దేశాలు గుప్పించుకుంటున్నాయి. రాజీ మార్గమేది కనపడటం లేదు. ఒక దశలో ఉక్రైన్, రష్యా స్వాధీనం చేసుకున్న మా ప్రాంతాలు మాకు ఇస్తే యుద్ధం ఆగుతుంది అంటే రష్యా, ఉక్రైన్ నాటో కూటమిలో లేను అనే భరోసా ఇస్తే యుద్ధం ఆపేస్తాం అని ప్రకటించాయి. కాని ఇవి ఏవి కుదిరేవి కాదు. ఇలా పొంతన లేని మాటలు ద్వారా రెండు దేశాలు ఉన్నాయి.ఉక్రైన్ కు అన్ని విధాలా సహాయం అందిస్తామని కెనడా, బ్రిటన్ మరియు అమెరికా ప్రకటించడంతో ఉక్రైన్ రెచ్చిపోతోంది. ఉక్రైన్ అమెరికా బలం చూసుకునే మిడిసి పడుతోంది. అమెరికా కూడా ఉక్రైన్ కు ఆర్థిక సహకారం అందిస్తూ యుద్దానికి పరోక్షముగా కారణమైంది. రష్యా, ఉక్రైన్ బల బలాలు సమీక్షిస్తే రష్యానే బలంగా కనిపిస్తోంది. ఉక్రైన్ కు పశ్చిమ దేశాలు సహాయ సహకారాలు లేకపోతే రష్యా దే పై చేయి అయి ఉండేది. అమెరికా ఎప్పుడైతే ఉక్రైన్ పక్షం నిలిచిందో జెలెన్ స్కి ఉబ్బిపోయాడు. అదే అమెరికా చేసిన తప్పిదం. లేకపోతే ఉక్రైన్ కొంచెం ప్రతిఘటించిన రష్యా అణచి వేసేది. తద్వారా రష్యా అధీనంలో ఉక్రైన్ ఉండేది. సమస్య ఇంత వరకు వచ్చేది కాదు.అంటే అమెరికా అండ పుష్కలం. దానికి తోడు జర్మనీ ఒక అడుగు ముందుకేసి ఉక్రైన్ కు సహాయం అందిస్తూనే ఉంటాం అని చెప్పడం గమనార్హం. ఇలా పలు దేశాలు ఉక్రైన్ కు సంగీభావం ప్రకటించారు. ఈ పోరులో గెలుపు ఉక్రైన్ దే అని పశ్చిమ దేశాలు చెప్పడంతో ఉక్రైన్ కు ఊతం లభించినట్లు అయింది. అందుకే రష్యా తన బలాన్ని పెంచుకుంటోంది, కొత్త, కొత్త మిసైళ్లను తయారుచేస్తోంది. అది చూసే కెనడా కొన్ని వస్తువుల ఎగుమతులను రష్యాకు పూర్తిగా నిషేధం విధించింది. ఎన్ని మిసైళ్లను రష్యా తయారుచేసిన దీటుగా ఎదుర్కొనే శక్తి ఉక్రైన్ కు ఉంది. ఆ దిశలోనే రష్యా నిఘా విమానం నేల మట్టం చేశాం అని ఉక్రైన్ ప్రకటించుకుంది.అయితే రష్యా కు బాలిస్టిక్ క్షిపణులను సరఫరా చేసేందుకు ఇరాన్ విముఖత చూపింది. మేము శాంతికి ప్రాముఖ్యం ఇస్తాం. యుద్ధంలో మా పాత్ర ఉండదు అని ఇరాన్ ప్రకటించింది. ఇది ఇలా ఉండగా ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి గుటేర స్ రష్యా ఐక్యరాజ్య సమితి చార్టర్, అంతర్జతీయ చట్టం అతిక్రమిస్తోంది అని తన ఆవేదన వెళ్ళగ్రక్కాడు.శాంతి కోసం రెండు దేశాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఏదో ఒక పరిష్కారం రెండు దేశాలు వెతకాలి. లేకపోతే శిదిలం అయినా దేశాల కిందకు రష్యా, ఉక్రైన్ వస్తాయి. ఇది మానవాళికి అతి పెద్ద ముప్పు, అప్పుడు దేశాల పునర్నిర్మానం తలకు మించిన భారం అవుతుంది అని గుటేరస్ వేదనతో చెప్పడం గమనార్హం. అటు రెండు దేశాలను ఒప్పించాలి అంటే మధ్య మార్గంగా భారత్ ముందుకు రావాలి. ఎందుకంటే భారత్ శాంతికాముక దేశం. భారత్ తీసుకు వచ్చే ఫార్ములా ను రష్యా, ఉక్రైన్ గౌరవించాలి. అప్పుడే యుద్ధం సమాప్తి కాగలదు. రష్యా ను ఒప్పించే బాధ్యత భారత్ తీసుకుంటుంది. ఉక్రైన్ ఒప్పించే బాధ్యత అమెరికా తీసుకోవాలి. ఇది పారదర్శికంగా జరగాలి. అమెరికా ముందుకు రాకపోతే భారత్ చొరవ తీసుకుని రెండు దేశాలను ఒప్పించాలి. అప్పుడే ఈ యుద్ధం పరి సమాప్తి కాగలదు. లేకపోతే ఎన్ని సంవత్సరాలు అయినా ఇది తెగదు. నష్టపోయేది ప్రజలు, దేశాల ఆర్థిక స్థితి అగమ్యగొచరంగా తయారవుతుంది. ఇప్పటికే యుద్ధం ప్రారంభం అయి రెండేళ్లు పూర్తి అయి మూడవ సంవత్సరం లోకి అడుగు పెట్టింది. సయోధ్య దేశాల మధ్య లేకుంటే ఈ యుద్ధం దీర్ఘకాలం కొనసాగేటట్లు ఉంది.ఇప్పటికే రెండు దేశాలు చాలా వరకు నష్టపోయాయి. ఉక్రైన్ కు అమెరికా సహాయ సహకారాలు అందిస్తున్నంత వరకు ఈ యుద్ధం ఆగదు. రష్యా, అమెరికా దేశాలు భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలు అది తెలిసి అయినా శాంతికి, దేశాల భద్రతకు రెండు ముందుకు రావాలి. రష్యా, అమెరికా కలవాలి అంటే భారత్ మార్గం సుగమం చేయాలి. దేశాల స్వాతంత్ర్యం, సమగ్రత, సార్వ బౌమాధికారం పరిఢ వించాలి అంటే యుద్ధం ఆగాలి. అప్పుడే ఐక్య రాజ్యాలు అనే మాటకు అర్థం ఉంటుంది. దేశాల ఐక్యతే మనకు కావాల్సింది.ఇంత యుద్ధం చేసి అటు రష్యా, ఇటు ఉక్రైన్ సాధించింది ఏమి లేదు. రెండు దేశాల పౌరుల అగ్రహావేశాలు తప్పా. యుద్ధం ఆగి శాంతి నెలకొనాలి అని కోరుకుందాం.

**..... కనుమ ఎల్లారెడ్డి,**
**ఆస్టిన్, టెక్సస్ స్టేట్,**
**అమెరికా,93915 23027.**

# కోతుల బెడదతో ప్రజల ఆందోళన


### పళ్ల మొక్కల పెంపకం ద్వారా ఉపశమనం

### అటవీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెట్ల పెంపకం

వరంగల్ : కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంచాలని, కోతులను అడవులకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులు పట్టేవారిని ప్రోత్సహించి వారికి ఉపాధి కల్పిస్తే గ్రామాల్లో బెడద ఉండదని అంటున్నారు. అలాగే పంటపొలాలకు కూడా నష్టం ఉండదని అంటున్నారు. అయితే కోతులకు అడవుల్లో ఆవాలసాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసం లేకుండా చేయాలి. అడవుల్లో నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు నాటాలనిని చెప్పారు. ఇదిలావుంటే అడవుల్లో కోతులకు అనుకూల వాతావరణం కల్పించి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అంటున్నారు. ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పెంచుతున్నట్లు గతంలో చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అయితే అవేవీ సాధ్యం కాలేదు. ఇదంతా ప్రచారానికి పరిమితం అయ్యింది. ఇప్పటికే అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీలు పని చేస్తున్నాయని, అటవీ నర్సరీలు ఉన్న గ్రామ పంచాయతీలు మినహాయించి మిగతా పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క నర్సరీకి జనాభా, ఇళ్ల సంఖ్య ఆధారంగా 25 వేల నుంచి లక్ష మొక్కలు పెంపకానికి లక్ష్యాలను నిర్దేశిరచినట్లు వివరించారు. అటవీ శాఖకు 40 లక్షలు, గ్రామ పంచాయితీల నుంచి 98 లక్షలు చొప్పన హరితహారం కార్యక్రమానికి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల్లో 25 శాతం అటవీ పండ్ల మొక్కల పెంపకాన్ని చర్యలు తీసు కుంటున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా హరితహారం ద్వారా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. కానీ కోతుల బెడద నివారణకు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు.

# గుణహీనుడితోనే చేటు !

తిరుమల : మనిషి ఎంతటి ఉన్నత విద్యావంతుడైనా గుణహీనుడైతే అతడి వల్ల సమాజానికి ఏమీ లాభం లేదు.లోకంలో తీయగా మాట్లాడేవారికి కొదవ లేదు. కానీ అందరి మాటల్లోనూ ఆత్మీయత ఉంటుందని చెప్పడం సాధ్యం కాదు.కొందరు పైకి చిలుకపలుకులు పలుకుతూ ఊరిస్తుంటారు. ఆచరణలో కపటాన్ని ప్రదర్శిస్తారు. కొందరు పైకి కఠినంగా మాట్లాడతారు కానీ వారు హృదయంలో ప్రేమను, హితాన్ని కలిగి ఉంటారు. పైపై మాటలను చూసి మోసపోరాదు. ఎదుటివారి హృదయాన్ని గ్రహించాలి. గుణాలే మనిషికి గౌరవాన్ని కలిగిస్తాయి. గుణాలు కలిగినవాడు బాలుడైనా పూజ్యుడే. గుణహీనుడైతే వృద్ధుడైనా పనికిరానివాడే. సద్గుణ సంపదలను సాధించడానికి మనిషి ప్రయత్నించాలని నీతివిద్యలు చెబుతున్నాయి. జీవిత ప్రయాణంలో ఎందరో తారసపడతారు. ఎవరూ శాశ్వతం కాదు. నీ నడవడికే శాశ్వతంగా ఉంటుంది. గెలుపుకు పొంగిపోకుండా ఓటమికి కృంగిపోకుండా ధర్మబద్ధంగా ఫలాపేక్ష లేకుండా కోరేవారికి సాయపడుతూ సాగిపోవడమే జీవితం. మన గురించి నలుగురు ఏమనుకుంటున్నారో అని ఆలోచించే కన్నా మన గురించి మనం ఏది ఆలోచిస్తున్నాం అన్నదే ముఖ్యం. ఎదుటి వారిని కలుపుకు పోయే మనస్తత్వం,మంచితనం మనలో ఉంటే అందరూ మనతోనే ఉంటారు. అందరు నవ్వుతూ పలకరించే వాళ్ళే. అయినా అందులో ఎవరు స్వచ్ఛంగా ఉన్నారో తెలుసుకోవడం కష్టం. కోపంలోనే మనిషి అసలు వ్యక్తిత్వం బయట పడుతుంది కోపంలోనే మనసులో ఉన్న నిజమైన భావాలు బయట పడతాయి.



ఆధ్యాత్మికం

## మెట్టుకానీ గూడ శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం,సూరారం126 డివిజన్ సరిహద్దు వున్న రాజీవ్ గాంధీ నగర్ లో గల మెట్టుకానీ గూడ శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో శ్రీశైలం యాదవ్, జగన్ ఆహ్వానం మేరకు స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.అందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండవ శివ , మహేష్ , ప్రసాద్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్ మరియు ఆలయ కమిటీ పెద్దలు , కాలనీ నాయకులు పాల్గొన్నారు.



## కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయమందిస్తా

### -ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి "అపర్ణ పామ్ గ్రూస్" వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు సోమవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కేపీ వివేకానందును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపర్ణ పామ్ గ్రూస్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా నియమితులైన సంగీత భాస్కర్ రెడ్డి తో పాటు పానల్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు తాత్కాలికమని, అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యులు చేస్తూ అందరిని కలుపుకుపోవాలని, కాలనీ అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యదర్శి గోపాలరావు, కోశాధికారి జగదీశ్వర్ రావు, ఉపాధ్యక్షులు బాలరాజ్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విషపురుగు పాముకాటుతో మూడు దుక్కిటెద్దులు మృతి



**ఆళ్లపల్లి ఫిబ్రవరి 26 నినాదం న్యూస్:**
ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కరకపల్లి నాగేశ్వరరావు అనే దళిత రైతుకు చెందిన మూడు పశువులు ఉండగా23 శుక్రవారం తెల్లవారుజామున ఒక గిత్త దుక్కి టెద్దు విషపురుగు కాటుతో మృతి చెందగా రెండు రోజుల వ్యవధిలోనే సోమవారం తెల్లవారుజామున రెండు దుక్కి టెద్దులు పాము కాట్లతో మృతి చెందాయని రైతులు బాధితులు తెలిపారు మృతి చెందిన పశువులను పశు వైద్య సిబ్బంది రోల్లకంటి రమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామయ్య, పంచనామ నిర్వహించారు రైతు సంఘం అధ్యక్షులు కుంట వీరభద్రం, ఎస్ కే బాబాలతోపాటుగా పలువురు రైతులు పరామర్శించి రైతు సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని రైతుకు చెందిన లక్ష 30 వేల రూపాయల విలువ గల పశువులకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు

## విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశం



**అల్వాల్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
వేసవికాలంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ఆదివారం సికింద్రాబాద్ విద్యుత్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ఫ్యూజ్ ఆఫ్ కోత, సిబిడి మరియు ఆపరేషన్ సిబ్బందితో ఎస్వీ రవికుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లో వచ్చే అంతరాయం సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు, ఒకవేళ విద్యుత్ సరఫరా నిలిచిన ఫిర్యాదులు అందిన వెంటనే తిరిగి సరఫరా అందజేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. విద్యుత్ కొరత లేదని ఎంత విద్యుత్ వినియోగం వచ్చిన తట్టుకునేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాల వచ్చే సమస్యలకు క్రింది ఫోను నంబర్లకు ఫిర్యాదు చేయాలని డి సుచేందర్ నాథ్ తెలియజేశారు. సికింద్రాబాద్ డి ఈ సుచేందర్ నాథ్ - 7901093574,సికింద్రాబాద్ సిబిడి ఎడిఇ రామానుజ చార్యులు - 7097878986, ఏఈ ఆర్ పి నిలయం భరత్ - 9440812904, ఏ ఈ అల్వాల్ వంశీధర్ రెడ్డి - 8985560725, ఏ ఈ బొల్లారం నరేష్ రెడ్డి - 9440812906, నంబర్లకు ఫిర్యాదులు చేయాలని వెల్లడించారు.

# ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కుల ఆక్రమణపై ప్రజావాణిలో ఫిర్యాదు

**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూము లు, చెరువులు, పార్కుల ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల పేర్కొన్న వివరాల ప్రకారం (సర్వేనెంబర్ 166/23,149, 134,191,186,354,418,319,165,233/13,15, 331, చింతలకుంట, కుడి కుంట, నార్ల కుంట, వి ఎన్ ఆర్ పార్క్) ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, చర్యలు తీసుకోవడం లేదు. తక్షణమే ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని సంబంధిత అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈసదర్భంగా బీజేపీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు చెరువులు పార్కుల్లో యదేచ్ఛగా గత బిఆర్ఎస్ పాలకుల తప్పులు ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సహితం సాగుతున్న కట్టడి చేయాల్సిన మున్సిపల్, రెవెన్యూ ఇరిగేషన్ హెచ్ఎండి అధికారులు వత్తాసు పలకడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఇంకా టిఆర్ఎస్ నాయకులు అవే కొనసాగడం కాంగ్రెస్ పార్టీ అసమర్ధ వైఖరిగా అధికారులు, కబ్జా రాయలు చూస్తున్నారని వాపోయారు. తక్షణమే బౌరంపేట, సర్వేనెంబర్ 166/23,లో బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ సుంకరి రాజు తన తండ్రి ఆంజనేయులు,పి ఎ భరత్ గౌడ్ పేరు మీద సర్వీస్ మెన్ కేటాయించిన ప్రభుత్వ భూమి ఆక్రమణ ఓసి లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని సూచించారు. దాదాపు 30 గుంటలు ప్రభుత్వ భూమి అదనంగా ఆక్రమణపై సర్వే చేసి, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ భర్త గోపాల్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా ఇరిగేషన్ శాఖ ఎన్ఓసి లేకుండానే కన్వెన్షన్ హాల్ నిర్మాణం(కేజిఆర్ కన్వెన్షన్ ) నాలాల అక్రమన, అనుమతులు అవకతలపై విచారణ జరపాలని, బాచుపల్లి పెద్ద చెరువు తూము, నాలా ప్రభుత్వ భూమి(454) ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేస్తున్న ఆకృతి కన్స్ట్రక్షన్ పై హెచ్ఎండి నోటీసులు ఇచ్చిన రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు ఎర్రకుంట చెరువు ఆక్రమణ, అక్రమ అనుమతుల, నిర్మాణానికి సహకరించిన బిఆర్ఎస్ నాయకుల పై విచారణ జరిపి చర్యలు తీసుకొని చెరువులు కాపాడాలని డిమాండ్ చేశారు. మిగతా సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు చెరువులు పార్కులు ఆక్రమణ అక్రమ అనుమతులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజాస్తులు కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ్ రావు, 32 డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పిబి శ్రీనివాస్, ప్రసాద్ రాజు, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ నియామకపత్రాలు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రతిపాదించి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు షఫియుద్దీన్ ఆమోదించి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియమించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులకు కులం హనుమంత రెడ్డి ఫాషియొద్దీన్ నియామక పత్రాలు అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా జెస్సి పాల్, ఏ బ్లాక్ సేవాదళ్ అధ్యక్షులుగా ఫలార్ రెహమాన్, బి బ్లాక్ సేవాదళ్ అధ్యక్షులుగా విజయ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ సేవాదళ్ అధ్యక్షులుగా పి.కిరణ్ కుమార్, దుండిగల్ మున్సిపాలిటీ సేవాదళ్ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి బాగిలి, కొంపల్లి మున్సిపాలిటీ సేవాదళ్ అధ్యక్షులుగా సాయి యాదవ్, గాజులరామారం సేవాదళ్ అధ్యక్షులుగా శ్రీకాంత్, జగద్గిరిగుట్ట సేవాదళ్ అధ్యక్షులుగా రషీద్, చింతల్ సేవాదళ్ అధ్యక్షులుగా సందీప్, సూరారం సేవాదళ్ అధ్యక్షులుగా గురుమూర్తి, సుభాష్ నగర్ సేవాదళ్ అధ్యక్షులుగా గుణశేఖర్, కుత్బుల్లాపూర్ సేవాదళ్ అధ్యక్షులుగా ప్రదీప్ కుమార్, జీడిమెట్ల సేవాదళ్ అధ్యక్షులుగా మహేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్బంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎలక్షన్స్ లో ప్రతి ఒక్కరు తమ శక్తివంచన లేకుండా పని చేసి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## తుర్కపల్లి బొల్లారం రైల్వే గేట్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జికి శంకుస్థాపన





**అల్వాల్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పే విధంగా రైల్వే అండర్ పాస్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు దిశగా సాగుతున్నామని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు. సోమవారం అల్వాల్ మండల పరిధి తుర్కపల్లి బొల్లారం ఎల్ సి 249 వద్ద అమృత్ భారత్ స్టేషన్ పథకంతో రూ 41 వేల కోట్ల రైల్వే ప్రాజెక్ట్ ల బహుమతీ, 554 రైల్వే స్టేషన్ ల పునరాభివృద్ధికి మరియు 1500 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు/ అండర్ పాస్ లను భారత ప్రధాని నరేంద్ర మోదీచే ప్రారంభం జరిగే కార్యక్రమంలో భాగంగా రైల్వే అండర్ బ్రిడ్జి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ట్రాఫిక్ కష్టాలను ఎదుర్కొంటున్న మీకు నేను ఇచ్చిన హామీల్లో భాగంగా తుర్కపల్లి బొల్లారం రైల్వే అండర్ బ్రిడ్జి కొరకు రైల్వే , జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను సమన్వయం చేస్తూ.. అందరిని ఏకతాటి పైకి తెచ్చి ప్రత్యేక చొరవతో మంజూరు చేయించి నేడు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. ముందు ముందు మరిన్ని రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జి, ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులు పాడిన గీతాలునృత్య ప్రదర్శించినలను తిలకించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం బి సి చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, జావహర్ నగర్ కార్పొరేటర్ ముర్గేశ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బి అర్ ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, జీ కే హనుమంత్ రావు, రావుల అంజయ్య, కరమ్ చంద్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, చిన్న యాదవ్, లడ్డు నరేందర్ రెడ్డి, శ్రీధర్, బిజెపి నాయకులు అరుణ్ రాజు, నిమ్మ కృష్ణారెడ్డి, దండుగుల వెంకటేష్, అజయ్, జేపీసీ నాయకులు సురేందర్ రైల్వే అధికారులు సాయి నాథ్, రజనీ, తహేర్ హుస్సేన్, గేట్ మన్ రాజు, స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి





**రాయికోడు ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
బీసీలకు చట్టసభల్లో 50% శాతం రిజర్వేషన్లు కల్పించాలని అప్పుడే న్యాయం జరుగుతుందని అందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పాలుసార్లు కలిసి విన్నవించారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి కామరతి దేవిల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు బాపు మలిశెట్టి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కైకాల సత్యనారాయణ, లతోకలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ 50 శాతం రిజర్వేషన్లపై పార్లమెంటులో ప్రధానికి పలుసార్లు విన్నవించానని సుప్రీంకోర్టులో కేసు కూడా కొనసాగుతుందని గుర్తు చేశారు ఏది ఏమైనప్పటికీ పార్లమెంట్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. గొల్ల కురుమలు విద్యాపరంగా ఉద్యోగ రాజకీయ పరంగా ఎదగాలన్నారు. గొల్ల కురుమల కొరకు ఎన్నో ఉచితంగా హాస్టల్ లో ఏర్పాటు చేయించామని ఈ సంవత్సరంలో మహాత్మ జ్యోతిబాపూలే హాస్టళ్ళ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పిచ్చి 2500 కోట్ల రూపాయలు కేటాయింప జేశామన్నారు. గొల్ల కురుమలు తమ ఆడపిల్లలను ప్రత్యేకంగా తప్పకుండా చదివించాలన్నారు ప్రతి గ్రామంలో గొల్ల కురుమలందరూ సంఘాలు ఏర్పాటు చేసుకొని ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలన్నారు మారుమూలమైన అల్లాపూర్ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున బీరప్ప స్వామి గుడి నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన గావించడం చాలా అభినందనీయం అన్నారు. పలువురు అతిథులు మాట్లాడారు. ఈ సందర్భంగా అల్లాపూర్ గ్రామ గొల్ల కురుమ సంఘం సభ్యులు అతిథులందరికీ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. గొర్రెల మేపకం మేకల పెంపకం దారుల ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కైకాల సత్యనారాయణ బీరప్ప స్వామి గుడి నిర్మాణానికి 25 వేల ఒక వంద 11 రూపాయల విరాళాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సంగీతం హస్నాబాద్ మల్లేష్ ఉపాధ్యక్షులు తుకారం మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు కురుమ సంఘం నాయకులు మల్లయ్య, మండల గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు కే పాండు, కురుమ సంఘం నాయకులు ఆర్ తులసిదాస్, ఎన్ అగమయ్య, దండు నాగార్జున అడివయ్యా, తుకారం, పోతుల రాజు, రమేష్, సంగొండ, గుండప్ప, సిద్ధ రాములు, నర్సింలు, బిక్షపతి, ఆర్ బసవరాజ్, పలువురు గ్రామ పెద్దలు పలు గ్రామాల గొల్ల కురుమలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యున్ని సన్మానించిన కురుమ సంఘం అధ్యక్షులు



**రాయికోడు ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను సోమవారం ఆందోల్ నియోజకవర్గం కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్ రాజ్ కుమార్ కుటుంబ సమేతంగా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని అల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా సంగీతం గ్రామంలో రాజు తన ఇంటి వద్దకు ఆర్ కృష్ణయ్యను తోలుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కురుమ సంఘం నాయకులు ప్రధానోపాధ్యాయులు ఆర్ కృష్ణయ్య, సింగీతం మాజీ సర్పంచ్ ఆర్ అంబన్న తదితరులున్నారు.

## నాలాలను స్థలం కబ్జా చేస్తే ఇచ్చేది లేదు

### -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 133 డివిజన్ పరిధి భూదేవి నగర్, లక్ష్మీనారాయణ కాలనీలో గత 20 సంవత్సరాలుగా ఉన్న ఓపెన్ నాలను, నాలా సమీప నివాసి నాలాను ఆక్రమణ చేసి పూడ్చి వేస్తున్నారని తెలుసుకుని అధికారులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి సంఘటన స్థలాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ కార్తిక్, ఏ ఈ అరుణ్, వర్క్ ఇనస్పెక్టర్ వెంకట్ రావు, బి అర్ ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, లక్ష్మి నారాయణ, సాయి దత్త కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ముందడుగు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ తప్పకుండా నెరవేరుస్తుందని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టంపెల్లి అయిలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీలలో మరో రెండు గ్యారెంటీలు మహాలక్ష్మి పథకం ద్వారా 500 గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా పేద వారికి అండగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు నిజమైన ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ప్రజల వద్దకే నిజమైన పాలన అందించే దిశగా అడుగులు పడ్డాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రెండు పథకాలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్, చేయూత కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల బీమా ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ మరో రెండు గ్యారెంటీలు మహాలక్ష్మి పథకం కింద 500 వందలకు గ్యాస్ సిలిండర్ గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, పార్టీలకు అతీతంగా అర్హులకు ఈ పథకాలు అందుతాయన్నారు.


## కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ పండరి



**రాయికోడు ఫిబ్రవరి 25( నినాదం న్యూస్ ):**
మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ పండరి సోమవారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయవాది జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పండరి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ కాంగ్రెస్ నాయకులు అశోక్, మహంకాళి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూలి పని కోసం వెళ్లి వ్యక్తి అదృశ్యం

**జవహర్ నగర్ , ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్) :**



కూలి పనులు చేసుకునే వ్యక్తి పని కోసం బయటకు వె ళ్ళి అదృశ్యమైన . ఈ సంఘ టన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... కాప్రా లోని లేబర్ కాలనీ ప్రాంతంలో షేక్ రాయల్ పశ్చిమ బెంగాల్ నుండి వలస వచ్చి కుటుం బంతో నివాసం ఉంటున్నాడు. అతని వద్దకు పశ్చిమబెంగాల్ కు చెందిన పిజూస్ కాంతి 44, సం, పని కోసం అని ఈనెల 22 న,వచ్చాడని పని కోసం అని 24 తారీకు సాయంత్రం 6:30 కు ఇంటిలో ఎవరు చెప్పకుండా బయటకు వెళ్లాడని ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని అతనికి మద్యం సేవించే అలవాటు ఉందని తెలిపారు. దీంతో పిజూష్ కాంతి ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్దవెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు షేక్ రాయల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు అభినందనీయం

### -ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**జమ్మికుంట, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు అభినందనీయమని పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ వారికి అండగా నిలుస్తున్న ఆధిత్య హాస్పిటల్ యజమాన్యాన్ని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఆదిత్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా దయాబెటిక్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ క్యాంపులో 140 మంది రోగులు పరీక్షలు చేయించుకోగా వారికి ఉన్న అనారోగ్య సమస్యలను గుర్తించి వీరికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి సీనియర్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్(జనరల్ మెడిసిన్) చే దయాబెటిక్ పేషెంట్లకు సలహాలు సూచనలు చెప్పి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ ఎల్క దేవేందర్ రెడ్డి గారు సిబ్బంది పిఆర్వోలుబి పాల్గొని ఈ మెగా క్యాంపును విజయవంతం చేశారు.

## గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో గడ్డివాము దగ్ధం

### -పశువులకు మేత కరువైంది



**డోర్నకల్ ఫిబ్రవరి 26(నినాదం న్యూస్ ):**
గుర్తు తెలియని దుండగులు నిప్పంటించటంతో గడ్డివాము దగ్ధమైన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బావోజీగూడెం గ్రామపంచాయతీ, బోజ్యతండాలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.బాధితుడు తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం..బోజ్యతండాకు చెందిన గుగులోత్ బోజ్య వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఈ క్రమంలోనే తన పశువుల కోసం కొట్టం వద్ద గడ్డి మోపు చేసి పెట్టాడు.కాగా కొంతమంది గుర్తు తెలియని దుండగులు గడ్డివాముకి నిప్పుపెట్టడంతో గడ్డివాము పూర్తిగా కాలిపోయింది.సమాచారం వెంటనే అగ్నిమాపక శాఖకు అందించడంతో వచ్చి మంటలార్పారు.అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది.ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

## విద్యావంతులకే అవకాశం కల్పించండి

### -మానుకోట వ్యవసాయ కమిటీ చైర్మన్ రేసులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేష్ నాయక్

**డోర్నకల్ ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):**
సిరోలు మండలం హట్యాతండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాలోతు నాగేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహించి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి తన వంతు సహాయ సహకారాలు అందించిన నాగేష్ నాయక్ఒకప్పటి ఉమ్మడి కురవి మండలంలోని ఉప్పరిగూడెం గ్రామపంచాయతీ కి చెందిన నాగేష్ నాయక్ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ కొరకు అనేక పోరాటాలు చేసియున్నారు.డోర్నకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్,స్టేట్ ఫైనాన్స్ మెంబర్ మాలోతు నెహ్రూ నాయక్ ఆశీస్సులు నాగేష్ నాయక్ కు మెండుగా ఉన్నాయి.మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో అందరికంటే ముందు వరుసలో ఉన్న మాలోతు నాగేష్ నాయక్ కు అవకాశం కల్పించాలని విద్యావంతులు,గ్రామ ప్రజలు కోరారు.యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పిస్తే,అభివృద్ధి అనేది జరుగుతుందని విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్త నుండి పని చేసిన అనుభవం ఉన్న నాయకుడు, విద్యావంతుడు,రైతు బిడ్డ రైతులు పడే కష్టాలు స్వయంగా అనుభవించిన నాగేష్ నాయక్ కు అవకాశం మార్కెట్ కమిటీ చైర్మన్ కల్పిస్తే రైతులకు మేలు చేస్తాడని ఆ మండల రైతులు, విద్యావంతులు,రాజకీయ అనుభవజ్ఞులు కోరుకుంటున్నారు.

## 28న ఆత్మకూరులో ధర్నా

### -బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా పిలుపు



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
అకారణంగా బి ఆర్ ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి, దర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం హనుమకొండలో వారి నివాసం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్ల దర్శనం కోసం నేను కుటుంబ సమేతంగా వెళ్ళినప్పుడు కార్యకర్తలు జై తెలంగాణ నినాదాలు చేశారని తప్పుడు కేసులు బనాయించి, ఆదివారం తెల్లవారుజామున ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులను కిడ్నాప్ చేసి, తీసుకొని వెళ్ళి విచక్షణారహితంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించి చితకబాదిన కేసులో వరంగల్ పోలీస్ కమిషనర్ సమగ్ర దర్యాప్తు కోసం ఆదేశించడం జరిగినది. పూర్తి నివేదిక అందిన వెంటనే బి ఆర్ ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి,థర్డ్ డిగ్రీ ఉపయోగించి హింసించిన, పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,రేపటి వరకు సమయం ఇవ్వాలని సిపి కోరడం జరిగినదని, వరంగల్ సిపి పై ఉన్న నమ్మకంతో రేపటి వరకు వేచి చూస్తామని తెలిపారు. ఒకవేళ సంబంధిత పోలీస్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోని యెడల బి ఆర్ ఎస్ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న ఆత్మకూరు మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు,జెడ్పీ చైర్మన్లు, నియోజకవర్గంలోని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు, సంగెం జడ్పీటిసి గూడ సుదర్శన్ రెడ్డి, దామెర వైస్ ఎంపిపి ఎండి జాకీర్ అలీ, నాయకులు గోల్కొండ శ్రీనివాస్, కన్నెబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# "గ్రీవెన్స్ డే"లో అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ఖమ్మం ఫిబ్రవరి,26: "గ్రీవెన్స్ డే"లో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి సత్వర చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సత్వర పరిష్కారం కలిగిన దరఖాస్తులు కల్లూరు మండలం ఖాన్‌ఖాన్‌పేటకు చెందిన తుమ్మల గంగాధరరావు తనకు గల వ్యవసాయ భూములు ఎ.3.13 కుంటలు, నిషేదిత భూములుగా ఉన్న వాటిని తొలగింపుకు సమర్పించిన దరఖాస్తును, తుమ్మల ఝా న్సీకుమారికి సంబంధించిన 38 కుంటల వ్యవసాయ భూమిని నిషేదిత జాబితా నుండి తొలగించాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును, కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగు గ్రామంకు చెందిన పి.గోవిందరావు తనకు గల 18 కుంటల వ్యవసాయ భూమి మిస్సింగ్ జాబితాలో గలదని సమర్పించిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి వెంటనే పరిష్కారం చూపారు. ఖమ్మం నగరం 59వ డివిజన్‌కు దానవాయిగూడెంకు చెందిన వెన్ను సుమతి తాము దానవాయిగూడెం కాలనీ ఇం.నెం.12-3-158/1760/40 నందు నివాసం ఉంటున్నామని తమకు జి.ఓ 58 క్రింద క్రమబద్ధీకరించి, ఇంటి పట్టా మంజూరు చేయబడలేదని, దాని కారణంగా విద్యుత్



మీటరు కూడా ఇవ్వడంలేదని ఇంటిపట్టా, విద్యుత్ మీటరు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ మండల తహశీల్దారును ఆదేశించారు. తల్లాడ మండలం కేశవాపురం గ్రామ స్తులు తమ గ్రామంలో ఎస్సీ మాదిగ కులముకు చెందిన మాగంటి కమల భర్త ఆదాము కడు బీదవారని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారు తల్లాడను ఆదేశించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రా మంకు చెందిన మండెపూడి బాబు, మండెపూడి సుధాకర్, అన్నదమ్ములు తమకు పాతర్లపాడు రెవెన్యూ సర్వేనెం.183/అ1లో య.3%--%20 కుంటల భూమి తమ తండ్రిగారి నుండి వారసత్వంగా వచ్చినదని, అట్టి భూమి ధరణిలో 0.50 గుంటల భూమి మాత్రమే నమోదు కావడం జరిగినదని, అట్టి భూమిని సర్వేచేసి, తమ భూమికి పట్టాదారు పాస్ బుక్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారును ఆదేశించారు. కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంకు చెందిన పెద్ది కేశవరావు తనకు గట్టుసింగారం రెవెన్యూ నందు సర్వేనెం.332/4 లో ఎ 1.500 కుంటల భూమి రికార్డులో ప్రోహిబ్యెటెడ్ ల్యాండ్‌గా నమోదు కావడం జరిగినదని, అట్టి నిషేధిత జాబితా నుండి తొలగించ గలరని సమర్పించిన దరఖాస్తును దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారును ఆదేశించారు. కొణిజర్ల మండలం రాజ్యాతండాకు చెందిన తెజావత్ శోభన్ బాబు, తేజావత్ నాగరాజు తన తండ్రి గారి వద్ద నుండి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు రెవెన్యూలో సర్వేనెం.160అ/2లో ఎ.1%--%26 గుంటలు భూమి వచ్చినదని అట్టి భూమిని తమ పేరున వారసత్వ రిజిస్ట్రేన్ చేయాల్సిందిగా కోరగా ఇబ్బందులకు గురి చేయడం జరిగినదని ఇట్టి భూమిని తమపేరున రిజిస్ట్రేషన్ చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మ అర్బన్ తహశీల్దారును ఆదేశించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంకు చెందిన యడవల్లి నరేష్‌కుమార్ తనకు తన తండ్రి నుండి వారసత్వంగా మండలపాడు రెవెన్యూ నందు సర్వేనెం.244 నందు ఎ1%--%10 కుంటలు భూమి వచ్చినదని అందులో 0.34 కుంటలు విక్రయించగా మిగిలిన 0.16 కుంటలు ఉండగా 0.14 కుంటలు మాతమ్రే ఇచ్చియున్నారని సర్వే చేయించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం పెనుబల్లి తహశీల్దారను ఆదేశించారు. "గ్రీవెన్స్ డే"లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సిగ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సభ

**ఆళ్లపల్లి ఫిబ్రవరి 26 నినాదం న్యూస్:**
మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి వీడ్కోలు సభ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు హాజరైనారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, జోగా రాంబాబు మాట్లాడుతూ... తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత ఆరో సంవత్సరంలో పాఠశాలకు వచ్చి గురువుల దగ్గర మన యొక్క విజ్ఞాన కవటాలు నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులకు ఎంతొ చక్కగా విజ్ఞాన కవటాలు నేర్పుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్య బోధన అందిస్తున్నారని చదువు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలతో పాస్ కావాలని మీ పాఠశాలకు మీ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని కోరారు పది తరగతిల విద్యార్థులకు వీడుకోలు అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ పదవ తరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదవాలంటు చక్కగా పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు అనంతరం టిపిటిఎఫ్



ఉపాధ్యక్షుడు జోగా రాంబాబు 10 తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పెన్నులు అందజేస్తామని తెలిపారు పాఠశాల ఉపాధ్యాయులు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొమరం రాంబాబు, కిషన్, సోమేశ్, ఏలుపులరాంబాబు, బాలకృష్ణ, వసంతరావు, వెంకన్న, జోగయ్య, ఎర్రయ్య, ముని కుమార్, పిటి వార్డెన్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## దళితులను అరెస్టు చేయడం హేయమైన చర్య

### -దళితులను అరెస్టు చేయడమే ప్రజాపాలన
### -వెంటనే రెండో విడత దళిత బంధు అమలు చేయాలి
### -దళిత బందు ఇవ్వకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు
### -హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్ ):**
హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసిన దళిత బంధు రెండో విడత కోసం కలెక్టరేట్లో ప్రజావాణిలో అభ్యర్థన పెట్టుకునేందుకు వెళ్లిన దళితులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయడం హేయ నియమైన చర్య అని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. దళిత బంధు కోసం కలెక్టరేట్ కు వెళ్లిన దళితులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వారిని ఉద్దేశించి మాట్లాడారు. దళిత బంధు రెండో విడత 2800 మందికి ఐదు లక్షలు రావాల్సి ఉందని, వెంటనే దళితులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం హుజురాబాద్ నియోజకవర్గం లోని అర్హులైన దళితుల అందరి అకౌంట్లో 10 లక్షలు జమ చేశారని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫ్రీజ్ చేసిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన దళిత బంధు డబ్బులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆపుతుందో చెప్పాలన్నారు. రెండో విడత కోసం వెళ్లిన దళితులను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ నిరసనగా నల్ల చొక్కా ధరించానని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీలో కూడా దళిత బంధు గురించి ప్రస్తావించానని, అయినప్పటికీ దళితులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. పేద దళితుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు రాజకీయం చేస్తుందో చెప్పాలన్నారు. కరీంనగర్ జిల్లాలో పెద్ద మంత్రిని చెప్పుకునే వ్యక్తి దళితులను అరెస్టు ఎందుకు చేయించారని, ఇదేనా ప్రజా పాలన అంటే అని ఆయన ప్రశ్నించారు. రెండవ విడత దళిత బంధు వెంటనే విడుదల చేయాలని లేనియెడల హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులందర్నీ ఏకం చేసి తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేస్తానని హెచ్చరించారు.

## మహాశివరాత్రి వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**పెనుబల్లి ఫిబ్రవరి 26( నినాదం న్యూస్) :**
మహాశివరాత్రిని పురస్కరించుకొని నీలాద్రీశ్వర ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లును పూర్తి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజ్ఞప్తి చేశారు. మహాశివరాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవ పోస్టర్లను ఆవిష్కరణ కార్యక్రమానికి డాక్టర్ మట్టా దయానంద్ హాజరై వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆలయ మర్యాదలతో వేదమంత్రాలతో ఆలయ ఈవో రమణ ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాడుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నీలాద్రి ఆలయానికి స్వామి వారి దర్శనం భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. కోనేరులో ఎప్పటికప్పుడు నీటిని మార్చుతూ ఊరికి నీరు చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దేవాదాయ శాఖను విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ ఘటనలు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసుశాఖ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి రూరల్ సీఐ ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ... మహాశివరాత్రి రోజు స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రజలు సహకరించి జయప్రదం చేసేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ ఆవరణంలోని కోతులకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో చీకటి చిన్న నరసింహారావు, ఎస్సై



కే వెంకటేష్, ఈవో రమణ, చీకటి రామారావు, మోరంపూడి బాబురావు, అలుగోజు చిన్నస్వామి, సూర్యదేవర రవికుమార్, షేక్ కరిముల్లా, గూడూరు మాధవరెడ్డి, మాలోతు రాధాకృష్ణ, ఈడ కమలాకర్ రావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, బెల్లంకొండ వెంకటయ్య, రాజబోయిన కోటేశ్వరావు, గోగినేని రమేష్, వంగా నిరంజన్ గౌడ్, వసుమర్తి విశ్వనాద్, కావిటి శ్రీను, కొప్పుల వెంకటేశ్వరరావు, కర్రి కమలాకర్, చిలుకు బత్తుల చెన్నారావు, గోదా చెన్నారావు, వేముల కృష్ణయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు దశాబ్దాలుగా ఆలయాలు నిర్మిస్తున్న

**జగిత్యాల, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):** దైవ భక్తి మాటల్లో కాదు.. చేతల్లో చూపించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి విజయ సంకల్ప యాత్ర లో భాగంగా జగిత్యాల లో వారి ప్రసంగం రెచ్చగొట్టే విధంగా, రెచ్చి పోయి ప్రసంగించడం అభివృద్ధి అనుకుంటున్నారు. సమాజంలోని నిరుపేద వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు చేపట్టి విజయ సంకల్ప యాత్ర చేపట్టాలన్నారు. దేశ భక్తులు..దేశ ద్రోహుల మధ్య జరుగుతుందని.. అంటు రెచ్చగొట్టే ప్రసంగం చేయడం కాదని. కాంగ్రెస్ చరిత్ర తెలుసుకోవాలన్నారు. పాకిస్థాన్ తో కాంగ్రెస్ యుద్ధం చేసినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న బిజెపి నాయకులు ఎక్కడ ఉన్నారని అన్నారు. పాకిస్థాన్ పై విజయ పతాకం ఎగుర వేసిన ఘనత కాంగ్రెస్ దన్నారు. చరిత్ర పుటలు తిరిగి వేస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు.దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణ లు అర్పించిన త్యాగమూర్తి ఇందిరా గాంధీ అని కొనియాడారు. అటల్ బిహారీ వాజపేయి ఇందిరా గాంధీ ని అపర కాళీమాత అని కొనియాడారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గుర్తు చేశారు. రాముడి పేరు చెప్పడం కాదు రాముడి ఆలోచనకు అనుగుణంగా పాలన కొనసాగాలన్నారు. ప్రజా అభిప్రాయం గౌరవించడంలో రాముడు ఆదర్శప్రాయుడు. పితృ వాక్య పరిపాలకుడు. రాముడితో మోడీ కి పోలికనా అని జీవన్ రెడ్డి అన్నారు.విదేశాల్లో మూలుగుతున్న నల్ల ధనం తీసుకువచ్చి 15 లక్షలు నిరుపేదల ఖాతాలో వేస్తామన్నారు. వేశారా చెప్పాలన్నారు. మీ అధికార తాపత్రయం కోసం దేశాన్ని పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజధాని సరిహద్దుల్లో కనీస మద్దతు ధర అమలు చేయాలని ధర్నా చేస్తే స్పందించడం లేదన్నారు.నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రధానం కాదని, అంటున్నారు. మీ అభ్యర్థి పట్ల మీకు ఎందుకు విశ్వాసం లేదన్నారు. నాలుగేళ్లు మరిచి ఎన్నికలు సమీ పిస్తున్నాయని మల్లాపూర్ చక్కర ఫ్యాక్టరీ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని అన్నారు. ముతబడిన ఫ్యాక్టరీలు పునః ప్రారంభించేందుకు ఎం చేశారు చేశారో చెప్పాలని జీవన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఇన్ని రోజులు ఫ్యాక్టరీ ని సందర్శించాలని ఎందుకు ఆలోచన లేదని, ఇప్పుడు చక్కర ఫ్యాక్టరీ సందర్శన చేయడం ఏమిటి అని నిలదీశారు.చక్కర ఫ్యాక్టరీ ప్రారంభించింది కాంగ్రెస్ అని మరిచిపోవద్దన్నారు.

## 3న జిల్లాలో పల్స్‌పోలియో విజయవంతంగా నిర్వహించాలి

**ఖమ్మం ఫిబ్రవరి, 26 నినాదం న్యూస్:** మార్చి 3వ తేదీన జిల్లాలో పల్స్‌పోలీయో కార్యక్రమాన్ని అనుబంధ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సు చిన్నారులకు మార్చి 3వ తేదీ వేయనున్న పల్స్‌పోలీయో ఇమ్యున్కెజేషన్ ఏర్పాట్లపై సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, సంక్షేమ, గ్రామీణాభివృద్ధి అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 92,511 మంది 0%--%5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, మార్చి 3వ తేదీన వీరందరికి పల్స్‌పోలీయో ఇమ్యున్కెజేషన్ కొరకు 4984 మంది సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 30 అర్బన్ ప్రాంతాల్లో 252, రూరల్ ప్రాంతాల్లో 843, ట్రైబల్ ప్రాంతాల్లో 151



మొత్తం 1246 కేంద్రాలు, 70 మొబైల్ పాయింట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటితో పాటు బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్, జనసమూహాలు అధికంగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి పోలీయో చుక్కలు వేయాలని కలెక్టర్ సూచించారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్యూన్కెజేషన్ కార్యక్రమంలో మిగిలిన చిన్నారులకు మరుసటి రోజు ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డా?సుబ్బారావు, డా?సైదులు, డా?ప్రమీల, డాక్టర్ ప్రశాంత్, జిల్లా పరిషత్ సి.ఇ. వినోద్, డి.ఇ.ఓ. సోమశేఖర్ శర్మ, డి.డి. సోషల్ వెల్ఫేర్ సత్యనారాయణ, ఎస్.ఇ. ట్రాన్సకో సురేందర్, బి.సి.వెల్ఫేర్ అధికారి జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి




**కోదాడ టౌన్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ నూతన విద్యా విధానం 2020ను రద్దు చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు పొనుగోటి కోటయ్య అన్నారు. కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో సోమవారం పి డి ఎస్ యు జిల్లా జనరల్ బాడీలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పోల్లేబోయిన కిరణ్ కుమార్ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథిగా కోటయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యా విధానంలోకి మతతత్వాన్ని పెంచి పోషించడం కోసం నూతన జాతీయ విద్యా విధానం 2020ను తీసుకువచ్చి విద్యార్థుల మెదడులో మూఢనమ్మకాలను చొప్పించడానికి ప్రయత్నం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో స్వతంత్ర సమరయోధుల పాఠ్యాంశాలను తీసివేసి మతోన్మాదుల, బ్రిటిష్ తొత్తుల చరిత్రలను తీసుకువచ్చి విద్యార్థులను పేడదోవలోకి పట్టిస్తున్నారని వారన్నారు. విద్యార్థులు శాస్త్రీయ పద్ధతిలో ఆలోచించి సమసమాజ స్థాపన కోసం పనిచేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అసమానతలు అధ్యయనం చేసి శాస్త్రీయ పద్ధతిలో ముందుకు వెళ్లాలని మతతత్వం పెంచి పోషించే అంశాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామ నరసయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబించింది కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులకు సరిపడా బడ్జెట్ కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. విద్యార్థులకు రావాల్సిన పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు, రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్య రంగంలో వస్తున్న మార్పులపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చంద్రావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పిడిఎస్యు జిల్లా నాయకులు సింహాద్రి, భరత్, రహీం, ఉదయ్, వేణు, ప్రవీణ్, నాగరాజు, కామల్ల శ్రీను, వక్కవంతుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అర్జీలపై స్పందించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
ప్రజా అర్జీలపై తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నీటి ఎద్దడి రాకుంట సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. మూడు వారాలపాటు ధరణి పై స్పెషల్ గ్రీవెన్స్ ఏర్పాటు చేసి సమస్యలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీసీఈఓ అప్పారావు, డిఆర్ డి ఓ మధుసూదన్ రాజు, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మాది ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం



**నూతనకల్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
మాది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు ఏది అవసరమో గుర్తించి వాటిని అమలు చేస్తామని కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రజల కోసం కాకుండా పాలకుల కోసమే పని చేసిందని తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ విమర్శించారు. మండల కేంద్రంలోని ఎర్రపాడు గ్రామంలో 10 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులతోకలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎంపీడీవో సునీత, పంచాయితీ కార్యదర్శి సత్యవతి, మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పశువుల అశోక్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తెలిపారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు గ్రీవెన్స్ లో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించి ప్రజలకు సమాధానం త్వరగా తెలుపాలని అన్నారు. ఈ సందర్భంగా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన తాళ్ల సోమలక్ష్మి గ్రామంలోని తనకు చెందిన భూమి సర్వే నెం.110,111,112 గల మిగులు భూమి వేరే ఇతర వ్యక్తులు తమ పేర్లపై నమోదు చేసుకున్నారని రీ సర్వే చేసి తన భూమిని తనకు రిజిస్ట్రేషన్ చేసి పట్టా ఇవ్వాలని కోరారు. తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన డొనుక సౌజన్య, తను వికాలంగురాలినని హైదరాబాద్ మెడికల్ బోర్డు ద్వారా జారీ చేసిన తన అంగవైకల్యానికి సంబంధించిన సర్టిఫికేట్ ఉన్నందున, వికాలాంగులకు ఇచ్చే ఫించను లో నమోదు చేసి తనకు లబ్ధి చేకూర్చాలని కోరారు. ఇరుగు వెంకటేష్, కప్పల సాయికిరణ్ షెడ్యూల్డ్ కులాల హాస్టల్ నందు గత 8 నెలల నుండి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్నా తమకు జీతాలు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని జీతాలు ఇప్పించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వం వారు ఇచ్చిన ఇళ్ళ స్థలాలలో ఇళ్ళ నిర్మాణం చేపడుతుంటే ఇతర వ్యక్తులు అడ్డుకుని ఇళ్ళ నిర్మాణంలో అడ్డు తగులుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన స్థలాలలో నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న వ్యక్తులపై చర్యలు చేపట్టాలని కోరారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో (76) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, సిపిఓ సుబ్బారావు, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన మిషన్ భగీరథ కార్మికురాలుకు డబ్బులు చెల్లించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
నల్లగొండ మిషన్ భగీరదలో పనిచేస్తున్న సింగం పుష్పలత గత 8 నెలల క్రితం చనిపోయిన అనంతరం జివిపిఆర్ కంపెనీ ఇస్తానని చెప్పిన 8 లక్షల రూపాయల్లో కేవలం 6 లక్షలు మాత్రమే చెల్లించారని మిగతా రెండు లక్షల నేటికీ చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని తక్షణమే ఆ డబ్బులు ఇప్పించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు .సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చనిపోయిన సింగం పుష్పలత పిల్లలు కుటుంబ సభ్యులతో కలిసి ఏ వో మోతిలాల్ మెమోరాండం ఇచ్చారు . ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పుష్పలత చనిపోయిన సందర్భంలో జివిపిఆర్ కంపెనీ వాళ్ళు మిషన్ భగీరథ ఎస్ ఈ, డిఈ, ఎమ్మార్వోల సమక్షంలో 8 రూపాయలు పరిహారంగా చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ఎప్పుడు అడిగినా రేపు మాపు అంటూ కాలం వెళ్లబుచ్చుచున్నారని ఆరోపించారు. కంపెనీ యాజమాన్యం మానవత్వం లేకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కేవలం 6 లక్షలు మాత్రమే చెల్లించి మిగతా డబ్బుల విషయంలో డ్రామాలాడుతున్నారని అన్నారు. తక్షణమే మిగతా రెండు లక్షల రూపాయల చెల్లించకపోతే కార్మికులందరూ ఏకమై సమ్మె చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు . ఏవో మోతిలాల్ అక్కడే ఉన్న మిషన్ భగీరథ ఎస్ ఈ తో మాట్లాడి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే డబ్బులు ఇప్పించాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి జానీ ,ఉయ్యాల రవి, సలీమ్,వేముల శేఖర్ కుటుంబ సభ్యులు సింగం లింగయ్య, సాన్విత, సాయి నందన్ ,సింగం వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఆవుల రామారావుపై ఇటీవల పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో కోర్టు స్టే అనంతరం నూతన చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట డిఎస్ఓ పద్మ మొత్తం 12 మంది డైరెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సంఘ సభ్యులందరి ఆమోదంతో శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ సంఘ అభివృద్ధికి తోడ్పడాలని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రర్లు ఇందిరా, పద్మజా, రవికుమార్ వైస్ చైర్మన్ బుడిగంనరేష్,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటిరామారావు, మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, అవుదొడ్డిధన మూర్తి, డైరెక్టర్లు శిరం శెట్టి వెంకటేశ్వర్లు, పార్వతి, కమతంవెంకటయ్య, ప్రభాకర్ రావు, గుజ్జబాబు,గోబ్రా, శెట్టి శ్రీనివాసరావు,చంద్రమౌళి, సీతారామయ్య,రమాదేవి నలజాల శ్రీనివాసరావు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతే శాశ్వతం, పచ్చదనంతోనే మానవ జీవితానికి పరిపూర్ణత

- మంత్రి కొండా సురేఖ




**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
అటవీశాఖ ప్రధాన కార్యాలయం అరణ్య భవన్ వేదికగా అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అరణ్యభవన్ కు వచ్చిన మంత్రికి అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్) ఆర్ ఎం డోబ్రియాల్, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు.సుదీర్ఘంగా కొనసాగిన ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎం సీ పర్గెయిన్, విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూసింగ్ మేరు, అన్ని జిల్లాలకు చెందిన కన్జర్వేటర్లు, అటవీ అధికారులు హాజరయ్యారు. సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తమది ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉండే ప్రభుత్వమని, అధికారులు, సిబ్బంది తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకోవచ్చని అన్నారు. క్షేత్ర స్థాయి అధికారుల చెప్పిన విషయాలను ఓపికగా విన్న మంత్రి తన తండ్రి ప్రభుత్వ ఉద్యోగిగా రోడ్లు, భవనాల శాఖలో పనిచేశారని, ప్రభుత్వ ఉద్యోగుల కష్ట సుఖాలు తనకు తెలుసు అన్నారు.అదే సమయంలో ప్రతీ అధికారి కుటుంబంతో సహా పనిచేసే ప్రదేశంలోనే నివాసం ఉండాలన్నారు.అడవులు రక్షణ అనేది అన్నింటికంటే ముఖ్యమైన విధి అని, రానున్న రోజుల్లో అత్యంత సవాల్ తో కూడిన ఈ బాధ్యతలను అందరూ సమర్థవంతంగా నెరవేర్చాలన్నారు. ఇటీవల కాగజ్ నగర్ లో పులుల మరణం తనను కలిచివేసిందని, రానున్న రోజుల్లో అలాంటి సంఘటనలు జరగకూడదని అన్నారు. అడవుల రక్షణపై కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అటవీ రక్షణ కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా జరగాలని అన్నారు. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటామని చెప్పినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. తెలంగాణ స్థానిక జాతులు చెట్ల విత్తనాలు సేకరించి, మెరుగైన మొక్కలను నర్సరీల్లో పెంచాలన్నారు. చింత, జామ, నేరేడు, రేగు, సీతాఫలం, మునగ లాంటివి పెంచటం వల్ల అటవీ జంతువులు బయటకు రాకుండా ఉంటాయన్నారు. హరితహారం వచ్చే సీజన్ పై జిల్లా సమీక్షా సమావేశాలు జరిపి లక్ష్యాలతో పాటు, అవసరమైన మెటీరియల్ ను సిద్ధం చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో మిగతా పట్టణ ప్రాంతాలతో పాటు ట్రై సిటీస్ గా ఖ్యాతిగాంచిన వరంగల్, హన్మకొండ, ఖాజీపేట మూడు నగరాల్లో పచ్చదనం పెంపు, పార్కుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తాము, అదే సమయంలో చట్ట వ్యతిరేకంగా అడవుల ఆక్రమణ చేపడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అడవుల ఆక్రమణను సహించమని, గుత్తికోయ ప్రభావిత ప్రాంతాల్లో తదుపరి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఇతర శాఖల మద్దతు కూడా తీసుకోవాలని సూచించారు.కొత్తగా అటవీ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బందికి ఆయుధాల విషయం ప్రభుత్వ పరిధిలో ఉందని, చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అడవులకు సంబంధించి కోర్టు వివాదాలను త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీశాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కూడా సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు.స్మగ్లర్లపై కఠిన చర్యల కోసం పీడీ యాక్ట్ పెట్టేందుకు పోలీస్ శాఖ సహకారం తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో బాగా పనిచేసి అధికారులు, సిబ్బందిని మరింతగా ప్రోత్సహించేందుకు, అవార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ ను మంత్రి ఆదేశించారు.వేసవిలో అటవీ అగ్ని ప్రమాదాల నివారణ, జంతువులకు నీటి వసతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పెంపుడు పశువులు అడవుల్లోకి పోకుండా, అటవీ శివారుల్లో పల్లె పశువుల వనాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అన్నారు. అడవుల్లో ప్లాస్టిక్ నియంత్రణ నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, అలాగే మంచి ప్రాంతాలను గుర్తించి ఎకో టూరిజం అభివృద్ధి ద్వారా ప్రజలకు పర్యావరణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి తెలిపారు. ఎకోటూరిజంలో స్థానిక గిరిజనులకు, చెంచులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని అన్నారు.కంపా నిధుల వినియోగం, అడవుల పునరుద్దరణ, హరితనిధి, పోడు భూములకు పట్టాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కుల పురోగతి, ఫారెస్ట్ కాలేజీ, ప్రత్యామ్నాయ అటవీకరణ కోసం కేటాయించిన భూముల నోటిఫికేషన్లు తదితర అంశాలను సమీక్షా సమావేశంలో భాగంగా మంత్రి కొండా సురేఖ చర్చించారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను చిన్నారులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు డీఈవో, ఎంఈఓ ,సిడిపిఓ, సైనికులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ,తాసిల్దార్ ,తదితర పాత్రలు నిర్వహించి పలువురి అభినందనలు అందుకున్నారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేసి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు సుంకోజు పద్మ , హెల్పర్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న కైరళి విద్యార్థులు..



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
అమృత భారత్‌లో భాగంగా ఎన్నికైన మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కైరళి విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని కరస్పాండెంట్ షేక్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అమృత్ భారత్ రైల్వే స్టేషన్లో పునరుద్ధరణ లో భాగంగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఎన్నికయిందని, ఈ కార్యక్రమంలో కైరళి పాఠశాలకు సాంస్కృతిక కార్యక్రమాలు చేయుటకు రైల్వే శాఖ నుండి ఆహ్వానం అందిందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు, డ్రాయింగ్ కాంపిటీషన్, స్పీచ్ ఇవ్వటం జరిగిందని, గెలుపొందిన వారికి ప్రశంసా పత్రం, షీల్డ్ రైల్వే అధికారులు అందజేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నుంచి వందమంది విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైల్డ్ ఫ్లేవర్స్‌ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రం నుంచి తయారు చేసిన ఆర్గానిక్ (సేంద్రియ) తేనెను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. సేంద్రియ ఉత్పత్తులను ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు.రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నది.ఈ సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేసిన తేనెను వైల్డ్ ఫ్లేవర్స్ బ్రాండ్ పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నది.ములుగు ఫారెస్ట్ కాలేజ్ లో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్గీస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ ఎం డోబ్రియల్, ఫారెస్ట్ కాలేజీ డీన్ ప్రియాంక వర్గీస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి



**నూతనకల్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే భవిష్యత్ బంగారంగా ఉంటుందని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పశువుల అశోక్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు తాళ్ళసింగారం ఉన్నత పాఠశాల రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు చల్లాతేజ, గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలని ఉన్నత లక్ష్యం ఎంచుకొని ముందుకెళ్లాలన్నారు. చదువుతోపాటు,క్రీడా పట్ల ఆసక్తిని పెంచుకోవలన్నరు. పదో తరగతిలో పది శాతం ర్యాంకు సాధిస్తే పరితోషకంగా 5000 రూపాయలు ఇవ్వనున్నట్లు గణేష్ ప్రకటించారు. ఈనాటి కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయుడు అశోక్ , ఎంపిటిసి రేణుక, రిటైర్మెంట్ ఎంఈఓ సత్యనారాయణ, నారాయణ, ఆసిరెడ్డి, లింగస్వామి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండా కాలంలో తాగునీటి ఎద్దడీ రాకుండా అధికారులు దృష్టిపెట్టాలి

- ఎంపిపి నూకల సరళ హనుమంతరెడ్డి .



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
ఎండా కాలంలో తాగునీటి ఎద్దడీ రాకుండా అధికారులు దృష్టి పెట్టాలని మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి కోరారు. సోమవారం మండల పరిషత్ హాలులో నూకల సరళ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన వాటర్ గ్రిడ్ అధికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులతో తాగు నీటి సమస్య సమావేశం నిర్వహించి సమీక్షించారు ఎంపీడీఓ యం.శేషగిరి శర్మ, ఆర్డబ్లుఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సంపత్ కుమార్ వేసవి కాలం సంబవించినదున నీటికొరత ఏర్పడకుండా, ఒకవేళ నీటి సమస్య ఏదైనా తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించినారు. ఈ సమావేశంలో కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు, వాటర్ గ్రిడ్ అధికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖలకు సంబంధించిన 50 దరఖాస్తులు అందినట్లు జిల్లా స్థాయి అధికారులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను కోరారు.గ్రీవెన్స్ కార్యక్రమంలో భాంగంగా ప్రజావాణి కి కట్టంగూరు నుండి వచ్చిన అంగవైకల్యం గల ఏర్పుల వెంకన్న అనే వ్యక్తికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి హౌసింగ్ పీడీ రాజకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, డీఈవో బిక్షపతి, స్త్రీ, శిశు, వికలాంగుల వయోవృద్దుల సంక్షేమ శాఖ అధికారి బి. సక్కుబాయి లు కలిసి ట్రై సైకిల్ ను అందజేశారు.

## అమృత్ భారత్ పథకం మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌కు వర్తింపజేయడం హర్షణీయం

- ఎమ్మెల్యే బత్తుల



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ పథకం ద్వారా స్టేషన్ పునరుద్ధరణ పనులను ప్రధాన మంత్రి మోడీ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఎంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కానీ మిర్యాలగూడ రైల్వే స్టేషన్ గత 20 సంవత్సరాల నుంచి ఎలా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉందన్నారు. ప్రతిరోజూ దాదాపు 3 వేల మంది ప్రయాణికులు మిర్యాలగూడ నుంచి రైలు ప్రయాణం చేస్తూ ఉంటారన్నారు. రాత్రి వేళలో వచ్చే ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా ఉందని డబుల్ రోడ్డు వేసి లైటింగ్ ఏర్పాటు చేస్తే వారికి ఇబ్బంది లేకుండా చేయాలన్నారు. అలాగే సీనియర్ సిటిజన్స్ కి 30 శాతం డిస్కౌంట్ ఇస్తామని, అది కూడా ఇంకా అమలు కాలేదన్నారు. అమృత్ భారత్ పథకం ద్వారానైనా మిర్యాలగూడ ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తారని రైల్వే అధికారులను కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్ రావు, రైల్వే అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి స్వర్ణఖడ్గాన్ని బహూకరించిన అర్బన్ ఎమ్మెల్యే

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**



నగరంలోని అయ్యప్ప మందిరంలో జగత్ గురు శంకరచర్య విద్యారణ్య భారతి హంపి పీఠదిపతులచే నిర్వహించిన చండిహెూమంలొ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్వామివారికి స్వర్ణ ఖడ్గం బహుకరించారు. స్వర్ణఖడ్గనికి ధన్ పాల్ తన వంతుగా ఐదు లక్షల రూపాయలు స్వామివారి స్వర్ణ ఖడ్గనికి సమర్పించారు. ఈ కార్యక్రమంలొ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,మేయర్ దండు నీతూ కిరణ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వినర్ లింగం ఆలయ కమిటీ చైర్మన్ భక్తవత్సలం , సురేష్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం జీర్ణించుకోలేక విషం గక్కుతున్నారు

- ఎమ్మెల్సీ, పిసిసి వర్కింగ్ ప్రెసిడేంట్ బోమ్మ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం జీర్ణించుకోలేక టీఆర్ఎస్ నాయకులు విషం గక్కుతున్నారని ఎమ్మెల్సీ, పిసిసి వర్కింగ్ ప్రేసిడేంట్ బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో మహేష్ కుమార్ గౌడ్ విలేఖరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై కేటిఆర్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేటిఆర్ అహంకార దోరణితో వ్యవహరించిన తీరు , తోమ్మిదేళ్ల పాలనతో విసిగేత్తి అపార్టిని ఓడించారని అన్నారు. అనాడు సెక్రేటరియట్ లోకి మంత్రులు, దోపడి దారులకు ప్రవేశం ఉండేదని, జర్నలిస్టు సోధరులకు ఎంట్రి లేదని, కానీ నేడు ప్రజా పాలనలో ప్రగతి భవన్ ను ప్రజా భ వన్ గా( మహత్మ జ్యోతిరావు పూలే) పేరు మీదా ప్రజలందర్ని అక్కడ తమ కష్ట సుఖాలను చెప్పుకునే విలు కల్పించడం జరిగిందన్నారు. తోమ్మిదన్నరేళ్ల కాలంలో మీరు చేసిన దోపిడి, దౌర్జన్యకాండా ముగిసిందని, పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఇచ్చే తీర్పుకోసం సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికలలో రైతు కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారంటే అది ప్రజల గోప్పతనం. ప్రజల విశ్వాసంను వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ప్రజల కోసం నిరంతరం ముఖ్యమంత్రి పాటు పడుతారు. మీలాగా గద్దేలను ఎక్కిన మరుక్షణం నుంచి గద్ధల లాగా దోపిడి చేసే విధానం మాదికాదని, పారధర్యకమైన పాలనను మంచి అశయాలతో అందిస్తాము అన్నారు. ధనిక రాష్ట్రంగా పుట్టిన తెలంగాణ రాష్ట్రాన్ని అతి బీధ రాష్ట్రంగాచేసిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదని, రూ.65 వేల కోట్ల అప్పుల నుంచి 7 లక్షలకు పెంచి రాష్ట్రాన్నిఅదోగతి పాలు చేసి దివాళ తీసే స్థితికి తీసుకువచ్చారన్నారు. ప్రజలు నమ్మి గెలిపించినందుకు కాంగ్రెస్ పార్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నేరేవర్చేందుకు కట్టుబడి ఉందని, సామాన్యుడిని ముఖ్యమంత్రిని చేసిన గోప్పతనం తెలంగాణ ప్రజలది అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో ఒక్క సీటు గెలుస్తామని చెప్పుకోలేని స్థితిలో బిఆర్ఎస్ పార్టి ఉందన్నారు. ఒకవేళ ముందస్తుగా రేవంత్ రెడ్డిని సీయం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే కేసిఆర్, కేటిఆర్ లతో పాటు హరీష్ రావులు కుడా అసెంబ్లి ఎన్నికలలో గెలిచేవారు కాదు అన్నారు. అసెంబ్లి ఎన్నికలలో ఓటమి పాలైన కేటిఆర్‌కు అహంకారం తగ్గలేదు. వంశ పారంపార్య



రాజకీయాల మాధిరిగా రేవంత్ రెడ్డి రాజకీయాలలోకి రాలేదు అన్నారు. రేపు ఉచిత విద్యుత్ రూ.500 కు గ్యాస్ సీలండర్ పథకంను ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. మాట ఇస్తే మాటకు కట్టుబడి వంద రోజుల్లో ఆరు గ్యారంటి లలో కోన్ని అంశాలను అమలు చేస్తామని అన్నారు. మెజార్టి అంశాలను అమలు చేసి తీరుతాం అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలీత, సినియర్ నాయకులు పాల్గోన్నారు.

## బీఎస్పీ పార్టీకి పిల్లుట్ల శ్రీనివాస్ రాజీనామా...

- అనివార్య కారణాల వల్లే రాజీనామా చేశానని ప్రకటన...

**కోదాడ, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
బీఎస్పీ పార్టీకి పిల్లుట్ల శ్రీనివాస్ రాజీనామా చేశారు. సోమవారం పట్టణములోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు ఆయన ప్రకటించారు. బీఎస్పీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ పదవులకు రాజీనామా చేసినట్లుగా తెలిపారు. అనివార్య కారణాల వల్లే తన పదవులకు రాజీనామా చేస్తున్నని తనతో పాటు మరి కొంత మంది సహచర మిత్రులు కూడా పార్టీకి రాజీనామా చేసినట్లుగా పేర్కొన్నారు. రాజీనామా లేఖలను బిఎస్పి పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు పంపించినట్లుగా తెలిపారు. రాజీనామా చేసిన వారిలో జిల్లా ఈసీ మెంబర్ సందీప్ గౌడ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యర్రసాని కృష్ణ,ఉపాధ్యక్షులు మదన్ గౌడ్, పట్టణ కార్యదర్శి షేక్ అజర్ బాబా, కోదాడ మండలం అధ్యక్షులు మేరె యల్లారావు, మోతే మండలం అధ్యక్షులు అండెం గోపి గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల గోపినాథ్, తదితరులు రాజీనామా చేసారు అన్నారు. తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. బీఎస్పీ పార్టీలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో మంచి సంబంధం ఉన్న నేతగా అనతికాలంలోనే శ్రీనివాస్ నియోజకవర్గ వ్యాప్తంగా గుర్తింపు



తెచ్చుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి విశేషమైన కృషి చేశారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొనీ ముందుకు సాగారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి స్థానిక ఎమ్మెల్యేతో డీ అంటే డి అనేక సమస్యలపై పోరాటం చేశారు. దీంతో కేసులు పాలై జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికలలో బీఎస్పీ పార్టీ తరపున కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచారు. అనుకున్నంత ఫలితాలు రాలేదు. గత రెండు నెలలుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్న శ్రీనివాస్ అనూహ్యంగా తన పదవులకు రాజీనామా చేయడంతో, ఇప్పుడు ఆయన చూపు ఏ పార్టీ వైపు ఉంటుందో చూడాలి మరి..

## నినాదం ఎఫెక్ట్‌తో కదిలిన యంత్రాంగం...

- ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జానే కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు...

**కోదాడ, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జానే అనే కథనానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు స్పందించారు. కోదాడ పట్టణంలోని లక్ష్మీపురం కాలనీలో బడుగు బలహీన వర్గాల కోసం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అప్పటి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి (ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మంత్రి) చొరవతో 56 ఎకరాలలో ఇందిరమ్మ ఆదర్శ కాలనీ పేరుతో లేఔట్ చేయించారు. లేఅవుట్ చేయించి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి అర్హులైన కొంతమందికి పట్టాలను అందించారు. ఆర్థికంగా కొంతమేర ఉన్నవారు ఇండ్ల నిర్మాణం చేసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని వారు తమకు కేటాయించిన స్థలాన్ని అలాగే ఉంచారు. దీంతో ఇదే అదునుగా భావించి కొంతమంది కబ్జాలకు తేరలేపారు. అర్హులకు పంచిన తర్వాత మిగిలిన లేఔట్ భూమి, ఇండ్లు కట్టుకోకుండా వదిలేసిన వారి భూములను సైతం కబ్జా చేస్తున్నారు. రాత్రికి రాత్రే ఈ కబ్జాకు



పాల్పడుతూ ఉండటంతో ...."నినాదం పత్రిక ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జానే "అనే శీర్షిక ప్రచురించింది. దీంతో ఈ కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేయవలసిందిగా సంబందిత ఆర్డీవో సూర్యనారాయణకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో ఆదేశాల మేరకు ఎమ్మార్వో సాయి గౌడ్ ఆక్రమణకు పాల్పడిన ఇళ్లను షెడ్లను కూల్చారు. తమది కానీ భూమిలో ఆక్రమంగా నిర్మాణాలు జరిపితే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు హెచ్చరించారు.

## నిజామాబాద్ మార్కెట్ యార్డులో హమాలీ మృతి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముట్టడి

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డులో పని చేస్తున్న హమాలీ ఆకస్మికంగా మృతిచెందడంతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలి, చాట, దడువాయి, గుమస్తాల సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ బందు నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా లైసెన్స్ లు పొందిన కార్మికులు మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం రైతులకు సేవ చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకోవస్తు నిజామాబాద్ మార్కెట్ యార్డ్ ను దేశంలోనే ఉత్తమమైన మార్కెట్ యార్డ్ గా అవార్డు రావడానికి కారణమైనటువంటి మార్కెట్ యార్డు కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పి ఎఫ్,ఈ ఎస్ఐ, సౌకర్యాలను కల్పిస్తూ వారికి రక్షణ కల్పించాలని, కార్మికుల శ్రమ ద్వారా వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న మార్కెట్ యార్డ్ కార్మికుల సంక్షేమం కోసం మాత్రం



నయా పైసా ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటున్నారు. కార్మికులకు ఈ నెల 12 నుండి పెంచాల్సిన రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని చనిపోయిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్యదర్శి రాతపూర్వకంగా చనిపోయిన కార్మికుని ఆదుకుంటామని ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి. నర్సింగరావు, హమాలి యూనియన్ అధ్యక్షులు సాయిలు, కోశాధికారి నరేష్, దడువై యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు అంబదాసు, కిషన్ గౌడ్, రాజు, కార్మికులు పాల్గొన్నారు.

## వినాయక్ నగర్ న్యూ హౌజింగ్ బోర్డు కాలనీ వెల్ఫేర్ కమిటీ కార్యవర్గం ఎన్నిక



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్, న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ వెల్ఫేర్ కమిటీ ఎన్నికల్లో లక్ష్మి నర్సయ్య ఫ్యానల్ విజయం సాధించింది. ప్రధాన కార్యదర్శిగా బాల్ సింగ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఆదివారం సాయత్రం జరిగిన ఎన్నికల్లో కాలనీ ప్రజలు అధ్యక్షుడిగా లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యక్షులుగా కంచెట్టి లక్ష్మణ్, , సంయుక్త కార్యదర్శి గా రేకుల పల్లి కమలాకర్ రెడ్డి, కోశాధికారిగా ఏ. హన్మంత్ రావు లను ఎన్నుకున్నారు. లక్ష్మి నర్సయ్య టీమ్ కు ప్రత్యర్థిగా ఉన్న బండి సాయ్ గౌడ్ ప్యానల్ ఓటమి చెందారు. రెండు టీమ్ లు గత వారం రోజులుగా సాధారణ ఎన్నికలను తలపించే విధంగా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీ ప్రజలు అందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపొందిన అనంతరం కాలనీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మి నర్సయ్య, ఇతర సభ్యులతో ఎన్నికల నిర్వాహకులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ తమ పై నమ్మకంతో మా ప్యానల్ కు ఓటు వేసి గెలిపించిన కాలనీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం పాటు పడతానని అన్నారు.కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తమ నూతన కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం కాలనీలో ర్యాలీ నిర్వహించారు.

## అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వే స్టేషన్లు ప్రారంభం



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం లోని కాజీపేట అయోధ్యపురం, రైల్వే ఎలక్ట్రికల్ షెడ్ సమీపంలో ఏర్పాటు చేసిన అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వే స్టేషన్ ల పునాభివృద్ధి,1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ లు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్, 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, 63వ డివిజన్ విజయశ్రీరజలి, సీనియర్ డిఎంఈ అంకేశ్వరపు స్వరాజ్ కుమార్. అనంతరం డ్రాయింగ్ కాంపిటీషన్లో పాల్గొని విజయం సాధించిన పాఠశాల పిల్లలకు కార్పొరేటర్ల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్లకు ఘనంగా సన్మానం చేసిన రైల్వే అధికారులు.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ మాట్లాడుతూ కాజీపేట ప్రజల 40 ఏళ్ల కల రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ గా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే జీఎం, రైల్వే అధికారులు, ఆర్పిఎఫ్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్స్, రైల్వే రిటైర్డ్ సభ్యులు, పాఠశాల పిల్లలు, రైల్వే కుటుంబ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కమిషనరేట్ పరిధిలో 133 సెక్షన్ అమలు

- రాత్రి 10:30 తర్వాత షాప్‌ల మూసివేత
- ఉల్లంఘించిన వారిపై కేసుల నమోదు
- ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు
- పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగావారే

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
జిల్లాలో పోలీసు కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణే ధ్యేయంగా సెక్షన్ 133ని అమలు చేస్తున్నట్లు నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగావారే ఒక ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో అర్ధరాత్రి వరకు ఎలాంటి సమయపాలన నిర్వహించకుండా అనేక వ్యాపార సాముదాయాలు తెరిచి ఉంటున్నాయి. ఇలా వ్యాపార సాముదాయాలు తెరిచిఉండడం వలన నేరాలు చేసేవ్యక్తులకు అడ్డాలుగా మారు తున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ వ్యాపార సాముదాయాలు నిలువరించడానికి సెక్షన్ 133 (1) (బి), (ఎఫ్) సి.ఆర్. పి.సి అమలులోకి తీసుకురావడం జరుగుతుందని పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ప్రకటించారు. రాత్రి 10:30 గంటలలోపు వ్యాపార సాముదాయాలు మూసివేయాలని, ఇందుకోసం ప్రత్యేకంగా ఎన్ఫోర్స్మెంటు వర్క్ నిర్వహించాలని నిజామాబాద్ పోలీసు కమీషనర్ జిల్లాలోని ఎస్.ఐలకు, సి.ఐ లకు, ఎ.సి.పిలకు అదేశాలు జారీ చేశారు. ఇందు కోసం టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, సీసీఎ ల ఆధ్వర్యంలో నేరాల కట్టడి చేస్తున్నారు. అయితే నిజామాబాద్ క మిషనరేట్ పరిధిలో ప్రధానంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తడానికి రాత్రివేళ అసాంఘిక శక్తులు, నేరస్తుల సంచారామే కారణమని గుర్తించారు. ఇటీవల నిజామాబాద్ నగరంలో తొలిసారి కమిషనర్ ఒంటరిగా పర్యటించి రాత్రివేళ నిషాచార సంచారులను కట్టడి చేశారు. రాత్రివేళ దుకాణాలను తెరిచి ఉంచిన విషయంలో నిజామాబాద్ నగరంలో రెండు కేసులు, బోదన్ డివిజన్ లో రెండు కేసులు నమోదు చేశారు. అందులో ఇద్దరికి జైలు శిక్ష కూడా పడింది.

# భారతదేశ రైల్వే ముఖచిత్రాన్ని మార్చిన బీజేపీ ప్రభుత్వం..

- ఎయిర్‌పోర్టులకు దీటుగా రైల్వే స్టేషన్ల నిర్మాణం...
- నాలుగున్నర కోట్లతో తనుగుల- విలాసాగర్ అండర్ పాస్ నిర్మాణ పనులు....
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
భారతదేశ రైల్వే ముఖచిత్రాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం మార్చిందని, అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ఎయిర్ పోర్ట్ లకు దీటుగా 554 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి జరుగుతుందని,1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ ల నిర్మాణాల కోసం దాదాపు 41 వేల కోట్ల నిధులు కేటాయించారని, జమ్మికుంట మండలంలోని తనగుల -విలాసాగర్ అండర్ పాస్ పనులు నాలుగున్నర కోట్ల తో నిర్మాణం జరగనుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం లో భాగంగా చేపడుతున్న రైల్వే స్టేషన్ల,రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ నిర్మాణ అభివృద్ధి పనులను దేశ ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వర్చువల్ గా ప్రారంభించారు. ప్రధాని మోదీ వర్చువల్‌గా జమ్మికుంట



మండలంలోని తనుగుల, విలాసాగర్ అండర్ పాస్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వం రైల్వే ను ఎంతో ఆధునికరిస్తుందన్నారు. ప్రయాణికుల కోసం బుల్లెట్ రైలు, వందే భారత్ రైళ్లు తీసుకువచ్చిన ఘనత బిజెపి మోడీ ప్రభుత్వం దేనన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్ ను నేడు ఆధునికరించడానికి మోడీ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందన్నారు. భారత్ అమృత్ రైల్వే స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 554 రైల్వే స్టేషన్లను మాడ్రన్ గా తీర్చిదిద్దుతూ, ఆధునికరిస్తున్నారని తెలిపారు. అలాగే రైల్వే రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ నిర్మాణాల కోసం వేలకోట్ల రూపాయలను మోడీ ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. తనగుల - విలాసాగర్ అండర్ పాస్ నిర్మాణం వల్ల రవాణాకు, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అధికారి మనోజ్ కుమార్ గుప్తా,బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,నియోజక వర్గ కన్వినార్ మాడ గౌతమ్ రెడ్డి,మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,ఇళ్ళందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,హుజురాబాద్ మండల అధ్యక్షుడు రాముల కుమార్,ఇళ్ళంద కుంట వైస్ ఎంపీపీ ఆరెల్లి జోష్న- శ్రీనివాస్, గంద్రపల్లి ఎంపీటీసీ తోట కవిత-లక్ష్మణ్,మాజీ సర్పంచ్ రావుల సంపత్,గరుకుంట్ల సాంబయ్య,సింగిల్ విండో వైస్ చైర్మన్ మహ్మద్ షఫీ, స్థానిక బిజెపి నాయకులు పుల్లురి ఈశ్వర్,రాచపల్లి వెంకటేష్,సమిండ్ల విజేందర్,స్థానిక గ్రామాల నాయకులు బల్గురి సమ్మారావు,చిలుమల రామస్వామి,పోల్సాని వెంకట్ రావు,మధారపు లింగారావు,తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఎడ్లబండ్ల పోటీలు



**వెల్గటూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
స్తంభంపల్లి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ఎడ్ల బండ్ల పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిదులు, నాయకులు ప్రారంభించారు. మధ్యాహ్నం ప్రారంభమైన పోటీలు వీక్షకులను అలరించాయి.ఈ పోటీలలో 20 మంది పాల్గొనగా.. మొదటి బహుమతి (పావు తులం బంగారం)బంగుటపు ఆరాధ్య,గొల్లపల్లి గ్రామం, రెండవ బహుమతి (8 తులాల వెండి) మెట్ పల్లి అజయ్ జగదేవ్ పేట గ్రామం,మూడవ బహుమతిని సంయుక్తంగా (నాలుగు తులాల వెండి)సోమిషెట్టి భీమయ్య, సీతారాంపల్లి గ్రామం, నీలం ఆనందిని రాములపల్లి గెలుచుకున్నారు. మొదటి ముగ్గురు విజేతలకు దాతలు హరి వెంకట రమణ,కొడిమ్యాల రాజేందర్,మూడవ బహుమతిని చింతల మహేష్,కొప్పరి కుమార్ లు బహుమతి ప్రదానం చేశారు.

## స్నేహితుడి కుటుంబనికి ఆర్థిక సహాయం చేసిన చిన్ననాటి మిత్రులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామనికి చెందిన అజుమియా (అజ్జు) అనే యువకుడు గతవారం ఆరోగ్యం సరిగా లేక చనిపోగా అతనితో 1995-1996 సంవత్సరం పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులంతా కలిసి సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ఇచ్చి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపి అజ్జు భార్య షరీఫా కుటుంబ సభ్యులకు 20000 (ఇరవై వేల రూపాయలు)ఆర్థిక సహాయాన్ని అందివ్వడం జరిగిందని వారి చిన్ననాటి మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, కర్ర కుమార్ రెడ్డి, తాటిపాముల శ్రీనివాస్, గట్టు వీరస్వామి, పైడిమల్ల శ్రీనివాస్, కూచన పల్లి కుమారస్వామి, పోతుల సురేష్,కుటుంబ సభ్యులు ఎండి మహబూబ్, ఎండి షరీఫ్, ఎండి రిజ్జు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించాలి...

- మాపై ఉన్న కోపంతో రైతులను ఇబ్బంది పెట్టద్దు...
- రైతు కంటనీరు పెడితే రాష్ట్రానికి మంచిది కాదు..
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

**జమ్మికుంట, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
రైతులు యాసంగిలో సాగుచేసిన పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని రైతు కంట నీరు పెడితే రాష్ట్రానికి మంచిది కాదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో హుజురాబాద్ నియోజకవర్గం రైతుల పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని కోరారు. ఇరిగేషన్ మంత్రి మాట్లాడుతూ చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించడం జరుగుతుందని చెప్పారని పేర్కొన్నారు. ఇప్పటివరకు నీరు అందకపోవడం చాలా బాధాకరమని అన్నారు.మీకు మాపై ఉన్న కోపంతో రైతులను ఇబ్బంది పెట్టద్దని కోరారు. పంట పొలాలు ఒక ఎకరం ఎండిపోయిన ప్రభుత్వం బాధ్యత వహించాలి డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించకపోవడం బాధాకరం అని ఆయన అన్నారు. చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందించాలని సంబంధిత మంత్రులకు తెలియజేసిన పట్టించుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైతులు కష్టపడి వ్యవసాయం చేసుకుంటూ జీవన సాగిస్తున్నారనీ



మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ రైతులను ఇబ్బంది పెట్ట వద్దన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం గా కేసీఆర్ ఉన్నప్పుడు రైతులకు నీళ్ల ఇబ్బంది లేదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రైతులు నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్నారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు రైతులకు పంట పొలాలకు నీరు అందించకపోతే స్థానిక కాంగ్రెస్ మంత్రులు స్థానిక నాయకుల పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు.పంట పొలాలకు నీరు అందించకపోతే హుజరాబాద్ నియోజకవర్గంలో ఎలా తిరుగుతారో చూస్తామని అన్నారు. రానున్న రోజుల్లో హుజురాబాద్ ప్రజలంటే ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికైనా హుజురాబాద్ నియోజకవర్గం రైతుల పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భక్తిశ్రద్ధలతో బిజిగిర్ షరీఫ్‌లో షబేబరాత్ వేడుకలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్,హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో ఆదివారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. షాబాన్ మాసంలో మృతి చెందిన తమ పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి యొక్క సమాధుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామే మస్జిద్ లో మత గురువులు మౌలానా నౌమాన్ హష్మీ,మౌలానా యాసీన్, ఖాజా పాషా అల్లాహ్ సందేశాలను, ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యేక నమాజు చదివించినారు. అనంతరం ముస్లిం సోదరులు అందరు కలిసి దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకునీ చాదర్లు సమర్పించారు. ముస్లిం సోదరులు రాత్రంతా జాగరము చేశారు.ఈ వేడుకల్లో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సయ్యద్ సమీర్ ,దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్ మహమూద్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు లతీఫ్ హుస్సేన్,తాజ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**జగిత్యాల, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
ఈ నెల 26 నుంచి మార్చి 1 వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'మేక్ ఎ రైట్ స్టార్ట్ - బికాం ఫైనాన్షియల్లీ స్మార్ట్' అనే అంశంపై నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ బాషా,లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డితో కలిసి కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటీఎం కార్డు, పిన్, ఓటీపీ నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతపై విరివిగా అవగాహన సదస్సులు తప్పకుండా నిర్వహిస్తామని లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, ఎస్బీఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఛీఫ్ మేనేజర్లు గజేందర్, అప్పారావుతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు కోటలో కాషాయ రెపరెపలు

- చిగురుమామిడిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విరుచుకుపడ్డ బండి సంజయ్
- బండి సంజయ్ మలిదశ ప్రజాహిత యాత్రకు అనూహ్య స్పందన

**కరీంనగర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
కమ్యూనిస్టు కోటలో కాషాయ జెండాలు రెపరెపలాడాయి. ఎర్ర జెండాలు, గులాబీ జెండాలు, మూడు రంగాల జెండాలకే మొన్నటి వరకు పరిమితమైన హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజాహిత మలిదశ యాత్ర సందర్భంగా ఇంటింటా కాషాయ జెండాలు వెలిశాయి. ఎక్కడ చూసినా కమలం పువ్వును చూసి మలిదశ ప్రజాహిత యాత్రలో భాగంగా తొలిరోజు కోహెడలో ప్రారంభమైన బండి సంజయ్ యాత్ర ఇందుర్తి, చినముల్కనూరు, చిగురుమామిడి, బొమ్మెనపల్లి వరకు మొత్తం 10 గ్రామాల్లో సాగింది. ఆయా గ్రామాల్లో బండి సంజయ్ పాదయాత్ర చేస్తూ ప్రజలను కలుసుకున్నారు. సంజయ్ వస్తున్నారని తెలిసి రోడ్డుకు ఇరువైపులా వేచి ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ, దుకాణాలు, చిరు వ్యాపారులు, మహిళలు, యువకులు, వృద్దులుసహా చిన్న పిల్లలను సైతం స్వయంగా కలుసుకుని నవ్వుతూ పలకరిస్తూ ముందుకు సాగారు.



సంజయ్ వస్తున్నాడని తెలిసి వివిధ గ్రామాల ప్రజలు ఇళ్ల ముందు వేచి చూసి..ఆయన రాగానే కరచాలనం చేశారు. చిన ముల్కనూరులోకి ప్రవేశించిన బండి సంజయ్ ప్రజాహిత యాత్రకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. మంగళహారతి పడుతూ, కోలాటాలు ఆడుతూ సంజయ్ కు మహిళలు స్వచ్ఛందంగా స్వాగతం పలికారు. యువకులు, చిన్నారుల ఆనందానికి అవధుల్లేవు బండి సంజయ్ మాస్క్ వేసుకుని చిందులేశారు. కాషాయ సైనికులు సంజయ్ వెంట కవాతు చేశారు. ఇక యువ ఓటర్లు సంజయ్ కు సంఘీబావం తెలిపారు. మా మొదటి ఓటు ప్రధాని నరేంద్ర మోడీకి వేస్తాం కరీంనగర్ లో సంజయ్ ను బలపరుస్తాం అంటూ ప్లకార్డుల ప్రదర్శిస్తూ బండి వెంట అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేశారు.

## గుడ్‌న్యూస్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం..

**జమ్మికుంట, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
గుడ్‌న్యూస్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జమ్మికుంట మండలం అధ్యక్షునిగా వడ్లూరి ఏ పప్రా, కార్యదర్శిగా కలకోట స్టీఫెన్ రాజ్, ట్రెజరర్ కలకోట సత్యరాజు లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ముఖ్య సలహాదారునిగా తాల్లపల్లి జాషువా, వైస్ ప్రెసిడెంట్ కె ప్రభాకర్,జాయింట్ సెక్రెటరీ ఎం మోజెస్, కమిటీ సభ్యులు సిహెచ్ రాజు, రవీందర్ పాలు, యెహోషువ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు ఇలాంటి ఆపద వచ్చినా అండగా నూతన కమిటీ ఉంటదని తెలిపారు. ఇటీవల క్రైస్తవులు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలను సమానంగా నాయకులు చూడాలని, భద్రత కల్పించాలని కోరారు.



## నూతన భవనం జర్నలిస్టులందరూ కలిసి వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న భవనాన్ని సంఘాలు అతీతంగా జర్నలిస్టులు అందరూ కలిసి తమ కార్యకలాపాలకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో నూతన భవనంలో తమ యూనియన్ కార్యకలాపాల కోసం ప్రత్యేక గదిని కేటాయించాలంటూ యూనియన్ నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ భవనాన్ని జర్నలిస్టులు అందరూ సమిష్టిగా వాడుకోవాలని ఏ ఒక్కరూ ఆధిపత్యం ప్రదర్శించకుండా అందరూ కలిసికట్టుగా దానిలో కార్యకలాపాలు నిర్వహించుకోవాలని సూచించారు. దీనిపై యూనియన్ నాయకులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.సంజీవరాజు, జిల్లా అధ్యక్షుడు ఎన్.జైపాల్ మాట్లాడుతూ యూనియన్ భవనం అనేది జర్నలిస్టులు అందరి సమిష్టి ఉమ్మడి ఆస్తి అని ఏ ఒక్కరు దానిపై అజమాయిషి, చలాయించే అధికారం లేదని అన్నారు. ఒకవేళ ఒంటెద్దు పోకడలతో ఎవరైనా భవనం పై అజమాయిషి చలాయిస్తే ఆ భవనాన్ని ప్రభుత్వానికి స్వాధీనం చేసుకోమని చెప్పడానికి కూడా తాము వెనకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఎన్నం కిషన్ రెడ్డి, తిరునగరి శ్రీనివాస్, గుర్రం చంద్రశేఖర్, ఎం.రవీందర్ రావు, రేణిగుంట శ్రీనివాస్, ఎ.కాంతారావు, ఆముద లింగారెడ్డి, పొన్నం లావణ్య, జి.శ్రీనివాస్, వేములు కృష్ణ ఇతర జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదు

- నేడు చేవెళ్లలో ఆరు గారంటీల్లో మరో రెండింటికి ముహూర్తం
- హాజరుకానున్న ప్రియాంక గాంధీ
- హుజురాబాద్ నియోజకవర్గ మహిళా సోదరీమణులకు శుభాకాంక్షలు.
- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**జమ్మికుంట, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయం లో ఇచ్చిన వాగ్ధానం మేరకు ఆరు గ్యారంటిల్లో ప్రతీ హామీని నేరవేరుస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లోపే 4 గ్యారంటీలను అమలు పరుస్తున్నామని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హామీ ఇచ్చిన 6 గ్యారంటీలలో మరో రెండింటిని నేటి నుండి ప్రవేశపెడుతున్నామని సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఈ పథకాలను తెలంగాణ ప్రజలు, హుజురాబాద్ నియోజక వర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోపే రెండు స్కీములను అమలు చేసిందని,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు పెంపు చేశామని, గత ప్రభుత్వం మాదిరిగా ఇచ్చిన హామీలను విస్మరించే ప్రభుత్వం కాదని ప్రస్తుతం ప్రజా పరిపాలనలో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. నేడు చేవెళ్ల సభ ద్వారా రెండు గ్యారంటీలను ప్రియాంక గాంధీ చేత ప్రారంభిస్తున్నామని ఇది శుభ పరిణామమని ఆయన తెలిపారు. గతంలో గ్యాస్ బండ గుదిబండగా ఉండేదని సామాన్య ప్రజలకు సమస్యగా ఉన్న సిలిండర్ ధరను కాంగ్రెస్ ప్రభుత్వ 500 లకే ఇస్తున్నామని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం రైతులను దగా చేసిందని,రుణమాఫీ చేస్తామని చేయలేదని తద్వారా రైతులు అవస్థలు పడ్డారని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో రైతులకు రుణమాఫీ గురించి



స్పష్టమైన ప్రకటన తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గారు చేస్తారని,దానితో పాటు రైతుకు పెట్టుబడి సహాయం కింద అందజేసే రైతు భరోస పథకాన్ని కూడా త్వరలో అందజేస్తామని తెలిపారు. ఇది పూర్తిగా రైతు,కార్మిక,కర్షక ప్రభుత్వమని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేస్తామని తెలిపారు.

## ఇవి తింటే! బీపీ, కొలెస్ట్రాల్, షుగర్‌కు చెక్!

# అందానికి అందం!



మన ఆహారంలో కూరగాయలు ఎక్కువగా తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుందివేసవిలో వాటర్ , ఫైబర్ ఎక్కువగా లభించే కూరగాయల్ని ఆహారంలో చేర్చుకోవాలి. మనలో చాలా మందికి కూరలు ఎక్కువగా తినే అలవాటు ఉండదు. అలాగే కూరగాయలు తినడం ఆరోగ్యకరమైన అలవాటు అని తెలిసినా, పెద్దగా పట్టించుకోరు. కార్బోహైడ్రేట్లు లేకుండా, పోషకాలు ఎక్కువగా ఉండే కూరగాయలు రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. కూరగాయలు-ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. కూరగాయల్లో జీర్ణశక్తికి ఉపయోగపడే పీచులు అధికంగా ఉంటాయి. కూరగాయల్లో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. కాబట్టి చాలా జబ్బుల నుంచి మనల్ని కాపాడతాయి. విటమిన్-ఎ, ఇ, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫోలిక్ యాసిడ్ కూరల్లో ఎక్కువగా దొరుకు తాయి. ఇది బరువు తగ్గేందుకు, కొలెస్ట్రాల్ నియంత్రకు దోహదపడుతుంది. బీపీ, డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఆకుకూరలు, కూరగాయలు, దుంపకూరల్లాంటివన్నంటిని మన ఆహారంలో ఎక్కువగా చేర్చుకోవాలి. ముఖ్యంగా ఆకుకూరల్ని వారానికి మూడు సార్లయినా తినడం ఉత్తమం. ఈమధ్య కాలంలో మైక్రో గ్రీన్స్ వాడకం బాగా పెరిగింది. బీర,సొర, దొండ, బెండ, లేత చిక్కుళ్లు, గుమ్మడి కాయ కూరను కూడా తినాలి. క్యాలీఫ్లవర్, బ్రకోలీ లాంటివి మైక్రోవేవ్ ఓవెన్‌లో బేక్ చేసి ఉప్పు, మిరియాల పొడి చల్లుకొని, కాస్త ఎక్కువ పరిమాణంలోనైనా తినొచ్చు. ఇష్టమైన వాళ్లు కూరల్లో ఉల్లి, వెల్లుల్లి కలిపితే గుండెకు మంచిది. కడుపు నిండిన ఫీలింగ్ కూడా కలుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్ : ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించుకోవాలంటే కూరగాయలు ఉత్తమమైన ఆహారం. వీటిల్లో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.రక్తపోటుజి అధిక బీపీతో బాధపడేవారు పోషకాలులభించే కూరగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఎక్కువ పొటాషియం-రిచ్ ఫుడ్స్ తినడం వల్ల అధిక సోడియం బాడీలోకి చేరుతుంది. ఈ నష్టాన్ని తగ్గించుకోవాలంటే బచ్చలికూర వంటి కూరగాయలు పొటాషియం, ఇతర పోషకాలు లభించే కూరగాలు తీసుకోవాలి. వీటిల్లోని ఫైబర్ కూడా గుండెకుచాలామంది. ఫైబర్: 2020-2025 ఆహార మార్గదర్శకాల ప్రకారం, 2,000 క్యాలరీల ఆహారంలో రోజుకు 28 గ్రాముల ఫైబర్ కూడ అందదు. అందుకే తృణధాన్యాలు, పండ్లు, చిక్కుళ్ళు, గింజలు ఎక్కువగా తీసుకోవాలి. చిలగడదుంపలు , బఠానీల్లో ఆపిల్ కంటే ఎక్కువ ఫైబర్ ఉంటుంది. కళ్ళు: రోజంతా కంప్యూటర్స్ ఫోన్ వైపు చూస్తూ ఉంటే కంటి ఆరోగ్యంమీదప్రభావం పడు తుంది. కళ్ళను రక్షించు కోవాలనుకుంటే, ఎక్కువ కూరగాయలు తినడంతోపాటు మధ్య మధ్యలో స్క్రీన్ బ్రేక్‌లు తీసు?కోవడం మంచింది. తులసి, క్యారెట్లు, మొక్కజొన్న, ఎర్ర మిరియాలు, బచ్చలికూర ,బ్రోకలీలో కంటినిరక్షించే కెరోటినాయిడ్లు దొరుకుతాయి. అలాగే లుటీన్ , జియాక్సంతిన్ అనేవి రెండు కెరోటినాయిడ్లు, వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత (%ూవీణ%) ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. చర్మం: చర్మ తేమగా ఉండాలంటే కూరగాయలు ఎక్కువగా తినాలి. టొమాటోల్లోని లైకోపీన్ చర్మాన్ని వడదెబ్బ నుండి రక్షించడంలో సహాయపడుతుంది అవకాడోలు ,నీటి కంటెంట్ ఎక్కువగా ఉండే దోసకాయలు ఆకుకూరలు లాంటివి చర్మంలోని తేమను, మృదుత్వాన్ని కాపాడతాయి. బ్లడ్ షుగర్ కూరగాయలలో కేలరీలు తక్కువ, ఫైబర్ , పోషకాలు ఎక్కువగా ఉంటాయి. పిండి పదార్థం ఎక్కువ గా ఉండే దుంప కూరలుమినహా మిగిలినవి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. అందుకే సహజసిద్ధంగా పండించిన కూరగాలు కేన్సర్ నివారణలో పనికొస్తాయి. బ్రస్సెల్స్ మొలకలు , కాలీఫ్లవర్ వంటి క్రూసిఫెరస్ కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పొటాషియం, ఫోలేట్, విటమిన్ సి , ఫైటోకెమికల్స్, అలాగే సల్ఫోరాఫేన్ (బ్రోకలీలో అత్యధికం)లో ఎక్కువగా ఉంటాయి. మెదడు :మెదడును పదునుగా ఉంచుకోవాలనుకుంటే, ఆహారంలో కూరగాయలను చేర్చుకోవడం సరైన మార్గం. కూరగాయలు, ముఖ్యంగా ఆకుకూరలు, మైండ్ డైట్‌లో కీలకం, అల్జీమర్స్ వ్యాధి, మతిభ్రమణం ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడతాయని పరిశోధకులు తేల్చారు. యాంటీఆక్సిడెంట్లు,ఫోలేట్ మీ మెదడుకు కీలకమైన పోషకాలు.

## రూ.5 వేలకు చిరు ఉద్యోగం, అయిదు సార్లు ఓటమి..కట్ చేస్తే..!



విజయం సాధించాలంటే ఎంత కష్టమైనా భరించాలి. నిబద్ధత, పట్టుదల ఉంటే చాలు ఓటమి ఎన్నిసార్లు వెక్కిరించినా విజయం వచ్చి ఒడిలో వాలుతుంది. కావాల్సిందల్లా సాధించాలనే కసి. కడు పేదరికం నుంచి కూడా ఓర్పు, అభిరుచి ఉంటే విజయం సాధించ వచ్చు. అలాంటి సక్సెస్ స్టోరీని తలుసుకుందాం...రండి..!తమిళనాడులోని కోయంబత్తూర్ పాలక్కాడ్‌కు చెందిన ఆర్ ముత్తులక్ష్మి, ఆర్ చంద్రశేఖర్‌ల ఏకైక కుమార్తె రమ్య. తల్లిదండ్రుల కష్టాలను చూస్తూపెరిగిన రమ్య చదులు రాణించింది. పదవతరగతి ఆ తరువాత పాలిటెక్నిక్ డిప్లమా చేసింది. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ,ఆ తర్వాత ఎంబీఏ చేసింది. ఐఏఎస్ కావాలను కలలు కంది.ఇంతలో తండ్రి అనూహ్య మరణంతో కుటుంబ బాధ్యతను భుజాన వేసుకుంది. బెంగళూరుకు చెందిన ఇన్‌స్ట్రుమెంటేషన్ కంపెనీలో మూడేళ్లపాటు పనిచేసింది. ఉద్యోగం చేస్తూనే ఐఏఎస్ ఆఫీసర్ కలలు కంది. క్రమంగా ఆ కల నెర్వేర్చుకోవాలనే పట్టుదలా పెరిగింది. అలా 2017 లో యూపీఎస్సీ నోటిఫికేషన్ రావడం ఆలస్యం, ఉద్యోగానికి రాజీనామా చేసి చెన్నైకి వెళ్లిపోయింది. కానీ తన ఖర్చులకైనా ఏదో ఒక పని చేసుకోవాలి అందుకే రోజుకు మూడు గంటలు పనిచేసేలా డేటా ఎంట్రీ ఉద్యోగంలో చేరింది. ఆ సమయంలో ఆమె వేతనం ఐదు వేలు మాత్రమే. మిగిలిన సమయాన్ని చదువుకోసం కేటాయించేది. కానీ తొలి పరీక్షలో కనీసం ప్రిలిమ్స్ కూడా పాస్ కాలేక పోయింది. అయినా పట్టువీడలేదు. ఐదు సార్లు ఫలితం దక్కక పోయినా ఏ మాత్రం నిరాశ పడలేదు. అపజయాలే విజయానికి సోపానాలు అన్న మాటను అక్షరాలా నిజం చేస్తూ 2021 లితాల్లో ఏకంగా జాతీయ స్థాయిలో 46వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించారు. తల్లి సహకారం, తోడ్పాటుతోనే ఈ విజయం సాధించానంటూ ఆమో సంతోషంతో ఉప్పొంగిపోయింది. ప్రస్తుతం ఆమె ఐఎఫ్ఎస్ అధికారిణిగా పనిచేస్తున్నారు.

## ఈ లక్షణాలుంటే నోటి క్యాన్సర్ ప్రమాదం... జాగ్రత్త!!



క్యాన్సర్.. సమాజంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్న జబ్బు. ఇటీవల కాలంలో క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ మాత్రమే కాకుండా నోటి క్యాన్సర్ కేసులు కూడా పెరుగుతున్నాయి. క్యాన్సర్ ఏదైనా ప్రారంభ దశలో పసిగట్టగలిగితే దానిని నివారించడం సాధ్యమవుతుందని వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్ ప్రారంభ దశలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని నిపుణులైన వైద్యుల దగ్గరికి వెళ్లి చూపించుకోవడం ద్వారా గుర్తించవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం మనం నోటి క్యాన్సర్ గురించి, నోటి క్యాన్సర్ ప్రారంభ సంకేతాల గురించి తెలుసుకుందాం. నోటి క్యాన్సర్ మొదట నోటి లోపల లేదా పై భాగంలో పుండ్లుగా కనిపిస్తుంది. ఆ తర్వాత నోటి లోపల నాలుకపై తెల్లని మచ్చల రూపంలో పుండ్లుగా కనిపిస్తాయి. అలా నాలుకపై తెల్లని మచ్చల రూపంలో పుండ్లు కనిపించాయంటే నోటి క్యాన్సర్ గా అనుమానించాలి. క్యాన్సర్ కణాలు పెరుగుతున్నాయని చెప్పడానికి ఇది ఒక సంకేతంగా చెబుతారు. నోటి క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించడం కష్టంగా ఉంటుంది. నోటి క్యాన్సర్ కారణంగా నోటి లోపల దంతాలు బాగా వదులైపోతాయి. నోటి లోపల గడ్డలుగా కనిపించడం ప్రారంభిస్తాయి. నోటి క్యాన్సర్ కారణంగా చెవిలో నొప్పి, ఏదైనా తింటున్నప్పుడు మింగడంలో కష్టం కలుగుతుంది. నోటి క్యాన్సర్ ముదిరితే కనీసం తిండి కూడా లేని పరిస్థితి వస్తుంది. నోటి క్యాన్సర్ మొదట దంతాల చుట్టూ చిగుళ్ల వాపు లాగా వస్తుంది. దవడ చుట్టూ పుండ్లు కూడా నోటి క్యాన్సర్ కు కారణం అవుతాయి. నోరు శుభ్రం చేసిన తర్వాత కూడా నోటి క్యాన్సర్ ఉన్నవారికి నోరు దుర్వాసన వస్తుంది. దంతాలలో మార్పులు, దంతాల ఆకస్మిక నష్టం నోటి క్యాన్సర్ కు లక్షణాలు. ఇక నోటి క్యాన్సర్ ఎక్కువగా పొగాకు తీసుకునే వారిలో వచ్చే ప్రమాదం ఉంటుంది. సిగరెట్లు, బీడీలు, ఆల్కహాల్ ఎక్కువగా తాగే వారికి కూడా నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉన్న వ్యక్తులకు కూడా నోటి క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి నోటికి సంబంధించి వచ్చే చిన్న చిన్న సమస్యలను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు అవి అతి ప్రమాదకరమైన నోటి క్యాన్సర్ కు కారణమై చివరకు ప్రాణాలను తీసే ప్రమాదం ఉంది. అందుకే ఆదిలోనే తగిన జాగ్రత్తలు తీసుకుని వైద్యులను సంప్రదిస్తే తీవ్ర ప్రభావం నుండి బయటపడవచ్చు .


## గ్రీన్ టీ మంచిదని తాగేస్తున్నారా? దాని వల్ల ఎదరయ్యే సమస్యలివే..!



ఇటీవల కాలంలో ఆరోగ్య స్పృహ బాగా ఎక్కువయ్యింది. అందులో భాగంగా పాల ఉత్పత్తులకు సంబంధించిన కాఫీ, టీలను దూరంగ ఉంచుతున్నారు. మంచి ఫిట్‌నెస్ కోసం అని గ్రీన్ టీ, లెమన్ టీ వంటి వాటిని తెగ సేవించేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. కాని ఇలా మోతాదుకి మించి గ్రీన్ టీ తాగితే ఆరోగ్యానికి చాలా ప్రమాదని నిపుణులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. అదేంటి గ్రీన్‌టీ చెడు కొలస్ట్రాల్‌ని కరిగించేస్తుంది కదా! మరీ ఇదేంటి అని సందేహిస్తున్నారా?. ఐతే ఇలా ఎందుకన్నారో సవివరంగా తెలుసుకోండి.! ఎదురయ్యే దుష్ఫలితాలు.. గ్రీన్ టీలో ఉండే కెఫిన్ కారణంగా, అధికంగా తాగడం వల్ల శరీరంలో డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉంది. అలాగే దీనిలో టానిన్లు ఎక్కువగా ఉంటాయి, అవి వాంతులు, వికారాన్ని కలిగించవచ్చు. ఫలితంగా కడుపులో మంట, గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఎక్కువగా గ్రీన్ టీ తాగడం వల్ల నిద్ర దినచర్యకు అంతరాయం ఏర్పడి అది నిద్రలేమి, మైగ్రేన్ వంటి సమస్యలకు దారితీయెచ్చు. గ్రీన్ టీ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉంటుంది. గ్రీన్ టీలో ఉండే కెఫిన్ మైగ్రేన్ నొప్పికి కారణమవుతుంది. గ్రీన్ టీని ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బతినే అవకాశాలు కూడా పెరుగుతాయి. మితిమీరిన గ్రీన్ టీ మీ జీర్ణవ్యవస్థను పాడు చేస్తుంది. ఎక్కువగా గ్రీన్ టీ తాగడం వల్ల మీ రక్తపోటు కూడా తగ్గిపోతుంది రోజూ 6 కప్పుల గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం తగ్గిపోతుంది. ఇది కడుపులో ఎసిడిటీ సమస్యను పెంచి కడుపులో మంట, గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు దారితీస్తుంది.

## నినాదం మార్కెట్

## స్వల్ప నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ.. 22,500 మార్క్ దిశగా నిఫ్టీ ప్రయాణం..



నెల చివరి వారంలో దేశీయ స్టాక్ మార్కెట్లు తమ ప్రయాణాన్ని నేడు ఫ్లాట్‌గా ప్రారంభించాయి. ఈ క్రమంలో నిఫ్టీ సూచీ తన కొత్త గరిష్ఠాలను తాకినప్పటికీ.. మరొక రికార్డును త్వరలోనే చేరుకుంటుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉదయం 9.50 గంటల సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 53 పాయింట్ల నష్టంతో కొనసాగుతుండగా.. మరో కీలక సూచీ నిఫ్టీ 13 పాయింట్ల మేర నష్టపోయింది. ఇదే సమయంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ 60 పాయింట్ల లాభంతో ఉండగా.. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 117 పాయింట్లు పెరిగింది. అయితే అమ్మకాల ఒత్తిడి పెరుగుతుండటంతో సూచీలు క్రమంగా మరిన్ని నష్టాల్లోకి జారుకుంటున్నాయి. ఎన్ఎస్ఈలో పవర్ గ్రిడ్, ఎల్ టి, అదానీ ఎంటర్ ప్రైజెస్, బజాజ్ ఆటో, బజాజ్ ఫిన్ సర్వ్, సిప్లా, మహీంద్రా అండ్ మహీంద్రా, యూపీఎల్, అదానీ పోర్ట్స్, ఎస్బీఐ లైఫ్, ఎస్బీఐ, టాటా మోటార్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్, ఐటీసీ, సన్ ఫార్మా, కోల్ ఇండియా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ కంపెనీల షేర్లు లాభాలతో తమ ప్రయాణాన్ని కొనసాగిస్తూ టాప్ గెయినర్లుగా నిలిచాయి. ఇదే క్రమంలో ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, బీపీసీఎల్, ఎల్ టిఐఎమ్, విప్రో, టైటాన్, హెచ్డీఎఫ్సీ లైఫ్, ఇన్ఫోసిస్, ఓఎన్జీసీ, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, ఎయిర్ టెల్, హిందాల్కో, జేఎస్డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, హీరో మోటార్స్, కోటక్ బ్యాంక్ కంపెనీల షేర్లు నష్టాలతో టాప్ లూజర్లుగా ఇంట్రాడేలో తమ ప్రయాణాన్ని ప్రస్తుతం కొనసాగిస్తున్నాయి.

## 108-మెగా పిక్సెల్స్ కెమెరాతో టెక్నో పొవా 6ప్రో 5జీ ఫోన్.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో సోమవారం బార్సిలోనాలో జరుగుతున్న మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ)లో టెక్నో పోవా 6 ప్రో 5జీ ఫోన్ ఆవిష్కరించింది. 12 జీబీ ర్యామ్ తో వస్తున్న ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 6080 ఎస్వోసీ చిప్ సెట్ కలిగి ఉంటుంది. 70వాట్ల చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 108-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా గల ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది. ఇది డోల్బీ ఆట్మోస్ స్పాషియల్ సౌండ్‌కు మద్దతుగా ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా విత్ ఎల్ఈడీ ఫ్లాష్ కలిగి ఉంటుంది. ఈ నెలాఖరులో భారత్‌తోపాటు ఫిలిప్పైన్స్, సౌదీ అరేబియా మార్కెట్లలో టెక్నో పొవా 6 ప్రో 5జీ ఫోన్ ఆవిష్కరిస్తారు. తదుపరి దశలో ఆగ్నేయాసియా, దక్షిణాసియా, మధ్య ప్రాచ్యం, లాటిన్ అమెరికా దేశాల్లో ఆవిష్కరిస్తారు. కామెట్ గ్రీన్, మీటరైట్ గ్రే ఫినిష్ రంగుల్లో లభిస్తుంది. టెక్నో పొవా 5 ప్రో ఫోన్ కొనసాగింపుగా టెక్నో పొవా 6 ప్రో 5జీ ఫోన్ వస్తున్నది. 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.14,999లకు లభిస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ మద్దతుతో 6.78-అంగుళాల ఫుల్ హెచ్డీం అమోలెడ్ డిస్ప్లే కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హెచ్ఐ ఓఎస్ 14 వర్షన్ పై పని చేస్తుందీ టెక్నో పొవా 6 ప్రో 5జీ ఫోన్. సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం ఫ్రంట్‌లో వచ్చే కెమెరా హోల్ పంచ్ కటౌట్ హౌసింగ్ ఉంటుంది. 6ఎన్ఎం మీడియాటెక్ డైమెన్సిటీ 6080 ఎస్వోసీ చిప్ సెట్ కలిగి ఉంటుంది. 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ ఆన్ బోర్డ్ స్టోరేజీ కలిగి ఉంటుంది. గేమింగ్ కోసం ఈ-స్పోర్ట్స్ ప్రో ఆపరేషన్ ఇంజిన్, 4డీ వైబ్రేషన్ సెన్స్ ఉంటుంది. డోల్బీ ఆట్మోస్ స్పాషియల్ సౌండ్ మద్దతుతో వస్తున్న తొలి టెక్నో స్మార్ట్ ఫోన్ టెక్నో పొవా 6 ప్రో 5జీ. రేర్ ప్యానెల్‌పై 210 ఎల్ఈడీస్‌తో డైనమిక్ మినీ ఎల్ఈడీ లైటింగ్ ఉంటుంది. 70 వాట్ల చార్జింగ్, 10వాట్ల రివర్స్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 20 నిమిషాల్లో 50 శాతం, 50 నిమిషాల్లో 100 శాతం చార్జింగ్ అవుతుంది. చార్జింగ్ అయిన తర్వాత గేమింగ్ కోసం 11 గంటలకు పైగా, వీడియో స్ట్రీమింగ్ కోసం 14 గంటలకు పైగా, కాలింగ్ కోసం 31 గంటలకు పైగా బ్యాటరీ లైఫ్ ఉంటుంది.

## టాటా సన్స్ నుంచి మరో ఐపీఓ.. అసలు లక్ష్యమిదేనా..?!

టాటా సన్స్ అనుబంధ సంస్థ టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ (టీపీఈఎం).. పబ్లిక్ ఇష్యూ ద్వారా నిధుల సేకరణ చేపట్టనున్నట్లు తెలుస్తున్నది. ఐపీఓ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ కావడానికి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ ఐపీఓ ద్వారా టాటా మోటార్స్ అనుబంధ సంస్థ -టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ సుమారు రూ.16 వేల కోట్ల వరకూ నిధుల సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఓ ఆంగ్ల దినపత్రిక తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో గానీ, 2025-26లో గానీ ఐపీఓ ద్వారా స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తున్నది.టాటా మోటార్స్ అనుబంధ టీపీఈఎం ప్రస్తుతం దేశీయంగా ఎలక్ట్రిక్ కార్ల విక్రయంలో మొదటి స్థానంలో నిలిచింది. టాటా నెక్సాన్.ఈవీ, టాటా టియాగో.ఈవీ, టాటా పంచ్.ఈవీ తదితర మోడల్ కార్లు తయారు చేస్తున్నది. ఎలక్ట్రిక్ కార్ల విక్రయంలో ప్రస్తుతం టీపీఈఎందే 80 శాతం మార్కెట్ వాటా అని తెలుస్తున్నది. గతేడాది జనవరిలో అమెరికా ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టీపీజీ నుంచి రూ.8,000 కోట్ల నిధులు సమీకరించింది. ప్రస్తుతం 9.5-10 బిలియన్ డాలర్ల విలువ గల టీపీఈఎం.. వచ్చే రెండేండ్లలో రూ.16 వేల కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తున్నది. గతేడాది టాటా టెక్ ఐపీఓ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయింది. అంటే సుమారు రెండు దశాబ్దాల తర్వాత టాటా సన్స్ నుంచి వచ్చిన ఐపీఓ టాటా టెక్ ఐపీఓ. దీనికి ఇన్వెస్టర్లు ఊహించినట్లే భారీగా స్పందన లభించింది. రూ.3042 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో 4.5 కోట్ల షేర్లు సబ్ స్క్రిప్షన్ కు పెడితే 69.4 రెట్లు స్పందించారు. ఒక్కో షేర్ విలువ రూ.1200తో దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయింది.

## గూగుల్ పే సంచలన నిర్ణయం.. డిజిటల్ పేమెంట్స్ వ్యాపారం క్లోజ్..!

పపంచ వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల వైపు సెంట్రల్ బ్యాంకులు దృష్టి సారిస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ తన యూపీఐ చెల్లింపుల వ్యవస్థను విజయవంతంగా అమలు చేయటంతో పాటు ఇతర దేశాలకు సైతం విస్తరింపజేస్తోంది.ఈ క్రమంలో గూగుల్ తన పేమెంట్స్ యాప్ గూగుల్ పేను ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో అందుబాటులో ఉంచిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం గూగుల్ తన పేమెంట్స్ సేవలను అమెరికాలో నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి యాప్‌ను సులభతరం చేయడం ద్వారా వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దీంతో అక్కడి వినియోగదారులకు గూగుల్ వాలెట్‌కి బదిలీ చేయబడతారని కంపెనీ వెల్లడించింది. గూగుల్ పే యాప్ జూన్ 4, 2024 నుంచి అందుబాటులో ఉండదని వినియోగదారులను హెచ్చరించింది. వాస్తవానికి అమెరికాలో గూగుల్ పే వినియోగం కంటే గూగుల్ వాలెట్ వినియోగించే వారి సంఖ్య 5 రెట్లు అధికం. ట్రాన్సిట్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు, స్టేట్ లతో పాటు మరిన్నింటి వంటి ఇతర డిజిటల్ వస్తువులతో పాటు, ట్యాప్, పేమెంట్ కోసం ఉపయోగించే పేమెంట్ కార్డులను స్టోర్‌లలో సురక్షితంగా స్టోర్ చేయడానికి ప్రధాన ప్రదేశంగా కొనసాగుతోంది. అయితే ఈ ప్రభావం భారతదేశంలోని గూగుల్ పే వినియోగదారులపై ఉండబోదని టెక్ దిగ్గజం గూగుల్ స్పష్టం చేసింది. ఆన్‌లైన్ చెక్‌అవుట్, స్టోర్‌లో చెల్లింపుల కోసం గూగుల్ పే సాధారణ ఉపయోగం మారదు. యాప్‌లోని భారతీయ, సింగపూర్ వినియోగదారులకు నిర్దిష్ట అవసరాలను తీర్చడం కొనసాగిస్తున్నందున వారికి ఎటువంటి మార్పులు కనిపించవని పేర్కొంది. అలాగే అమెరికాలోని వినియోగదారులు జూన్ 4, 2024 తర్వాత వెబ్‌సైట్ ద్వారా బ్యాంక్ ఖాతాలకు నిధులను బదిలీ చేసుకోవచ్చని ప్రకటించింది.



# నాణ్యత లోపం..ప్రజలకు శాపం..

- బస్టాండ్‌పై పెచ్చులు కూలి ఓదెలకు చెందిన రమకు తలకు తీవ్రమైన గాయం
- మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
నాణ్యత లోపం ప్రజలకు శాపంగా మారింది,సు ల్తానాబాద్ బస్టాండ్ పై పెచ్చులు కూలి ఓదెల మండల కేంద్రానికి చెందిన సరిత,రామినేని రమ ఇద్దరిలో రమ తలకు తీవ్రమైన గాయం కావడం తో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేర కు సోమవారం సుల్తానాబాద్ బస్టాండులో ఓదె ల మండలానికి చెందిన సరిత,రామినేని రమ ఇద్దరూ కరీంనగర్ తిమ్మాపూర్ గ్రామంలోని హా స్టల్లో తన పిల్లలను వదిలిపెట్టి తిరుగు ప్రయా ణంలో సుల్తానాబాద్ కు వచ్చి ఓదెల బస్సు కొ రకు వేచి చూస్తుండగా ఒకేసారి పై పెచ్చులు రమ తలపై కూలడంతో తలకు దెబ్బ తగలడంతో తీవ్ర రక్తస్రావం జరుగుచుండగా కోమండ్లపల్లి గ్రామానికి చెందిన జాడి శంకర్ రమను ప్రభుత్వ ఆ సుపత్రికి తరలించారు.డ్యూటీ డాక్టర్ ప్రథమ చికిత్సలో



భాగంగా తలకు 4 కుట్లు వేసి,మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి త రలించారు.ఈ సందర్భంగా ప్రయాణికులు మా ట్లాడుతూ బస్టాండ్ కాంట్రాక్టర్ నాణ్యత లోపం తో పైపెచ్చులు కూలయని ప్రజలు ఆరోపిస్తున్నా రు.బస్టాండులో భద్రత కరువైందని,బస్టాండ్ మ రమ్మత్తు లో భాగంగా పైన నాసిరకం పనులు చే సి ప్రమాదం జరగడానికి కారణం అయ్యాడని స దరు కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని ప్రయాణికుల కు భద్రత కల్పించాలని ఆర్టీసీ అధికారులను డి మాండ్ చేశారు.





## మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త దినకర్మకు హాజరైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
సుల్తానాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ము త్యం సునీత భర్త రమేష్ గౌడ్ ఇటీవల గుండెపో టుతో మరణించగా సోమవారం వారి దినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హా జరై రమేష్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించి, మాజీ చైర్ పర్సన్ ముత్యం సునీతను ఓదా ర్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతోపాటు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు,ఓదెల ఎంపీ పీ రేణుకా దేవి,రఘువీర్ సింగ్,మండల కన్వీన ర్ పురం ప్రేమ్ చందర్ రావు,గర్రెపల్లి సింగిల్ విం డో చైర్మన్ జూపల్లి సందీప్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచులతో పాటు బీ ఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పా ల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలోని కాసిపేట మండలం చెందిన పలువురు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆద్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కాసిపేట తహసిల్దార్ బొజ్జన, మండల ప్రజాప్రతినిధులు,అధికారులు,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్‌పాస్ వంతెన ప్రారంభం

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో రైల్వే మంత్రిత్వ శాఖ లెవెల్ క్రాసింగ్ 63కి బదులుగా అండర్ పాస్ వంతెన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతికి అంకితం చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్,కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్,కేంద్ర రైల్వే బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి రావు సాహెబ్ పటేల్ దాన్వే,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ల నేతృత్వంలో విడియో కాన్ఫరెన్స్ పర్యవేక్షణలో బెల్లంపల్లి గడ్డం వినోద్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రధానమంత్రి ఆదేశాల మేరకు అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్‌ల పునాభివృద్ధికి,1500 ఓవర్ బ్రిడ్జిలు,అండర్ పాస్ లు జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు.అనంతరం బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో 5లక్షల రూపాయల ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులతో



సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతారి స్వామి,మాజి జడ్ పి టి సి కారుకూరి రాంచందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రైల్వే అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు,బిజెపి నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం హర్షనీయం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్గా ఐజేయు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నియామకం హర్ష నియమనీ,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. సోమవారం రోజున జిల్లా కేంద్రంలోనీ టియుడబ్ల్యుజే కార్యాలయంలో యూనియన్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సీనియర్ సంపాదకులు,జర్నలిస్ట్ ఉద్యమనేత శ్రీనివాసరెడ్డి నీ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్గా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించడం అభినందనీయం అని ఈ సందర్భంగా అన్నారు.ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు,ఇండ్లు, ఇళ్ల స్థలాలు సమస్యలు పరిష్కరం అవుతాయని ఆశభావం వ్యక్తం చేశారు.జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసకెళతానని తెలిపారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లురి కృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రమేష్, కార్యవర్గ సభ్యుడు వి.శ్రీనివాస్, జర్నలిస్టులు సురేష్ చారి, రాందాస్, సయ్యద్ సోజర్,తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ పరిధిలోని 12,13వార్డుల్లో పలువురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోమవారం చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి త్వరితగతినా జరుగుతుందని అన్నారు.12వ వార్డులో పనస సరిత,13వ వార్డులో నదియ లకు టిపిసిసి ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్‌లు రేణుక, కృష్ణ, రాము నాయక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నంబులాద్రి లక్ష్మినరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు...
- దేవునిపల్లి శ్రీనంభులాద్రి లక్ష్మి నరసింహస్వామీ వారిని దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మె ల్యే..

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
శ్రీ నంబులాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సుల తో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలుసుభిక్షంగా ఉం డాలి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ యరమణారావు స్వామివారిని కోరారు. ఈమే రకు సుల్తానాబాద్ మండలంలోని కొదురుపాక, దేవునిపల్లి (నిమ్మనపల్లి)గ్రామంలో శ్రీనంభులా ద్రి లక్ష్మి నరసింహ స్వామీ జాతర మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సం దర్భంగా అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదిం చారు. ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేకి స్వామీవారీ ప్రతిమనుబ హూకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ నంబులాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజ లు సుఖ సంతోషాలతో



ఉండాలని స్వామిని కో రుకున్నాడు.ఈ కార్యక్రమంలో అంతటి అన్న య్య గౌడ్,మినిపల ప్రకాష్ రావు,చిలుక సతీష్, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, దన్ నాయక్ దామోదర్ రావు,కొదురుపాక మా జీ సర్పంచ్ సాగర్ రావు,ప్రదీప్, ఆంజన్రావు, సం పత్ రావు, రాజేందర్ యాదవ్, శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
సిద్దిపేట మండలం బక్రీ చెప్ ర్యాల గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రేణికుంట్ల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు.ఇలాంటి చర్యలకు పాల్పడిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మా గాంధీ శాంతి మార్గంలో ఈ దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చారని వారిని ఆదర్శంగా తీసుకొని ఎన్నో దేశాలలో చాలామంది నాయకులు వారి హక్కులను సాధించుకున్నారని,ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సాధించుకున్నామని గుర్తు చేశారు.ఈ మధ్యకాలంలో చాలా చోట్ల మహాత్మా గాంధీ,అంబేద్కర్ లాంటి మహ నాయకుల విగ్రహాలను ధ్వంసం చేయడం జరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## బుగ్గ దేవాలయంలో అన్నదానం

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వరి దేవాలయ ఆవరణలో భక్తులకు సోమవారం అన్నదానం నిర్వహించారు.కన్నాల గ్రామానికి చెందిన రాజం, మల్లక్కలు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.పరమశివునికి ఎంతో పవిత్రమైన రోజుగా భావించే సోమవారం ఆలయ ప్రాంగణంలో శివ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో తృప్తిని ఇచ్చిందని దాతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి,ఆలయ కమిటీ సభ్యులు జిల్లపల్లి వెంకటస్వామి,గోపి,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి నరేష్ జ్ఞాపకార్థం అన్నదానం...

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ బస్తీకి చెందిన కొత్తపల్లి నరేష్ జ్ఞాపకార్థం అతని సోదరుడు కొత్తపల్లి శ్యాం,అతని స్నేహితులు జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పట్టణంలోని కాంట ఏరియాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 200మంది నిరుపేదలకు వారు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా శ్యాం మాట్లాడుతు తన సోదరుడి జ్ఞాపకార్థం నిరుపేదలకు ఒక పూట ఆకలి తీర్చడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు..?

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, కగాజ్ నగర్ పట్టణంలోనీ ఎస్పిఎం ,ఓల్డ్ కాలనీలోని ఓ పాడుబడిన క్వార్టర్లో ఆదివారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు,గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారు.తవ్వకాలు జరుపుతున్న సందర్భంగా శబ్దాలు రావడంతో కాలనీ వాసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.కాలనీ వాసులు రావడంతో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుపుతున్న అగంతకులు చీకట్లో అక్కడి నుండి పారిపోయారు. సంఘటన స్థలంలో కుంకుమ, పసుపు,నిమ్మకాయలు,కొబ్బరికాయలు, తవ్వకాలు జరపడానికి అవరమైన పనిముట్లు కనిపించాయి.ఈ సంఘటనతో పట్టణంలో కలకలం రేపింది.జరిగిన సంఘటన పట్ల స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశలించారు.అగంతకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ...



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పత కాలు సాధించారు.ఈ నెల 25వ తేదీ ఆదివారం కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కుంఫు,కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్ష వర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా ఎస్ సృజన్,ఏ విశ్వాస్ కట విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పా ఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిప ల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడు తుందని తమ స్వీయ రక్షణ కు,ఆత్మ రక్షణకు కరాటేఅవసరమన్నారు.

# రైతులపై కాల్పులు అమానుషం

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)**
ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రైతులపై కాల్పులు జరపడం అమానుషం అని జిల్లా సిపిఐ నాయకులు అన్నారు.రైతులపై కాల్పులు జరపడాన్ని నిరసిస్తు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల కలక్టరేట్ ముందు నిరసన తెలియజేసి, అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్ లు మాట్లాడుతు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,రైతాంగానికి వ్యతిరేకంగా తెచ్చిన 3నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు ఢిల్లీ వెళ్తున్న హర్యానా,పంజాబ్,ఇతర రాష్ట్రాల రైతులపై ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో మోడీ ప్రభుత్వం పోలీసులతో రైతులపై అమానుషంగా లాటి చార్జి చేయడం భాష ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.అంతేకాకుండా నిరాయుదులైన రైతులపై కాల్పులు జరపడం సిగ్గుచేటు అని అన్నారు.లాటిఛార్జి చేయడం,బాష్ప వాయువులు ఉపయోగించడం వల్ల ఇప్పటికే ఇద్దరు రైతులు చనిపోయారని వందలాదిమంది క్షతగాత్రులు అయ్యారని వారు అన్నారు.ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న మోడీ రైతులకు గత పోరాటంలో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే 3నల్ల చట్టాలను రద్దు చేసి,రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో ఎస్ కె ఎస్ ఆధ్వర్యంలో రైతులు చేస్తున్న పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొల్లం పూర్ణిమ,జోగుల మల్లయ్య,మిట్టపల్లి శ్రీనివాస్,లింగం రవి,జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా



సమితి,వివిధ మండలాల కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మరో రెండు గ్యారెంటీలు అమలు

- 500లకే గ్యాస్ సీలిండర్, 200 యూనిట్ల విద్యుత్‌కు శ్రీకారం
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**జమ్మికుంట, ఫిబ్రవరి26( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరొక్క రెండు గ్యారెంటీలను అమలు చేయనుందని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు అన్నారు.. ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు నిజమైన ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.ప్రజల వద్దకే నిజమైన ప్రజా పాలన అందించే దిశగా అడుగులు పడ్డాయన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రెండు పథకాలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్ ప్రయాణం, చేయూత కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల బీమా ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నేడు చెవెళ్ల వేదికగా ప్రియాంక గాంధీ చేతుల మీద కాంగ్రెస్ పార్టీ మరో రెండు గ్యారెంటీలు మహలక్ష్మి పథకం కింద 500 వందలకు గ్యాస్ సిలిండర్,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నాము అన్నారు.కాంగ్రెస్ పార్టీకి మాట తప్పేదు లేదని,మడమ తిప్పే అలవాటు లేదన్నారు.పార్టీలకు అతీతంగా అర్హులకు ఈ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ప్రజల ఎవరు కూడా భయాందోళనకు గురికావద్దని ఏమైనా సమస్యలు ఉంటే తెలియాజేయాలని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరానికి కృషి చేస్తామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదు

- నేడు చేవెళ్లలో ఆరు గారంటీల్లో మరో రెండింటికి ముహూర్తం.
- హాజరుకానున్న ప్రియాంక గాంధీ
- హుజురాబాద్ నియోజకవర్గ మహిళా సోదరీమణులకు శుభాకాంక్షలు.
- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్.



**జమ్మికుంట, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయం లో ఇచ్చిన వాగ్ధానం మేరకు ఆరు గ్యారంటిల్లో ప్రతీ హామీని నేరవేరుస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లోపే 4 గ్యారంటీలను అమలు పరుస్తున్నామని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వోడితల ప్రణవ్ అన్నారు. హామీ ఇచ్చిన 6 గ్యారంటీలలో మరో రెండింటిని నేటి నుండి ప్రవేశపెడుతున్నామని సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఈ పథకాలను తెలంగాణ ప్రజలు,హుజురాబాద్ నియోజక వర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోపే రెండు స్కీములను అమలు చేసిందని,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు పెంపు చేశామని,గత ప్రభుత్వం మాదిరిగా ఇచ్చిన హామీలను విస్మరించే ప్రభుత్వం కాదని ప్రస్తుతం ప్రజా పరిపాలనలో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. నేడు చేవెళ్ల సభ ద్వారా రెండు గ్యారంటీలను ప్రియాంక గాంధీ చేత ప్రారంభిస్తున్నామని ఇది శుభ పరిణామమని ఆయన తెలిపారు. గతంలో గ్యాస్ బండ గుదిబండగా ఉండేదని సామాన్య ప్రజలకు సమస్యగా ఉన్న సిలిండర్ ధరను కాంగ్రెస్ ప్రభుత్వ 500 లకే ఇస్తున్నామని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం రైతులను దగా చేసిందని,రుణమాఫీ చేస్తామని చేయలేదని తద్వారా రైతులు అవస్థలు పడ్డారని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో రైతులకు రుణమాఫీ గురించి స్పష్టమైన ప్రకటన తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గారు చేస్తారని,దానితో పాటు రైతుకు పెట్టుబడి సహాయం కింద అందజేసే రైతు భరోస పథకాన్ని కూడా త్వరలో అందజేస్తామని తెలిపారు. ఇది పూర్తిగా రైతు,కార్మిక,కర్షక ప్రభుత్వమని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేస్తామని తెలిపారు.

### రూ.500లకే గ్యాస్, ఉచిత విద్యుత్ పథకాలకు

# నేడు చేవెళ్లలో సీఎం అంకురార్పణ

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పద్మాకర్ రెడ్డి



**కరీంనగర్ , ఫిబ్రవరి 26(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల సబ్బండ వర్గాలకు వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసినటువంటి ఆరు గ్యారంటీలలో భాగంగా ఇదివరకు రెండు గ్యారెంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా బహుమతిగా ఇచ్చిన నేపథ్యంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా చేవెళ్లలో మరో రెండు గ్యారెంటీ పథకాలకు అంకురార్పణ చేయడం సంతోషకరమని, అందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. సోమవారంచొప్పదండి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రతి కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక 200 యూనిట్ల విద్యుత్ తో పాటు..500 రూపాయలకు సిలిండర్ పథకాలను జాతికి అంకితం చేస్తూ సీఎం ప్రారంభిస్తున్నారన్నారు. ఇటీవలే కేటీఆర్ మాట్లాడిన తీరు చూస్తుంటే అధికారం కోల్పోయిన బాధ స్పష్టం గా కనిపిస్తుందన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం గా ముందస్తు ప్రకటిస్తే కాంగ్రెస్ కు 30 సీట్లు వచ్చేవన్న, కేటిఆర్ మాటలను ఖండించారు. ఎన్నికల ముందే సీఎం గా రేవంత్ రెడ్డి ముందే ప్రకటిస్తే ఉంటే కాంగ్రెస్ కు 94సీట్లు వచ్చేవని గుర్తు చేశారు. రేపు రాబోయే ఎన్నికల్లో నీ అయ్యా కొడుకులకు, బావకు దమ్ము ధైర్యం ఉంటే కేసీఆర్ ను కరీంనగర్ నుంచి, కవితను నిజామాబాదులో, నువ్వు మల్కాజ్గిరి లో, నీ బావను మెదక్ లో పోటీ చేయలాని సవాల్ విసిరారు. అప్పుడే రేవంత్ రెడ్డి దమ్ము కల్వకుంట్ల కుటుంబానికి మరోసారి తెలుస్తుందన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనను బొంద పెట్టింది దమ్మున్న రేవంత్ రెడ్డి కాదా అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కనుమరుగు కావడం ఖాయమని నోరు అదుపులో పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే మంచిదని హేతువు పలికారు లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో చొప్పదండి మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, చొప్పదండి పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, చొప్పదండి మహిళా పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప, కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య,నాయకులు గుర్రం రమేష్, దూస అనసూయ కైలాసపతి, ఆదిరెడ్డి, సోమిడి శ్రీనివాస్, శేఖర్,అఖిల్,వేణు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఓదెల తహసీల్దార్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** ఎన్ఎస్ఎస్ ముగింపు శిబి రంలో ఓదెల మం డల తహసీల్దార్ యాకన్న ఓటర్ అవగాహనా ర్యాలీని ప్రారంభించారు.ఈ మేరకు పెద్దపల్లి జి ల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో సోమవా రం గత వారం రోజులుగా శ్రీవాణి డిగ్రీ, పీజీ కళా శాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్స ప్రత్యే క శిబిరం ముగింపు సమావేశం కనగర్తి లోని హై స్కూల్లో లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓదెల తాహాసిల్దార్ యాకన్న హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చెడు అలవా ట్లకు దూరంగా ఉండి చదువుపై మాత్రమే దృష్టి పెట్టి ఉన్నతమైన స్థానానికి ఎదిగితల్లిదండ్రులకు చేయూత నివ్వాల్సిందిగా కోరారు. అనంతరం గ్రామ కార్యదర్శి ముత్యాల సందీప్ స్పెషల్ ఆఫీ సర్ శివరాం మా ట్లాడుతూ విద్యార్థులు అవకా శాలు వచ్చినప్పుడు అంది పుచ్చుకొని ముందు కు నడవ వలసిందిగా పేర్కొన్నారు.ఈ కార్యక్ర మానికి విచ్చేసిన కళాశాల సెక్రటరీ,శ్రీవాణి డిగ్రీ ,పీజీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ కనగర్తి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ద్వారా విద్యార్థులు సమాజం ప ట్ల అవగాహన చేసుకుని ఉత్తమ పౌరులుగా ఎ దగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ స ర్టిఫికెట్లు పంపిణీ చేశారు .ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆ ఫీసర్ శ్రావణ్ అధ్యాపకులు అంబాల కుమార్, సంతోష్,సతీష్, సురేష్,రజిత వాలంటరీలు గ్రా మ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.



## మారిషస్‌లో ఎంజాయ్ చేస్తున్న అనుపమ

టాలీవుడ్‌లో పరిచయం అక్కర్లేని మలయాళ కుట్టి అనుపమ పరమేశ్వరన్.తన కర్లీ హెయిర్‌తో, చబ్బీ లుక్స్‌తో టాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులు, ఫాలోవర్లను సంపాదించుకుంది. కార్తికేయ 2తో బ్లాక్ బస్టర్ హిట్టు ఖాతాలో వేసుకున్న ఈ భామ.. ఇటీవలే ఈగల్ సినిమాలో నటించి మెప్పించింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ సినిమాలు చేస్తుంది. ఇక త్వరలో టిల్లు స్క్వేర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ భామ.. షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి వెకేషన్‌కు చెక్కేసింది. తాజాగా మారిషస్ టూర్‌కు వెళ్లిన వీడియోను అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మారిషస్ అడవుల్లో రోప్ డైవింగ్, సైకిల్ తొక్కడం, కార్ రేస్, బోటింగ్, బీచ్‌లు సెలయేళ్ల వద్ద ఫుల్ గా ఎంజాయ్ చేస్తూ సాహసాలు చేసింది. అంతేకాకుండా అడవిలో ఉన్న జంతువులను పలకరిస్తూ.. ప్రకృతిని ఆస్వాదించింది. తాజాగా ఈ అడ్వెంచర్‌నంతా వీడియో రూపంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. కాగా ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

### 1న విడుదల రాబోతున్న

# మా ఊరి రాజారెడ్డి





నిహాన్, వైష్ణవి కాంబ్లే జంటగా రవి బాసర దర్శకత్వంలో ఆర్ ఎస్ మూవీ మేకర్స్ పై రజిత రవీందర్ , ఎర్ర, సునీత వెంకటరమణ అయిత నిర్మాతలుగా నిర్మిస్తున్న చిత్రం మా ఊరి రాజారెడ్డి. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్ కి మంచి స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. మార్చ్ 1న గ్రాండ్‌గా ఈ సినిమాని ప్రేక్షకులు ముందుకు తీసుకురాబోతున్నారు. మాజీ మంత్రి వేణుగోపాల చారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మా ఊరి రాజారెడ్డి అనే సినిమా స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిని గుర్తుకు చేసేలా ఉంటుంది. ఆయన అంచలంచెలుగా రాజకీయాల్లో ఒక నిష్ణాతుడైన ముఖ్యమంత్రిగా ఎదిగిన కథను మన ముందుకు తీసుకొస్తున్నారు. ఆయన మంచితనానికి నిదర్శనంగా ఈ చిత్రాన్ని నిర్మించడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించిన వాళ్లు, సాంకేతిక నిపుణులంతా నిర్మల్ ప్రాంతం వాళ్ళవడం నిజంగా ఆనందదాయకం అన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ ఒక ముఖ్య ప్రాంతంగా మారి ఇక్కడ నుంచి మన తెలుగు సినిమాలు ప్రపంచ స్థాయికి ఎదగడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేడు తెలంగాణలో నిర్మల్, అదిలాబాద్, వరంగల్ లాంటి ప్రదేశాల్లో చాలా అద్భుతమైన లొకేషన్స్, వాటర్ ఫాల్స్, అటవీ ప్రాంతాలు ఉన్నాయన్నారు. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత వెంకటరమణ మాట్లాడుతూ.. మా ఊరి రాజారెడ్డి సినిమాని నిర్మల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో చిత్రీకరించామని, ఖచ్చితంగా ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుందని, ప్రేక్షకుల ఆశీస్సులు మాపై ఉండాలన్నారు.హీరో నిహాన్ మాట్లాడుతూ.. నేను సినిమాలో నటించడానికి మా అమ్మ నన్ను ప్రోత్సహించిందని, ఈ సినిమాకి నన్ను సెలెక్ట్ చేసుకున్నందుకు మా డైరెక్టర్, ప్రొడ్యూసర్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అన్నారు. చాలా కష్టపడి సినిమాని చేశామని, ప్రేక్షకులు చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ వైష్ణవి మాట్లాడుతూ.. ఇది నాకు మొదటి సినిమా అని.. మా పేరెంట్స్ ని నెమ్మదిగా ఒప్పించి ఇండస్ట్రీలోకి వచ్చానని.. నన్ను ఈ క్యారెక్టర్ కి సెలెక్ట్ చేసుకున్నందుకు కృతజ్ఞతలని, కచ్చితంగా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని..
మీ అందరి ఆశీస్సులు మాపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. కో డైరెక్టర్ రవీంద్ర సిద్ధార్థ మాట్లాడుతూ.. నేను పూరి జగన్నాథ్ గారికి వీరాభిమానినని.. మా డైరెక్టర్ ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ చేసి మధ్యలో వదిలేస్తే. సెకండ్ షెడ్యూల్ నేను పూర్తి చేశానన్నారు. హైదరాబాదులో ఉండే వాళ్ళకే కాకుండా టాలెంట్ అన్నిచోట్ల ఉంటుందని.. మేం నిర్మల్ నుంచి వచ్చామన్నారు. మాలాంటి దర్శకులని ప్రోత్సహించాలని కోరుకుంటున్నా అన్నారు. మీ అందరి సపోర్ట్ ఎప్పుడు మాపై ఉండాలని ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.

# దయచేసి నాపేరు వాడుకోకండి

**రాజకీయ నేతలకు మోహన్‌బాబు సూచన**

నటుడు మోహన్‌బాబు ఎప్పుడూ ముక్కుసూటిగా ఉంటారు. నిర్మొమమాటంగా మాట్లాడుతారు. ఏ రాజకీయ పార్టీ వారైనా తన పేరును స్వప్రయోజనాల కోసం వాడుకోవద్దని సీనియర్ నటుడు ఎం.మోహన్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో తన పేరును రాజకీయంగా కొందరు వినియోగించుకుంటున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మోహన్ బాబు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. 'మనం అనేక రకాల భావాలున్న వ్యక్తుల ప్రపంచంలో జీవిస్తున్నాము. ఎవరి అభిప్రాయాలు వారివి. అది వారి వారి వ్యక్తిగతం. చేతనైతే నలుగురికి సాయపడటంలోనే మనం దృష్టి పెట్టాలిగానీ సంబంధం లేని వారిని రాజకీయ పార్టీలలోకి వారి వారి అనుబంధం సంస్థల్లోకి తీసుకురావడం బాధాకరం. నాకు అండదండగా ఉన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తూ శాంతి సౌభ్రాతృత్వాన్ని వ్యాపింపజేయడంలో అందరూ బద్ధులై ఉందామని కోరుకుంటున్నాను. నా విజ్ఞప్తిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాని హెచ్చరిస్తున్నాను' అని మోహన్ బాబు లేఖలో పేర్కొన్నారు.



## యానిమల్ విజయాన్ని ఎంజాయ్ చేయలేకపోయా..



'యానిమల్' సినిమా నటిగా కూడా రష్మికను మరో మెట్టుపైన నిలబెట్టింది. ఆ సినిమా సాధించిన విజయం కూడా సామాన్యమైన విజయం కాదు. దాదాపుగా వెయ్యికోట్ల రూపాయలు గ్రాస్ వసూళ్లను రాబట్టింది. బాలీవుడ్‌లో విజయాలను అందుకోవడం చాలామంది హీరోయిన్ల కల. మరి ఆ కల నిజమైనా.. ఆ ఆనందాన్ని ఆస్వాదించలేకపో వడంపై రష్మిక ఇటీవల సోషల్‌మీడియాలో మాట్లాడింది. ' మా 'యానిమల్' పై ప్రశంసలు కురిశాయి. డబ్బులు కూడా అంతకంటే బాగా కురిశాయి. అయితే.. ఆ విజయాన్ని ఎంజాయ్ చేయలేకపోయాను. కనీసం ప్రమోషన్స్‌లో కూడా ఎక్కువగా పాల్గొనలేకపోయాను. దానికి కారణం ఒప్పుకున్న ప్రాజెక్ట్‌లే. నేను చేస్తున్న సినిమాలన్నీ ప్రతిష్టాత్మకమైనవే. ఆ సినిమాల షూటింగులకోసం రాత్రింబవళ్లు ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి. అందుకే 'యానిమల్' టీమ్‌తోపాటు అభిమానుల్ని కూడా మిస్ అయ్యాను. ఆ లోటును నా రాబోయే సినిమాలు భర్తీ చేస్తాయని భావిస్తున్నాను. అభిమానుల ప్రేమ ఇచ్చేంత సంతోషం నాకు ఏదీ ఇవ్వదు' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక మందన్నా..

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741